# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం 18, సెప్టెంబర్, 2012

పదిహేడవ సమావేశము, సంపుటము I, నంబరు. 2

నందననామ సం. నిజ భాద్రపద శు. 3

**TUESDAY, THE 18 TH SEPTEMBER, 2012**

**SEVEENTH SESSION, VOLUME I, NO.2**

**27 TH BHADRA, 1934 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |

| | | |
|---|---|---|
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీ టి. సత్యవేదకుమారి |
| | | శ్రీ ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## మంగళ వారం 18, సెప్టెంబర్, 2012

## అధికార నివేదిక

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి.
2. ప్రకటన.
3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.
4. అత్యధిక ప్రజాప్రాముఖ్యం గల విషయాలను 70వ నియంత్రణ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చుట.

   విషయం ః విజయనగరంలో శ్రీ గురజాడ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయుట.
5. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.
6. ప్రత్యేక ప్రస్తావన.
7. అర్జీలు.
8. విజ్ఞప్తి.
9. రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై లఘు చర్చ.

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్
## మంగళవారం 18, సెప్టెంబర్, 2012

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

**1. (సభాకార్యక్రమం)**

(సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు " తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసనమండలిలో వెంటనే తీర్మానం చేయాలి" అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు.)

MR. CHAIRMAN: Today, I have received four adjournment motion notices.

**1. వాయిదా తీర్మానాల తిరస్కరణ**

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & others regarding need to discuss about the failure of the Government in supply of power causing huge loss to the farmers, Industrialists and Hospitals, has been disallowed.

The second adjournment motion notice given by Sri Jalli Wilson Garu & others regarding need to discuss about the deaths of Children, Scarcity of funds etc., in Government Hospitals in the State, has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about frequent power cuts causing problems to farmers, small, medium and major industries in the State, has been disallowed.

The fourth and the last adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding need to roll back the price hike on Diesel, reduction of value added tax on diesel in our State, ceiling of LPG Cylinders, Bus fare hike due to hike in prices of diesel by the State and Central Governments, has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, వారం రోజులనుండి రాష్ట్రంలో ఉన్నటువంటి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు విద్యుత్ కొరతపై తీవ్ర నిరసన తెలియచేస్తూ ఉద్యమం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల తాలూకు ప్రజలు కూడా ఇక్కడ పరిశ్రమలు పెట్టుకున్నారు. వారు ఆయా రాష్ట్రాలకు సంబంధించిన మంత్రులను కూడా ఆ ఉద్యమంలో పాల్గొనాలని అభ్యర్థించడం జరిగింది. ఇతర రాష్ట్రాల మంత్రులు వచ్చి మన రాష్ట్రంలోని ఉద్యమంలో పాల్గొనడం అనేది మనకు అవమానకరమైనది. విద్యుత్‌ను కొనుగోలు చేయకపోవడంవల్ల పూర్తిస్థాయిలో విద్యుత్ కోత కారణంగా గృహావసరాలకు గానీ, రైతులకు గానీ రోజుకు మూడు, నాలుగు గంటలు కూడా విద్యుత్ ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలోని

డిస్కమ్స్ కూడా దాదాపు ముప్పైవేల కోట్ల రూపాయల నష్టంలో నడిచే పరిస్థితిలో ఉన్నది. విద్యుత్‌ని ఏదో ఒకవిధంగా కొనుగోలు చేయాలి. భారత ప్రభుత్వం కూడా మన రాష్ట్రానికి ఇవ్వవలసిన విద్యుత్‌ని ఇతర రాష్ట్రాలకు ఇవ్వడం జరిగింది. అలాగే గ్యాస్ విషయంలో కూడా మన రాష్ట్రానికి రావలసిన కోటాని ఇతర రాష్ట్రాలకు, ప్రైవేటు కంపెనీలకు ఇవ్వడం జరిగింది. కాబట్టి, సభను వాయిదా వేసి వీటిమీద చర్చించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: That matter I am posting to day-after-tomorrow. We will take it in the Short Notice discussion.

SRI DADI VEERABHADRA RAO: Thank you Sir.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ ) ః సార్, గ్రామాలలో ఆరు గంటలు కూడా విద్యుత్తు ఉండడం లేదు. వ్యవసాయానికి 7 గంటలు విద్యుత్తు ఇచ్చామని అంటున్నారు గానీ, 5 గంటలు కూడా ఇవ్వడం లేదు, అది కూడా రెండు దఫాలుగా ఇస్తున్నారు. నల్గొండ జిల్లాలో దాదాపు వర్షాలు లేవు. బోర్లు పైనే ఆధారపడి వ్యవసాయం చేసే పరిస్థితి వస్తున్నది. కరెంటు లేకపోవడం వల్ల రెండెకరాలు పండించే వారు ప్రస్తుతం ఎకరం కూడా పండించలేని పరిస్థితి వస్తున్నది. వ్యవసాయానికి కనీసం 7 గంటలు నిరాటంకంగా విద్యుత్తును ఇవ్వాలని రైతాంగం కోరుతున్నారు. అందుకు ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. పవర్ లూమ్ విషయాలని వస్తే- సిరిసిల్ల ప్రాంతంలో కరెంట్ వైరుకు ఉరివేసుకుని పవర్‌లూమ్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అసలు పవర్‌లూమ్ నడవకపోవడం వల్ల కార్మికులంతా రోడ్లపైకి వచ్చారు. హైదరాబాదులోని ఇందిరాపార్కు దగ్గర సూక్ష్మ, మధ్య తరహా, చిన్న తరహా పరిశ్రమల యజమానులు పది రోజులనుండి నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్నారు. అయినప్పటికీ, ప్రభుత్వం నుండి స్పందన లేదు. వారికి మద్దతుగా వేలాది మంది పవర్‌లూమ్ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలి చేశారు. కరెంటు లేకపోవడం వల్ల ప్రజా జీవితం గందరగోళంగా మారింది. ఇది చాలా తీవ్రమైన సమస్య. ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేసైనా సరే, విద్యుత్తును తీసుకురావాలి, అదేవిధంగా కేంద్రప్రభుత్వం నుండి గ్యాస్‌ను తీసుకురావాలి. రైతాంగానికి ఊరట కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ ) ః అధ్యక్షా, మన రాష్ట్రంలోని వివిధ చిన్న పిల్లల ఆసుపత్రులలో మరణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో ఆసుపత్రులలో మందులు, డాక్టర్లు, ఇతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నది. పిల్లలకు కావలసిన సౌకర్యాలు అందుబాటులో లేకుండా పోయాయి. ఒక్క తిరుపతిలోని 'రుయా' ఆసుపత్రిలోనే గత జనవరినుండి నేటివరకూ 600పైగా మరణాలు సంభవించాయనే దానికి రుజువులున్నాయి. గత నాలుగైదు రోజులలోనే నలుగురు పిల్లలు మరణించడమనేది సంభవించింది. ఇటీవల ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కొండ్రు మురళీ మోహన్ గారు

వరంగల్ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించడం జరిగింది. అయినా మరణాల సంఖ్య పెరిగిపోతూనే ఉన్నది. నీలోఫర్ ఆసుపత్రిలో ఒక బెడ్ మీద ముగ్గురు నలుగురు వ్యాధిగ్రస్తులైన పిల్లలు ఉండే పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు ఆసుపత్రులు విపరీతంగా దోపిడీ చేస్తున్నాయి. దీనిని అరికట్టవలసిన బాధ్యత మనపై ఎంతైనా ఉన్నది కాబట్టి, ఈ విషయమై చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 10.10

SRI SYED ALTAF HYDER RAZVI ( Assembly) : Chairman Sir, just give me one minute time. In the country, 80% of the people were living below the poverty line and prices of all essential commodities were rising for the past several days.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): اب اس وقت خاص طور پر ڈیزل اور ایل پی جی سلنڈرس کی جو قیمتیں بڑھ رہی ہیں، اس کی وجہ سے عام آدمی بالکل متاثر ہو رہا ہے، اور غریب کا جینا دوبھر ہو رہا ہے۔ تو میں نے اس سلسلہ میں اپنی پارٹی کی طرف سے Adjournment Motion دیا ہے۔ میں شدید احتجاج کرتے ہوئے یہ مطالبہ کرتا ہوں کہ اس کو مرکزی حکومت کی جانب سے roll back کیا جائے یا پھر ریاستی حکومت کی جانب سے اس سلسلہ میں کوئی recommendation مرکزی حکومت کو بھیجا جائے۔ ایسا نہ کیا جا سکتا ہو تو ہمارے پاس ڈیزل پر جو VAT لگایا جا رہا ہے جس سے سالانہ بارہ ہزار کروڑ روپے کی آمدنی ہوتی ہے، اگر اس ٹیکس کو کم کیا جائے تو کم از کم غریب لوگوں پر سے تھوڑا بوجھ تو ہلکا کیا جا سکتا ہے۔ ہر گھر کے لئے کم سے کم سالانہ ایل پی جی کے بارہ سلنڈرس ضروری ہیں، جن سے کم میں کسی کے گھر سال بھر پکوان ہو ہی نہیں سکتا۔ تو میں اپنی پارٹی کی جانب سے گزارش کروں گا کہ سالانہ چھ سلنڈرس کے بجائے کم سے کم بارہ سلنڈرس فراہم کئے جائیں۔ شکریہ۔

## 2. ప్రకటన.

MR. CHAIRMAN:-

I am to announce to the House that I have nominated the panel Chairmen for the Seventeenth Session.

1) Sri Mohammad Jani
2) Sri T. Bhanu Prasada Rao
3) Sri B. Changal Rayudu
4) Sri S. Jagdeshwar
5) Sri B.Venkateshwarlu

Now, I will take up the Question Hour.

**3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.**

**తెలుగు భాష, సంస్కృతుల ప్రోత్సాహం**

ప్రశ్న నెం.6698 (11)

స్వర్వశ్రీ దాడి వీరభద్రరావు, యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో తెలుగు భాషను, సంస్కృతినీ, రంగస్థల కళలు, లలితకళలను ప్రోత్సహించడానికి, రంగస్థల కళాకారులను ఆదుకోవడానికి తీసుకున్న చర్య ఏమిటి;

ఆ) రాష్ట్రంలో ఆడిటోరియంలను, థియేటర్లను నిర్మించడానికి తీసుకున్న చర్యలేమిటి?

**సమాధానం**

**గౌరవనీయులైన పర్యాటక మరియు సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత కుమార్) :**

అ) 1. తెలుగు భాష, సంస్కృతిని ప్రోత్సహించడానికి తిరుపతిలో 2012, డిసెంబరు 27 నుండి 29 తేదీల వరకు 4వ ప్రపంచ తెలుగు మహాసభను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2. ఈ సంవత్సరంలో సాంస్కృతిక శాఖ రంగస్థల కార్యక్రమాలను నిర్వహిండం ద్వారా రంగస్థల కళలను ప్రోత్సహించడానికి రూ.20.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమైంది.

3. ఈ సంవత్సరం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి కళాకారులను ప్రోత్సహించేందుకు రూ.106.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

4. కళాకారులకు 8,347 వృద్ధ కళాకారుల పింఛనులను ఇవ్వడమవుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం అదనంగా 5000 వృద్ధ కళాకారుల పింఛనులను ప్రకటించారు.

ఆ ) రాష్ట్రంలో ఈ క్రింది ఆడిటోరియంలను ప్రభుత్వం మంజూరు చేసింది.

| వరుస సంఖ్య | ఎం.పి.సి.సి పేరు | అంచనా వేసిన వ్యయం | ప్రస్తుత స్థితి |
|---|---|---|---|
| 1. | కావూరి హిల్స్ | రూ.6.00 కోట్లు | 1వ అంతస్తు పూర్తయింది 2012, అక్టోబరు 1వ తేదీ నాటికి పనిని పునరుద్ధరించడమవుతుంది. |
| 2. | సూర్యాపేట | రూ.2.00 కోట్లు | పై కప్పు స్థాయి వరకు పూర్తయింది. |
| 3. | మిర్యాలగూడ | రూ.2.00 కోట్లు | పై కప్పు స్థాయి వరకు పూర్తయింది. |
| 4. | కరీంనగర్ | రూ.2.00 కోట్లు | లింటెల్ స్థాయి వరకు పూర్తయింది. |

| | | | |
|---|---|---|---|
| 5. | హైదరాబాదు | రూ.7.50 కోట్లు | భూమి వివాదంలో వుంది. |
| 6. | వరంగల్ | రూ.4.00 కోట్లు | రూ.4.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. |

శ్రీ గురజాడ అప్పారావు 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విజయనగరం, హైదరాబాదులలో మరో రెండు ఆడిటోరియంలను నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, తెలుగు భాషను, సంస్కృతినీ, రంగస్థల కళలు, లలితకళలను అభివృద్ధి చేయడానికి తీసుకున్న చర్యల గురించి ముఖ్యంగా మంత్రిగారు యిచ్చిన సమాధానంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రంగస్థల కార్యక్రమాలను నిర్వహిండం ద్వారా రంగస్థల కళలను ప్రోత్సహించడానికి రాష్ట్రం మొత్తానికి కేవలం రూ.20.00 లక్షల మొత్తాన్ని మాత్రమే కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాలలో, జిల్లాకు రూ. 1 లక్ష నిధులను కూడా కేటాయించలేదు. అంటే ప్రభుత్వానికి కళలపై ఎంత చిన్న చూపు ఉందనేది స్పష్టంగా అర్థమవుతుంది. కళాకారులను ఆదుకోవడమే కాకుండా ఆ కళలు కూడా బ్రతికుండే విధంగా చేయాలి. టెలివిజన్లు వచ్చిన తర్వాత మన ప్రాచీన కళలన్నీ అంతరించిపోతున్న విషయం వాస్తవం. ఆ విషయాన్ని మంత్రిగారు సీరియస్‌గా తీసుకుని ఆ కళల అభివృద్ధి కోసం అదనపు నిధులను కేటాయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలుగు భాష అమలు విషయంలో మనం చాలా సార్లు చర్చించుకుంటున్నాము. మీరు కూడా చాలా కష్టపడి దేశ విదేశాలలో నిర్వహించుచున్న తెలుగు సదస్సులకు హాజరవుతున్నారు. మీరు లండన్‌లో కూడా తెలుగు సదస్సుకు హాజరవడం జరిగింది. అం తా బాగానే ఉంది, కానీ మన కౌన్సిల్‌లోనే తెలుగు భాష సక్రమంగా అమలు కావడం లేదు. గౌరవ ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డిగారు 2012-13 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక నివేదికను ఈ రోజు సభకు సమర్పించారు. ఆ నివేదిక పూర్తిగా ఆంగ్ల భాషలో ఉంది. తెలుగు మన అధికార భాష. మనమంతా తెలుగువాళ్లం. తెలుగు భాషను తప్పనిసరిగా అన్ని కార్యాలయాల్లో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలను కూడా జారీ చేయడం జరిగింది. కానీ, ప్రభుత్వమే దానిని అమలు పరచకుండా ఎన్ని సదస్సులు నిర్వహించినా ఉపయోగం ఏమి ఉంటుంది? ఆ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులో విడుదల చేయడం ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయింది. ఐ.ఎ.యస్. అధికారులకు అర్థం కావాలంటే ఆంగ్ల భాషలో ప్రభుత్వ ఆదేశాలను యిచ్చుకుని, ఈ రాష్ట్ర

ప్రజలకు అర్థం కావడానికి ప్రభుత్వ ఆదేశాలన్నీ ఖచ్చితంగా తెలుగు భాషలోనే జారీచేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని మనం పెంచి పోషించుకోవాలి, మన పెద్దలను మనం గౌరవించుకోవాలి. ట్యాంకు బండ్‌పై విగ్రహాలను కొల్లగొట్టి సంవత్సర కాలం పైగా అయింది. ఆ విగ్రహాలన్నీ మన తెలుగు మహనీయులకు సంబంధించినవి. ఆ విగ్రహాలన్నీ కూడా యింతవరకూ పునఃప్రతిష్ఠించలేదు. వాటికోసం నిధులను కేటాయించాము, ఏర్పాటు చేస్తున్నాము అని ప్రభుత్వం చెబుతుంది తప్పితే, సంవత్సర కాలం పూర్తవుతున్నా కూడా ఇంతవరకూ ఆ విగ్రహాలను ఎందుకు పునఃప్రతిష్ఠించలేదో తెలియచేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

ఈ మధ్యనే స్వర్గీయ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఆయన కూడా ఒక తెలుగు వెలుగు. స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ లాంటి పవర్‌ఫుల్ లీడర్‌కి వ్యతిరేకంగా తొడగొట్టి నిలబడి, రెడ్డికాంగ్రెస్ పార్టీని స్థాపించి, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఆయన నాయకత్వం వహించారు. మన తెలుగు వారి యొక్క కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన తెలుగు వారి విగ్రహాలను తెలుగువారే ధ్వంసం చేస్తుంటే, వాటికి ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదు. మీరు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు వెళితే అక్కడ ఇంగ్లీషులో గానీ లేక వేరే భాషలోగానీ బోర్డులు కనపడితే స్థానిక ప్రజలు ఆ బోర్డులను ధ్వంసం చేస్తారు. ఆ రాష్ట్రాలలో వారి స్థానిక భాష అయిన తమిళంలోగానీ లేదా కన్నడ భాషలోగానీ వారికి బోర్డులు ఉండాలి. మన తెలుగు ప్రభుత్వానికి తెలుగంటే ఎందుకంత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదు. ధ్వంసం అయిన ఆ విగ్రహాలను ఎప్పుడు పునఃప్రతిష్ట చేస్తారు? ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులన్నీ తెలుగు భాషలోనే జారీ చేస్తారా, లేదా? రంగస్థల కళలను, కళాకారులను ప్రోత్సహించడం కోసం నిధులను పెంచుతారా, లేదా? చివరగా, మన శాసనసభ సచివాలయం నుంచి కార్యదర్శి మరియు ఉపకార్యదర్శి సర్క్యులర్లను తెలుగు భాషలోనే పంపిస్తారా, లేదా అనే ప్రశ్నలపై దయచేసి సమాధానాలు చెప్పవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : అధ్యక్షా, తెలుగు సంస్కృతికి, తెలుగు భాషకు, తెలుగు సంప్రదాయాలకు నిదర్శనమైనటువంటి మన రాష్ట్రంలో సాంస్కృతిక కళలకి మనం ఎంతో ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది. సాంస్కృతిక కార్యక్రమాల కోసం రవీంద్ర భారతికి, త్యాగరాయ గానసభకి కొంతమంది దాతలు నిధులిచ్చి నిర్మించారే కానీ, ప్రభుత్వ పరంగా కళా మండపాలు చాలా తక్కువ ఉన్నాయి. మన రాష్ట్రంలో కళా వేదికలను తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మాణం చేయడం జరిగింది. అయితే ఈ రోజున సామాన్యులు, మధ్యతరగతి వారికి కావలసిన కళా మండపాలను నిర్మించవలసిన అవసరం ఉంది.

స్వర్గీయ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి గురించి నేను చెప్పాలనుకున్న విషయాలను సభ్యులు శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ గారు సభలో ఇంతకు ముందు చెప్పడం జరిగింది. స్వర్గీయ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఒక ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి కాదు. ఒక కేంద్ర మంత్రిగానే కాకుండా, జాతీయ పార్టీకి అధ్యక్షుడిగానే కాకుండా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఆయన ఎంతో శ్రమించారు, ఆ ప్రాజెక్టు నిర్మాణం ఆయన స్ఫూర్తితో ఆయన హయాంలోనే జరిగింది. అంతేగాక, తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంత ప్రజలకు కూడా ఉపయోగపడే పెద్ద ప్రాజెక్టును వారు నిర్మించడం జరిగింది. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మళ్లీ అటువంటి ప్రాజెక్టు రానటువంటి పరిస్థితి ఉంది.

ఉ. 10.20

శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారు కళలకు ప్రాధాన్యమిచ్చిన వ్యక్తి. సభ్యులు శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ చెప్పినట్లు ట్యాంక్ బండ్ మీద పగులగొట్టిన విగ్రహాలను ఆరు నెలల్లో పునరుద్ధరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఆ పని పూర్తి చేయలేదు. నిన్న కాసు బ్రహ్మానంద రెడ్డి గారి విగ్రహం దగ్గర ఉన్నటువంటి కాపలా దారుల్ని కొట్టి నెట్టివేసి విగ్రహాన్ని పగులగొట్టడమనేది ఇది ప్రాంతీయ తత్వమా లేక అల్లరి మూకల పనా? ఏదైనా కానివ్వండి, ఈ సభ దానిని ఖండించాల్సిన అవసరం ఉంది. అలాగే ఆ విగ్రహానికి మరమ్మత్తులే కాకుండా వెంటనే కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించాల్సిన అవసరం ఉంది. మాబోటి వాళ్లం కూడా రెచ్చగొట్టేటువంటి ఉపన్యాసాలు చేయడం లేదు. ఈ రోజు మధుయాష్కి గారు ఢిల్లీ నుండి ఆంధ్రా వాళ్ల ఆస్తుల మీద దాడి చేయమని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. నిన్న కాసు బ్రహ్మానంద రెడ్డి గారి విగ్రహం మీద దాడి జరిగింది. శ్రీధర్‌బాబు గారి తండ్రి అయిన శ్రీపాద రావు గారు స్పీకర్‌గా ఉన్నటువంటి వ్యక్తి. నిజంగా ఆయన అజాత శత్రువు. ఆయనకు పట్టిన గతే పడుతుందని కోదండరాం గారు మంత్రుల్ని బెదిరించడం, ఇటువంటి పదాలను వాడటం ఎంతవరకు సమంజసం. కాబట్టి ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అంతేకాకుండా ట్యాంక్‌బండ్ మీద ఉన్న విగ్రహాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా లేదా? కళాకారులే కాదు ఆయా రంగాల్లో నిష్ణాతులైన అన్ని ప్రాంతాల గొప్పవ్యక్తుల విగ్రహాలున్నాయి. కావాలంటే ఒక ప్రాంతానికి తక్కువ విగ్రహాలు ఉంటే అవి కూడా ఏర్పాటు చేసుకుందామని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారి విగ్రహాన్ని ధ్వంసం చేసినందుకు, ఇటువంటి భాష వాడడాన్ని ఈ సభ ద్వారా తీవ్రంగా ఖండిస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నేను కూడా ఖండిస్తున్నాను. ఆ విగ్రహాలు పెట్టడానికి ఒక విధానం ఉండాలి. విగ్రహాలను ధ్వంసం చేసిన తర్వాత కొత్తగా ప్రభుత్వం వారు విగ్రహాలను పెట్టదలచుకుంటే మా ప్రాంతంలో ఉన్నటువంటి ఆవేదన, అక్కడ జరిగిన నేపథ్యం కూడా పరిశీలించాలి. కానీ ఒక ప్రాంతానికి చెందిన వారి విగ్రహాలను మాత్రమే

పెట్టుకున్నారు కాబట్టి చరిత్ర కారులుగా ఉన్న తెలంగాణ వ్యక్తుల విగ్రహాలను కూడా పెట్టండి. అంతేగానీ రెచ్చగొట్టే విధంగా మిలియన్ మార్చ్ లోపలే పెడతామనేది కరెక్ట్ కాదు. నేను ఇంతకు ముందే చెప్పాను విగ్రహాలు ధ్వంసం చేయడమనేదానికి నేను వ్యతిరేకిని, ఆ భాషకు కూడా నేను వ్యతిరేకిని. కూలగొట్టిన విగ్రహాల స్థలంలో కొత్తవి పెడుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం ఏ విగ్రహాన్ని ఎందుకు పెడుతున్నారో ఒక సిస్టమ్ ఎవాల్వ్ చేయమనండి. అందరిని, అన్ని ప్రాంతాల వారిని గౌరవించమనండి అని అంటున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, కూల్చివేసిన విగ్రహాల చోట, పాత విగ్రహాలను మాత్రమే పెట్టాలి.

మిష్టర్ ఛైర్మన్ ః సూక్ష్మంగా చెప్పండి, ఒక సప్లిమెంటరీ లాగా చెప్పండి.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః తెలుగు భాషా సంస్కృతిని, కళలను ప్రోత్సహించడానికని ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అది అభినందనీయం, కాని ఇవి సమర్థవంతంగా నడుచుటకోసమై ఒక ప్రత్యేక శాఖ పెట్టాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నదా? అని నేను అడుగదలచుకున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః ఆంధ్ర రాష్ట్రంలో గతంలో జీ.ఓ.లు తెలుగులో ఇవ్వాలనే ఉత్తర్వులు ఇచ్చారు, అదేవిధంగా కొన్ని రోజులు తెలుగులో జీ.ఓ.లు వచ్చినాయి కూడా. ఈమధ్య ఏమైందో గాని ఇంగ్లీషులోనే జీ.ఓ.లు, ప్రొసీడింగ్స్ వస్తున్నాయి. ప్రక్క రాష్ట్రానికి వెళితే ఖచ్చితంగా వాళ్ల మాతృ భాషలోనే నడుస్తాయి కాని కోపమొస్తే ఇంగ్లీషులో మాట్లాడుతారు, అలాగే ఇక్కడ కూడా ఇంగ్లీషులోనే మాట్లాడమనండి, తప్పేమి లేదు. తెలుగులో జీ.ఓ. ఇస్తే మన మాతృ భాషను గౌరవించుకొన్నట్టు ఉంటుంది. తెలుగులో జీ.ఓ.లు ఇవ్వాలనేది చెప్పడమే కాకుండా, చేతలలో చూపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను అడుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, తెలుగు భాష మీద, తెలుగు సంస్కృతి మీద అసలు ఈ సభలో చర్చ జరగడమే నామ మాత్రంగా ఉంది. మీరు అధ్యక్షులుగా ఉండడంతోపాటు, అనేకరకమైన భాష సంబంధమైన సమావేశాలకు హాజరవడమే కాకుండా ప్రత్యేక అభిమానాన్ని కూడా దానిమీద ప్రదర్శిస్తున్నారు దానికి సంతోషం. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంస్కృతిక శాఖ గౌరవించదగిన ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నది. గురజాడ అప్పారావు గారి జయంతిని ఆధునిక తెలుగు భాషా దినోత్సవం క్రింద ప్రకటించాలని నిర్ణయం జరిగింది. తెలుగు భాషాభిమానులు, మరీ ముఖ్యంగా ఆధునిక సాహిత్యం మీద అభిమానం ఉన్నటువంటి వాళ్లము, చాలా

రోజుల నుంచి కోరికను కోరుతున్నాం, గురజాడ, గిడుగు రామ్మూర్తి గారి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించినట్లే, గురజాడ జయంతిని ఆధునిక తెలుగు భాషా దినోత్సవం క్రింద ప్రకటించాలని కోరుతూ వచ్చాం, ప్రకటించారు కూడా. కాని ఆ ప్రకటించిన సందర్భంలో ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయల నిధులు విడుదల చేశామని చెప్పి, ఆ నిధులతో రెండు ఆడిటోరియములు కట్టి సరిపెడితే ఎట్లా అధ్యక్షా? ఆడిటోరియముల ద్వారా ఆధునిక తెలుగు భాషను పునరుజ్జీవింపజేస్తారా? నేనడుగుతున్నది ఏమనంటే, కనీసము ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలను, ఆధునిక తెలుగు సాహిత్య పీఠాల్ని గురజాడ అప్పారావు గారి పేరుతోనైనా సరే మీరు ప్రారంభిస్తారా? అలాగే శ్రీ చుక్కా రామయ్య గారు చెప్పినట్టు ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఇవ్వడం అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అలాంటి శాఖను పెట్టడానికి ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉన్నాదా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, ప్రతి మనిషి యొక్క ఉనికి గాని, అతని ఆత్మ గౌరవం గాని, మనుగడ గాని అతను నివసించే ప్రాంతం మీద, మాట్లాడే భాష మీద ఆచరించే సంస్కృతి, సాంప్రదాయాల మీద ఆధారపడి ఉంటుంది. అందుకనే ఈ వేళ తెలుగు భాష గాని, తెలంగాణ భాష గాని, ఏదైనా కూడా దానిని ఆదరించి, ఆచరించి దాని అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉంది. అయితే ఇక్కడ కొంతమంది దీనిమీద మాట్లాడుతూ, ట్యాంక్‌బండ్ మీద కూలిన విగ్రహాల గురించి ప్రస్తావించారు. కూలిన విగ్రహాల శకలాల గురించి కాదు అధ్యక్షా, ఇక్కడ ఆలోచించాల్సింది, ఆ విగ్రహాల కూల్చివేతకు కారణమైనటువంటి ప్రజల ఆగ్రహాల మూలాల గురించి కూడా ఆలోచించాలి. విగ్రహాల కూల్చివేతను ఎవరూ సమర్థించరు. అందరి విగ్రహాలు కూడా పెట్టాలి. మనము ఏ ప్రాంతంలో పుడుతామో, ఏ ప్రాంత ప్రజల మధ్య పెరిగి పెద్దవాళ్లమవుతామో, ఆ ప్రాంతం కోసం కృషి చేసిన వాళ్లు, ఆ ప్రాంత ప్రజల యొక్క సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడిన వాళ్లు ఆ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాల గురించి ఆలోచించిన వారు మహనీయులవుతారు, అలాంటి మహనీయులు రెండు ప్రాంతాలలో ఉన్నారు కాబట్టి రెండు ప్రాంతాల విగ్రహాలు పెట్టాలి. అలాగే కొమురం భీం, చాకలి ఐలమ్మ, ఇంకా తెలాంగాణా పోరాటంలో అసువులుబాసినటువంటి అనేక మంది అమరవీరుల విగ్రహాలు పెట్టాలనే భావనే కానీ, విగ్రహాల కూల్చివేతకు వ్యతిరేకం కాదు. తెలుగు భాషను అభివృద్ధి పరచాలి, ఒకరి భాషను ఒకరు చిన్న చూపు చూడకూడదు. ఏ భాష గొప్పదనం దానికే ఉంటుంది, ఏ పూవు పరిమళం ఆ పువ్వుకే ఉంటుంది. అందుగురించే గురజాడ అప్పారావు గారి గొప్పతనాన్ని మనము కీర్తించుకోవాలి. కాళోజి నారాయణ, వానమామలై, వరదా చార్యులు దక్కన్ ఉర్దూ కవుల యొక్క చొరవను, ప్రతాప్ రెడ్డి గారి యొక్క గొప్పతనాన్ని మనము ఆహ్వానించాలి. అప్పుడే మనము అన్నదమ్ముల్లాగా కలిసి ఉండేటువంటి ఒక సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించుకొనే వాళ్లమవుతాం. అందుగురించే తెలంగాణ తెలుగుతల్లి విగ్రహాలైనటువంటి విగ్రహాలను అన్నింటిని గౌరవించాలి.

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) : అధ్యక్షా, రంగస్థల కళాకారుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కాని ఈరోజు వారంతా హరిజన, గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే. వారికి సక్రమమైనటువంటి ప్రోత్సాహం దాతల నుంచి లేదు. మంత్రిగారు చెప్పినట్టుగా దాదాపు 15వేల మంది కళాకారులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. దయచేసి పెన్షన్లను ఇంకా కొంత పెంపొందిచాలని కోరుతూ, రంగస్థల కళాకారులపై రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక వ్యవహారాల శాఖ ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని వారికి ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉంది. వారి కళలు సక్రమంగా సాగక, వారి జీవితాలు దుర్భరమైన పరిస్థితిలో జీవిస్తున్నారు. కనీసం వారి పిల్లలను చదివివించేటువంటి శ్రద్ధ ప్రభుత్వం తీసుకుంటే చాలా హర్షణీయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ.10.30

శ్రీ బి.చెంగల్ రాయుడు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ మధ్య కడప జిల్లాలో నిర్వహించిన ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవానికి నేను, షేక్ హుస్సేన్‌గారు హాజరుకాగా, వారి గ్రామంలో నీటి వసతులు కల్పించమని అక్కడి ప్రజలు ఒక వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. వివిధ ప్రాంతాల స్థలపురాణాలను, వాటి విలువలను, అనంతపురం దగ్గరలోని లేపాక్షి నంది విగ్రహం, మా కడప జిల్లాలోని గండి క్షేత్రం, తెలుగును పెంచి పోషిస్తున్న కవిత్వాన్ని, తెలుగు ప్రాంత పండుగలను గురించి తెలియజేస్తూ ఈ మధ్యనే సాంస్కృతిక శాఖ భారీ ఉత్సవాలు నిర్వహించింది. అందుకు సాంస్కృతిక శాఖకు సభ తరపును ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ప్రపంచ తెలుగు మహాసభలలో మంచి, చెడు చూసుకోవాల్సిన అవసరం ఉంది కనుక దానికి సభాధ్యక్షులు అధ్యక్షస్థానం వహిస్తే చాలా మేలు జరుగుతుంది కనుక వారి సేవలు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : దానికి ఒక కమిటీ కూడా ఉంది.

శ్రీ బి.చెంగల్ రాయుడు (అసెంబ్లీ) : కర్నాటక, మహారాష్ట్ర , ఒరిస్సా లాంటి ప్రాంతాలను పర్యటించి వచ్చిన అనుభవం అంతా మనదగ్గర ఉంది కాబట్టి, ఆ నివేదికను కూడా సాంస్కృతిక శాఖకు పంపించి దానిని కూడా అమలుపరిచే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఒక కమిటీ వేస్తాం.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) : అధ్యక్షా, ప్రపంచంలోని ఏ భాషలో లేనటువంటి పద్యనాటకం అనే ప్రక్రియ కేవలం తెలుగులోనే ఉంది. పౌరాణిక నాటకాలకు సంబంధించిన అనేకమంది

కళాకారులు ఈ పద్యనాటకంలో చాలా పేరు ప్రఖ్యాతలు పొందారు. అయితే ప్రస్తుతం వారి జీవితాలు చాలా దయనీయంగా ఉన్నాయి. వారికి ఉపయోగపడే విధంగా ఆ పద్యనాటకాల పట్ల రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టాలని తమరి ద్వారా కోరుతున్నాము. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి జయంతిని 'తెలుగు నాటకరంగ దినోత్సవం'గా ఈ ప్రభుత్వం ప్రకటించినందుకు హర్షం వెలిబుచ్చుతూ, అలా ప్రకటించినంత మాత్రానే సరిపోదు. ఆ నాటక రంగ దినోత్సవం సందర్భంగా పేద కళాకారులను సముచిత రీతిన గౌరవించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాము. మరొక ప్రధానమైన అంశం ఏమంటే ఈ మధ్య లండన్ మహానగరంలో జరిగినటువంటి తెలుగుభాషకు సంబంధించిన కార్యక్రమంలో మన దేశం నుండి, మన రాష్ట్రం నుండి తెలుగు భాషకు సంబంధించిన అనేకమంది ఆచార్యులు అక్కడికి వెళ్ళడం జరిగింది. వారు పెద్దగా ఆర్థిక పరిస్థితి ఉన్నవారు కూడా కాదు. కనుక రాష్ట్ర ప్రభుత్వం తరపునుండి వారికి ఏ రకమైన సహాయ సహకారాలు అందచేస్తాము, వారి ప్రయాణ ఖర్చులు భరించడం కానీ, లేక వాళ్ళు అక్కడ ఉండడానికి ఏర్పాటు చేయడం లాంటి విషయాలపై ప్రభుత్వం తగు రీతిన స్పందించాలని తమరి ద్వారా కోరుతున్నాము.

శ్రీ వట్టి వసంతకుమార్ (ఉంగుటూరు) : అధ్యక్షా, ఈరోజు మీరు 'స్వల్ప కాలిక చర్చకు' అనుమతించిన అంశంపై కూడా గౌరవ సభ్యులందరూ చాలా సుదీర్ఘంగా వివిధ విషయాలను ప్రస్తావించారు. ఈ రోజు ఒక్క వాక్యం కూడా ఇంగ్లీషు పదం వాడకుండా తెలుగులోనే సమాధానం చెప్పమని సహోద్యోగులైన మంత్రులు సలహా, సూచనలు చేస్తున్నారు. నేను చెప్పిన సమాధానాన్ని గౌరవ సభ్యులు రాజేంద్రప్రసాద్‌గారు సక్రమంగా అర్థం చేసుకోలేదు. ఇప్పటివరకూ రు.24 లక్షలు దీని నిమిత్తం ఖర్చు పెట్టామని చెప్పాము కానీ బడ్జెట్‌లో కేటాయించామని చెప్పలేదు. పొరపాటుగా వారు అర్థం చేసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో సాంస్కృతిక శాఖకు సుమారుగా రు.43,32,00,000లు మంజూరు చేయడం జరిగింది. దీనికి అదనంగా స్వర్గీయ శ్రీ గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాల సందర్భంగా మరొక ఐదు కోట్ల రూపాయలు, ప్రపంచ తెలుగు మహాసభల కోసం ఇరవై అయిదు కోట్ల రూపాయలను మొత్తం సుమారు రు.73,32,00,000లను ఈ కార్యక్రమాల నిమిత్తం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని సభ దృష్టికి తీసుకువస్తున్నాము.

దీనిమీద చిన్నచూపు చూస్తున్నామనీ, చాలా కాలం బట్టి దీనిని పరిగణనలోకి తీసుకోలేదనే విషయాలను గౌరవసభ్యులు ప్రస్తావించడం జరిగింది. అది వాస్తవమే. కాకపోతే 1985 సంవత్సరానికి ముందు ఈ రాష్ట్రంలో సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలితకళల అకాడమీ, బాలల అకాడమీ, జానపద అకాడమీ అని వివిధ అకాడమీలు ఉండేవి. 1985 సంవత్సరంలో ఈ అకాడమీలన్నింటినీ రద్దుచేసి దీని ముందు తెలుగు విజ్ఞానపీఠం అని పెట్టారు. కాలక్రమేణా తెలుగు

యూనివర్సిటీలో ఒక భాగం కింద కలిపారు. తరువాత తెలుగు యూనివర్సిటీని తీసుకెళ్ళి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు అనుసంధానించారు. అలా చేసినందువల్ల భారతదేశం నుండి వచ్చే గ్రాంట్స్ ఆగిపోయాయి.

బహుశా యావత్ భారతదేశంలో భాషకు సంబంధించిన అకాడమీలు రద్దయిన పరిస్థితి ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే చూస్తున్నాము. ఇతర అన్ని రాష్ట్రాలలో కూడా అకాడమీలు నడుస్తున్నాయి. అన్ని రాష్ట్రాలలో కూడా దాదాపు రు.60 నుండి రు.70 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తున్నాయి. కేవలం మన రాష్ట్రంలోనే రావడంలేదు. గత ప్రభుత్వ సమయంలో ఈ అకాడమీలన్నీ పునరుద్ధరించాలని శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఒక కమిటీని నియమించగా, క్షుణ్ణంగా అధ్యయనం చేసిన ఆ కమిటీ మళ్ళీ అకాడమీలను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అకాడమీలను పునరుద్ధరించడానికి కంకణం కట్టుకుంది. దాని దరిమిలా భాషను తిరిగి మన గౌరవ ప్రతిష్టల స్థాయికి తిరిగి తీసుకురావడమే గాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి రు.60 నుండి రు.70 కోట్ల నిధులను అదనంగా తీసుకురావడానికి అవకాశం కూడా కలిగింది. ప్రభుత్వ ఉత్తర్వులను తెలుగులో ఇవ్వాలని ఇంతకుముందు నిర్ణయం తీసుకున్నాము కానీ అమలుజరగడంలేదని చాలామంది గౌరవ సభ్యులు తెలిపారు. అది వాస్తవం. ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగింది. శాసన సభలో, శాసన మండలిలో తెలుగు భాష పరిజ్ఞానం ఉన్న ప్రతి సభ్యులు కూడా ఆంగ్ల పదం మాట్లాడకుండా వీలైనంతవరకు తెలుగులో మాట్లాడగలిగితే ఖచ్చితంగా దీనికి కొంత దోహదపడుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విన్నపం చేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః తెలుగు అధికార భాష కమిటీ ఏర్పాటు చేయకుండా అలాగే ఉంది. మీ కాలంలో అయినా ఏర్పాటు చేయండి.

శ్రీ వట్టి వసంతకుమార్ ః ట్యాంక్‌బండ్ మీద విగ్రహాలు కూలిపోయిన దుస్సంఘటన దురదృష్టకరం. దీనిని గౌరవ సభ్యులు కూడా ఖండించారు. శాసన సభలోనూ, శాసన మండలిలోనూ దీని గురించి చెప్పడం జరిగింది. ఈ విగ్రహాలన్నిటినీ కూడా అక్టోబర్ 1వ తేదీలోగా పునః ప్రతిష్టించడానికి ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ కొంతమంది సభ్యులు ప్రాంతీయానికి సంబంధించిన సున్నితమైన అంశాలకు సంబంధించి ఉందని ప్రస్తావించారు. జీవవైవిధ్య సదస్సు పందొమ్మిది రోజులు జరుగుతుంది.

ఉ. 10.40

ట్యాంకుబండ్ మీద అన్ని ప్రాంతాలకు చెందిన సుమారు 32 మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయి. అందులో 12 విగ్రహాలు పగలగొట్టబడ్డాయి. ఈ విగ్రహాలలో 9 విగ్రహాలను అక్టోబరు తొలి మొదటి

వారంలోగా పునఃప్రతిష్ఠించడం జరుగుతుంది. ప్రస్తుతం ఈ విగ్రహాలు అన్నీ తయారవుతున్నాయి. ఇంతకుముందు గౌరవ సభ్యులు అడిగినట్లుగా కొమరం భీం గారి విగ్రహం కూడా తయారవుతోంది. ఆయన విగ్రహాన్ని కూడా మనం ప్రతిష్ఠించబోతున్నాము. నాకు గతంలోనే వ్రాతరపూర్వకమైనటువంటి వినతి పత్రాలు, విన్నపాలు రావడం వలన మేము ఆ విగ్రహాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఈరోజు గౌరవ సభ్యులు కొంతమంది ప్రముఖుల పేర్లను కూడా చెప్పారు. ఇప్పటివరకూ దానికి సంబంధించిన....

(అంతరాయం)

అధ్యాక్షా, దయచేసి నేను ఎవరికీ అభ్యంతరకరంగా మాట్లాడడం లేదు. వాస్తవాలు ఏవైతే ఉన్నాయో, వాటిని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించి కమిటీలు ఉన్నాయి. ఆ కమిటీముందు ఈ ప్రతిపాదనలు పెట్టి, అక్కడ చర్చించి, తప్పకుండా ఆ విగ్రహాల ప్రతిష్టాపనకు కావలసిన చర్యలు అన్నింటినీ కూడా తీసుకోవడం జరుగుతుంది. తరువాత బ్రహ్మానందరెడ్డి విగ్రహానికి సంబంధించి కూడా గౌరవ సభ్యులు మాట్లాడారు. నేను ఈ రోజే దానికి సంబంధించి పత్రికలో చూడడం జరిగింది. కానీ, ఆయన విగ్రహానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం గతంలోనే చర్యలు తీసుకున్నట్లయితే, అందుకు చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తాము. తెలుగు భాష అభివృద్ధి గురించి, ప్రత్యేక శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు శ్రీ చుక్కారామయ్యగారు మాట్లాడడం జరిగింది. మొట్టమొదటగా ఈ అకాడమీలు అన్నింటిని ముందు ముందు పునరుద్ధరించుకోగలిగితే, దీనికి మనం న్యాయం చేసే దిశలో తొలి అడుగు ముందుకు వేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా శాఖ అన్నది నా పరిధిలోగాని, నేను నిర్ణయం తీసుకోవడం కానీ జరిగేది కాదు. ఇంతకుముందే దీనికి సంబంధించి వచ్చిన విన్నపాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం సమిష్టిగా దీని మీద ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది కాబట్టి, అది ఇప్పటికప్పుడు ఒక విధానపరమైన నిర్ణయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయగలిగే అవకాశం లేదు. కావున, మరొకసారి గౌరవ సభ్యుల కోరికను మేము ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ ః మన ప్రక్క రాష్ట్రాలు అయిన తమిళనాడు, కర్ణాటక లో ప్రత్యేకంగా కల్చరల్ డిపార్టు అనేది ఒకటి ఉంది.

శ్రీ వట్టి వసంతకుమార్ ః నేను ఇంతకుముందే ఈ అంశాన్ని తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. భారతదేశంలో అకాడమీలంటూ లేని రాష్ట్రం కేవలం ఆంధ్ర రాష్ట్రం మాత్రమే. గతంలో అకాడమీలు ఉండేవి. ఏ కారణాల వల్లో రద్దు చేసుకున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ బి. సూర్యచంద్రరావు గారి కాలంలో అకాడమీలను ఏర్పాటు చేశారు.

శ్రీ వట్టి వసంతకుమార్ ః అవును సార్, ఆయన మా మాతామహుడు. ఆయన రెండు మూడు అకాడమీలను నెలకొల్పారు. మీ ద్వారా ఒక ముఖ్యమైన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయాలి. ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించి గౌరవ సభ్యులు అనేక సూచనలు, సలహాలు చేశారు. 1970వ దశకంలో మన హైదరాబాదు నగరంలో ఈ ప్రపంచ తెలుగు మహాసభలను జరుపుకునే సమయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ తీసుకుని, చిన్న సైజు పుస్తకంలాగా 50 పేజీలతో ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసింది. దానికి సంబంధించి దాదాపుగా 22 కమిటీలు ఉన్నాయి. ఆ కమిటీలలో ఎంతమంది అయితే, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఆంధ్ర రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు సభ్యులు ఎవరైతే ఉన్నారో, పార్టీలకు ప్రమేయం లేకుండా ఉన్నటువంటి సభ్యులను కూడా ఆయా కమిటీలలో భాగస్వాములను చేస్తూ, అందరికీ వివిధ బాధ్యతలను అప్పజెప్పి, ఆ కార్యక్రమాలను చేసుకోవడం జరిగింది. అదే ప్రభుత్వ ఉత్తర్వులను ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఇప్పుడు మనకు ఉభయ సభల సమావేశాలు జరుగుతున్నాయి కావున, ముఖ్యమంత్రిగారు అందరితో కలిసి కూర్చుని, చర్చించి, వారందరికీ ఎవరికి ఏఏ విషయాల మీద ఆసక్తి ఉందో, వారిని ఆయా కమిటీలలో సభ్యులుగా చేరుస్తూ, చేయవలసిన ఆవశ్యకత ఉందని వారు చెప్పడం జరిగింది. ఈరోజు ఇప్పుడు నేను ఇక్కడ రావడానికి ముందు కూడా ముఖ్యమంత్రిగారితో ఈ విషయాలను చర్చించినప్పుడు, స్పీకర్ గారు, ముఖ్యమంత్రిగారు ఇద్దరూ కలిసి చర్చించుకుని, పై విషయాన్ని ఛైర్మన్‌గారి దృష్టికి కూడా వారు తీసుకువస్తున్నారు. 20వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వీటికి సంబంధించి ఒక బులెటిన్ ద్వారా గౌరవ సభ్యులందరికీ కూడా తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పై విషయాలను అందరి సభ్యులతో చర్చించి, వారందరినీ ఇందులో భాగస్వామ్యులను చేసే కార్యక్రమం జరగబోతోంది. మరొక ముఖ్యమైన విషయం గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, దివంగత గురజాడ అప్పారావుగారికి సంబంధించిన అంశం మాట్లాడడం జరిగింది. ఈ అంశంపై గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇచ్చిన ఒక షార్ట్ డిస్కషన్‌కు సంబంధించి మీరు అనుమతించారు. దానిని ఈ రోజు మీరు ఇక్కడ చర్చకు పెట్టారు. కానీ అది ప్రస్తుత ప్రశ్నకు సంబంధించి ఇందులో ఒక భాగమై ఉన్నది. ఈ అంశానికి సంబంధించి మీరు అనుమతిస్తే, ఇప్పుడు చెపుతాను, లేదంటే ఇందులో భాగంగానే చెప్పమంటే చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్ ః కాల్ అటెన్షన్‌లో వస్తుంది.

శ్రీ వట్టి వసంతకుమార్ ః వాస్తవంగా ఈ ప్రశ్నలో అది ఒక భాగంగా కూడా ఉంది. కాబట్టి, తమరు ఎప్పుడు చెప్పమంటే, అప్పుడు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః లండన్‌కు సంబంధించిన అంశం గురించి చెప్పండి.

శ్రీ వట్టి వసంతకుమార్ ః లండన్‌లో ఉన్న ప్రొఫెసర్లకు సంబంధించి ఇప్పటికే వివిధ సదస్సులను అనేకమంది ప్రముఖులతో నిర్వహించడం జరిగింది. ఆయా ప్రొఫెసర్లు కూడా వారి ఆలోచనలను చెప్పడం జరిగింది. వారందరినీ ప్రభుత్వ ఖర్చులతోనే అక్కడకు పంపించే ఏర్పాటు చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః దీనిని త్వరగా పరిశీలించండి.

శ్రీ వట్టి వసంతకుమార్ ః నిన్ననే దాదాపుగా రూ.9కోట్ల రూపాయలు ఫైనాన్స్ డిపార్టుమెంటునుండి మంజూరు కావడం జరిగింది. ఎక్కడా కూడా నిధుల విషయంలో ఎటువంటి ఆలశ్యం లేదు సార్. ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ ః అధికార భాష సంఘానికి సంబంధించి చెప్పండి. ఇది మీ ఆధ్వర్యంలోనే జరగాలి. ఈ సంఘం రెండు, మూడు సంవత్సరాలనుండి లేదు. వీటికి సంబంధించిన అంశాలను చెప్పండి.

శ్రీ వట్టి వసంతకుమార్ ః వీటికి సంబంధించి తమ ద్వారా గౌరవ సభ్యులకు త్వరలోనే తెలియజేస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు ) ః సార్, అధికార భాష , ప్రపంచ తెలుగు మహాసభలు వీటి అన్నింటికి సంబంధించి కాల్ అటెన్షన్ ద్వారా శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారి ప్రోత్సాహంతో మేమందరం కూడా ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి తిరిగి చర్చిస్తాము కాబట్టి, వాటి గురించి నేను ప్రస్తావించడం లేదు. ఇప్పుడు కల్చరల్ యాక్టివిటీస్‌కు సంబంధించి చూసినట్లయితే, శ్రీ బి. సూర్యచంద్రరావుగారికి మంత్రిగారు మనవడు. కానీ, ఆ స్ఫూర్తితో అయినా మంత్రిగారు పనిచేస్తే బావుండేది. ఎందుకంటే, ఆయనకు మేమందరం శిష్యులం. ఆయన వెనకాల మేమందరం పరిగెత్తేవాళ్ళము. ఆయనకు నేను, రావుగోపాలరావుగారు అంతా అభిమానులం.

మిస్టర్ ఛైర్మన్ ః మీకు సాంస్కృతిక శాఖ ఇష్టం కదా.

శ్రీ దాడి వీరభద్ర రావు : అవును సార్. గతంలో ఆర్టిస్టులకు రూ.150లు పెన్షన్‌గా ఇచ్చేవారు. తరువాత తెలుగుదేశం ప్రభుత్వ హయాములో దానిని రూ.500 లుగా పెంచడం జరిగింది. ఇప్పుడు అది చాలా తక్కువ. ప్రస్తుతం దానికి సంబంధించి ప్రభుత్వం రూ.8,000ల సంఖ్యను పెంచారు. ఇంకా అదనంగా రూ.5,000లు ఇవ్వబోతున్నారు. వారికి ఇచ్చే డబ్బులను కనీసం రూ.1,000లు అయినా చేయాలి. పాత కళాకారులకు రూ.500ల నుండి రూ.1,000లు చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. మా దృష్టికి వచ్చిన అంశం ఏమిటంటే, ఈ సొమ్మును ఆన్‌లైన్‌లో ఇచ్చారు. వీటి ద్వారా నిజమైన కళాకారులకు ఇవ్వకుండా, ఏవేవో పేర్లు వ్రాసి, ఇందులో సుమారు 50 శాతం వరకూ ఫ్రాడ్ జరిగిందనే ఆరోపణలు కూడా కళాకారుల వద్ద నుండి ఉన్నాయి. ఇవన్నీ ఆన్‌లైన్ ద్వారా నిజమైన కళాకారులకు అందుతున్నాయా, లేదా అనే విషయాన్ని మీరు జిల్లా కలెక్టర్ల ద్వారా పరిశీలన చేయించడమే కాకుండా, వీటికి సంబంధించి పబ్లిక్ రిలేషన్ డిపార్టుమెంట్ ద్వారా పరిశీలన చేయించినట్లయితే బాగుంటుంది. అదేవిధంగా ప్రభుత్వం ఆయా జిల్లా కలెక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, అవి సక్రమంగా ఆ కళాకారులకు అందుతున్నాయా, లేదా అనే విషయాన్ని పరీక్షించి, పరిశీలన చేయించవలసిందిగా కోరుతున్నాను.

***ఉ.10.50***

గతంలో తెలుగు భాషలో ప్రతిభావంతులను ఒక 20 మందిని గుర్తించి, ప్రతినెల స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం జరిగింది. అందులో సర్వశ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు, ఎ.వి.సుబ్బారావు, రాజయ్య గార్లు ఉన్నారు. ఇప్పటికీ ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లను కొనసాగిస్తున్నారా? లేదా? అలాగే జానపద, చిత్ర, శిల్ప కళలకు ఎన్ని ఉత్సవాలు చేశారు? కళలకు ఉత్సవాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. 'సురభి నాటక ప్రదర్శన' వారికి ఆర్థిక సహాయాలు, నాటకోత్సవాలు చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఈ కార్యక్రమాలను చేయడానికి ముఖ్యంగా డబ్బు కావాలి. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో రూ.200 కోట్ల నుంచి రూ.250 కోట్ల వరకు కళలకు బడ్జెటును కేటాయిస్తున్నారు. రూ.200 కోట్లకు తక్కువ కేటాయింపు ఏ రాష్ట్రంలోనూ లేదు. ఆ దామాషాలోనే మన రాష్ట్రంలో కూడా పెంచవలసిన అవసరం ఉంది. డబ్బు లేకుండా ఏ కార్యక్రమాలు చేయలేరు కాబట్టి, నిధులను పెంచడానికి ప్రయత్నం చేయాలి.

డా ఎం.గేయానంద్: అధ్యక్షా! ...

MR. CHAIRMAN: (addressing the Minister) We will have a short meeting with the Members. ఏదైనా ఉంటే మీరు అప్పుడు చెప్పవచ్చు.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! ఇంటర్మీడియట్‌లో సంస్కృతం భాషను నేర్పడం లేదు. విద్యార్థులు సంస్కృతం భాషను ఇంగ్లీషులో రాస్తున్నారు. అధ్యాపకులు దానికి మార్కులు వేస్తున్నారు. అంతే కాకుండా జి.ఓలను ఇంగ్లీషు భాషలో ఇస్తున్నారు. జి.ఓలను ఇంగ్లీషు, తెలుగు, రెండు భాషలలో ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్: అధ్యక్షా! దాదాపు పెన్షనుకు ఎంపిక చేసిన 15,000 మంది వృద్ధ కళాకారులలో దాదాపు 10,000 మందికి పెన్షను అందుతోంది. అయితే వృద్ధ కళాకారులకు అందజేసే పెన్షను విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి అనే విషయానికి వచ్చినపుడు, ఆల్‌లైన్‌లో డైరెక్టుగా వారి అకౌంటుకు డబ్బును అందజేయడం జరుగుతుంది. వృద్ధ కళాకారులు చనిపోతే మూడు నెలలుగా డబ్బులు డ్రా చేయడం జరగకపోతే, మళ్ళీ ఎంక్వయిరీ చేసి వారి పరిస్థితిని తెలుసుకొని కొనసాగించడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: కళాకారులు కాని వారికి కూడా డబ్బులు వెళుతున్నాయని..

శ్రీ వట్టి వసంత కుమార్: కళాకారులు కాని వారికి అంటే, జిల్లాలో జిల్లా కలెక్టరుగారి ఆధ్వర్యంలో, డి.పి.ఓగారు వెరిఫై చేసి, సర్టిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే నిధులను మంజూరు చేయడం జరుగుతుంది. మొదటి నుంచి ఈ కార్యక్రమ బాధ్యత అంతా కూడా జిల్లా కలెక్టర్లకే అప్పగించాము. పెన్షన్ల విషయానికి వచ్చినపుడు రూ.150/- ఉన్న దానిని ప్రస్తుత బడ్జెట్‌లో రూ.500/- చేశాము. అయితే రూ.500/- నుంచి రూ.1000/- చేయాలనే ప్రతిపాదనకు వస్తే, ఈ బడ్జెట్‌లో ఇప్పటికే రూ.500/- కేటాయించాము కాబట్టి, ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1000/- చేయగలిగే పరిస్థితిలో లేము. భవిష్యత్తులో తప్పకుండా ఆలోచన చేస్తాము. 2007వ సంవత్సరం నుండి 'శతరూప' అనే ఒక కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్ర మంలో దాదాపుగా 10,000 మంది కళాకారులకు, అందులో 5000 మంది కొత్త కళాకారులకు నాటక ప్రదర్శనకు అవకాశమిస్తూ, వంద రోజులు పాటు ఏ ప్రదేశంలోనైనా శతరూప కార్యక్రామాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. అదే విధంగా రాష్ట్ర టూరిజం శాఖ వారి ఆధ్యర్వంలో, శిల్పారామంలో ప్రతిరోజు కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నాము. బడ్జెట్ విషయానికి వచ్చినపుడు 1994-95వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు కేవలం తొమ్మిది కోట్ల రూపాయలను ఫిక్స్‌డ్ అమౌంట్‌గా కేటాయించడం జరిగింది. దానిని ప్రస్తుతానికి దాదాపు 73 కోట్ల రూపాయలకు తీసుకురావడం జరిగింది. దురదృష్టవశాత్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి అకాడమీలకు నేరుగా నిధులను తెచ్చుకోలేని పరిస్థితి ఉంది. అందుకనే ప్రభుత్వం దీనిని ఆలోచించి, అకాడమీ గురించి, కేంద్ర ప్రభుత్వం నిధులను గురించి ...

శ్రీ దాడి వీరభద్రరావు: మన బడ్జెట్‌లో పెంచండి.

శ్రీ వట్టి వసంత కుమార్: మన బడ్జెట్‌లోనే తొమ్మిది కోట్ల రూపాయల నుంచి రూ.73 కోట్లకు పెంచడం జరిగింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా! విజయవాడలో శిల్పారామం ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ఉందా లేదా? ఎప్పుడు పెడతారో చెప్పండి.

శ్రీ కె. పార్థసారథి (పెనమలూరు) : అధ్యక్షా! గౌరవ సభ్యులు శ్రీ మోహన్‌రెడ్డి గారు చెప్పింది వాస్తవం. పదవ తరగతి వరకు సంస్కృత భాషను చదవకుండా, ఇంటర్మీడియట్‌లో సంస్కృతాన్ని ఎక్కువగా, తెలుగు భాషను చాలా తక్కువగా తీసుకుంటున్నారు. అదికూడా సంస్కృతాన్ని నేర్చుకోవాలనే కోరికతో కాదు. కేవలం సంస్కృతం సబ్జెక్టుకు ఎక్కువ మార్కులు వస్తాయి కాబట్టే సంస్కృతాన్ని తీసుకుంటున్నారు తప్ప, తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం కాదు. సంస్కృతం పరీక్షను ఇంగ్లీషులో రాస్తే అధ్యాపకులు మార్కులు వేస్తున్నారు. ఏ విద్యార్థి కూడా సంస్కృత లిపిని చదువుతున్న దాఖలాలు లేవు. కాబట్టి పెద్దలందరూ కూడా సంస్కృతాన్ని, సంస్కృత లిపిలోనే రాయాలని ఖచ్చితంగా సూచనలు చేస్తే, ఇంటర్మీడియట్ బోర్డులో దానిని మార్చడానికి అవకాశం ఉంటుంది.

11.00a.m.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః ఇంటర్మీడియేట్ బోర్డు వాళ్లు ఆల్‌రెడీ ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని అమలు చేయండి చాలు . ఈ విషయం గురించి నేను నిన్న ఇంటర్మీడియేట్ బోర్డు సెక్రటరీ గారితో చర్చించాను. ఈ విషయంలో వారికి ఒక ఆలోచన వుంది, దాన్ని అమలు చేయండి.

శ్రీ డి. శ్రీనివాస్ (అసెంబ్లీ ) ః అధ్యక్షా, నాకు కొంత ఆశ్చర్యంగా వుంది. While agreeing in principle with the suggestions made by Sri B. Mohan Reddy Garu.. సార్, ఇది విద్యార్థులకు సంబంధించిన అంశం. సంస్కృతం సబ్జెక్టును మార్కుల స్కోరింగ్ కోసమో లేక పర్సంటేజీ కోసం మాత్రమే విద్యార్థులు తీసుకుంటున్నారు. వాళ్ల ముచ్చట మనకెందుకు? వాళ్ల విషయాలు వాళ్లు చర్చించుకుని ఒక నిర్ణయానికి వస్తే అది సరైన పద్ధతి గానీ మనం ఇక్కడ చర్చించడం ఏమిటి? విద్యార్థులు విజ్ఞానవంతులు, ఆ నిర్ణయాన్ని వారికి వదిలేయాలి. కేవలం ఎక్కువ మార్కులు స్కోర్ చేయాలనే స్పిరిట్‌తోనే విద్యార్థులు సంస్కృతాన్ని తీసుకుంటున్నారు. (టీచర్ ఎమ్మెల్సీలనుద్దేశించి)మీరంతా టీచర్స్ రెప్రజెంటేటివ్స్, విద్యావంతులు, పెద్ద వాళ్లు. నేను విద్యార్థుల మనోభావాలను దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాను. కనుక వాళ్లను ఇన్వాల్వ్ చేసి వాళ్ల ఒపీనియన్ కూడా తీసుకుని మనం ఒక నిర్ణం తీసుకుంటే బాగుంటుంది. పెద్దల సభలో చిన్న వాళ్ల విషయాల గురించి అవసరమైన దానికంటే ఎక్కువ మాట్లాడడం కరెక్టు కాదు. ఇదొక ఆలోచన చేయవలసిన అంశం. దీనికి

విద్యార్థులు కూడా సపోర్ట్ చేశారనుకోండి, then it will be fine. We have no objection. భవిష్యత్తులో సంస్కృతం తీసుకునే వాళ్లు లేకుండా పోతారు, దాన్ని కూడా ఆలోచించ వలసిన అవసరం వుంది. కనుక ఈ విషయంపై ఏ నిర్ణయం చేయాలన్నా విద్యార్థులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః మీరు చెప్పిన దాన్ని ఒప్పుకుంటున్నాం . సంస్కృతం తీసుకుంటే సంస్కృతంలోనే పరీక్ష రాయమనండి. సంస్కృతం తీసుకుని ఇంగ్లీషులో పరీక్ష రాయడమేంటి?

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీనివాసులు గారు చాలా ముఖ్యమైన పాయింటును లేవనెత్తారు. సిలబస్‌ను, పాఠ్యాంశాలను, పాలసీలను ప్రభుత్వం నిర్ణయిస్తోందా, లేక విద్యార్థులు నిర్ణయిస్తున్నారా? విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పాలసీలను చేస్తుంది కాబట్టి, ఇది కూడా ఒక పాలసీ అంశం కాబట్టి మేము దీన్ని ముందుకు తీసుకొచ్చాం . ఈ విషయంపై విద్యార్థులను సంప్రదించ వద్దని మేము అనడం లేదని మనవి చేస్తున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ మహ్మద్ జానీ ... ప్రశ్న వేయడానికి తనకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఛైర్మన్‌ను కోరారు.)

MR. CHAIRMAN: From now onwards, we will go with only one name for supplementary questions.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (స్థానిక సంస్థలు)ః ఈ ఒక్క ప్రశ్నకే గంట సమయం కేటాయించి మిగతా ప్రశ్నలు వచ్చేసరికి ఒక్కరు మాత్రమే ఒక సప్లిమెంటరీ క్వశ్చన్ అడగాలంటే ఎలా సార్?

మిస్టర్ ఛైర్మన్ః మీరు కూడా సభలోనే వున్నారు కదా! ఎవరి పాయింట్ వాళ్లకుంది. అందరూ సలహాలు ఇస్తున్నారు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావుః సార్, ఈరోజు డెంగ్యూ, ఫ్లూ మీద క్వశ్చన్ వుంది. ఇది బర్నింగ్ ఇష్యూ . రాష్ట్రంలో ప్రజలు దీని బారిన పడి అల్లాడిపోతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః ఫస్ట్ పేరుతో సింగిల్ సప్లిమెంటరీకి పోదాం . ఆ పద్ధతిని పాటిస్తూ మిగతా క్వశ్చన్స్‌కు న్యాయం చేసుకుంటూ పోదాం .

## <u>రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ వ్యాప్తి</u>

Question No. 6499

సర్వశ్రీ గుండుమల తిప్పేస్వామి, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ .. ఎమ్మెల్సీలు

గౌరవనీయులైన వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇటీవల రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ ప్రబలుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, గత మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో జిల్లా వారీగా నమోదైన స్వైన్‌ఫ్లూ కేసుల వివరాలేమిటి?

ఇ) ఈ ముప్పును నియంత్రించడానికి ఒక చర్యగా హెచ్1ఎన్1 వ్యాక్సిన్‌ను పంపిణీ చేయడం కోసం అనుసరించిన అర్హతా ప్రమాణ వివరాలు ఏమిటి?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి(డాక్టర్ డి.యల్.రవీంద్రారెడ్డి)

అ) అవునండీ

ఆ) 2009 నుండి 2012 జూలై వరకు వివరాలను సభా సమక్షంలో ఉంచడమైంది.

ఇ) వ్యాక్సిన్‌ను పంపిణీ చేయడం కోసం పాటించిన అర్హతా ప్రమాణ వివరాలను సభా సమక్షంలో ఉంచడమైంది.

**ఎంఎల్‌సిలు శ్రీ గుండుమల తిప్పేస్వామి మరియు శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ అడిగిన శాసనపరిషత్తు ప్రశ్న నెం. 6499 కు సమాధానం.**

1. జిల్లాలో హెచ్1ఎన్1 కేసుల ప్రభావం.
2. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి విచక్షణ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య శాఖ డైరెక్టరు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రం వంటి ఆరోగ్య సంస్థలలోనూ రైల్వేలు, ఇఎస్ఐ వంటి ఇతర ఆసుపత్రులలోను లేదా ఏవేని ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న అత్యంత ప్రమాదం పొంచివున్న సిబ్బందికి వాక్సిన్‌ను ఇవ్వాలి.
3. వివేకవంతమైన వినియోగంతో సమర్ధవంతమైన చర్యను అమలు చేయాలి. అవసరాన్నిబట్టి రోగులకు, సంబంధికులకు వ్యాక్సిన్ ఇవ్వవచ్చును.
4. వ్యాక్సిన్‌ను వృధా చేయకూడదు. 10 మందికి 10 మోతాదుల వియల్స్ వాడాలి. వృధా కాకూడదు.
5. హెచ్1 ఎన్1 కేసులను చూస్తున్న వృత్తి నిపుణులందరికీ (వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది) వ్యాక్సిన్‌ను ఇవ్వడమయింది.
6. అన్ని ప్రభుత్వ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులలో పని చేస్తున్న సిబ్బందికి, వైద్య కళాశాల ఆసుపత్రులు, ఎపివివిపి ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులకు, సిబ్బందికి, పిహెచ్‌సిలు / సిహెచ్‌సిలు మున్నగువాటిలోని ప్రమాదం పొంచివున్న ఇతర గ్రూపులకు వ్యాక్సిన్‌ను ఇవ్వడమయింది.
7. 108 మరియు 104 సేవలలో పనిచేస్తున్న సిబ్బందికి వ్యాక్సిన్‌ను ఇవ్వడమయింది.
8. వైద్య, ఆరోగ్య శాఖ జిల్లా అధికార్ల విచక్షణ ప్రకారం ఎవరేని ఇతరులకు వ్యాక్సిన్‌ను ఇవ్వడమయింది.
9. వ్యాక్సిన్‌ను 2 మోతాదులలో ఇవ్వాలి. 1వ మోతాదు ఇచ్చిన తరువాత 21 రోజులలోపల 2వ మోతాదు ఇవ్వాలి.
10. వ్యాక్సిన్ పంపిణీ జాబితాను జత చేయడమైంది.

12

శ్రీ గుండుమల తిప్పేస్వామి, శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ఎం ఎల్ సిలు అడిగిన శాసనపరిషత్తు ప్రశ్న నెం. 6499 కు సమాధానం.

* * *

2012లో హెచ్1ఎన్1 వాక్సిన్ జిల్లా వారీ పంపిణీ.

| వరుస సంఖ్య | జిల్లా | ప్రభుత్వం జిల్లా వారిగా జారీ చేసిన వ్యాక్సిన్ వియల్స్ | మోతాదులు |
|---|---|---|---|
| 1 | ఆదిలాబాదు | 100 | 1000 |
| 2 | అనంతపూర్ | 100 | 1000 |
| 3 | చిత్తూరు | 150 | 1500 |
| 4 | తూర్పుగోదావరి | 100 | 1000 |
| 5 | గుంటూరు | 100 | 1000 |
| 6 | హైదరాబాదు | 200 | 2000 |
| 7 | కడప | 700 | 7000 |
| 8 | కరీంనగర్ | 100 | 1000 |
| 9 | ఖమ్మం | 100 | 1000 |
| 10 | కృష్ణా | 200 | 2000 |
| 11 | కర్నూలు | 500 | 5000 |
| 12 | మహబూబ్ నగర్ | 200 | 2000 |
| 13 | మెదక్ | 320 | 3200 |
| 14 | నల్గొండ | 200 | 2000 |
| 15 | నెల్లూరు | 100 | 1000 |
| 16 | నిజామాబాద్ | 100 | 1000 |
| 17 | ప్రకాశం | 100 | 1000 |
| 18 | రంగారెడ్డి | 400 | 4000 |
| 19 | శ్రీకాకుళం | 100 | 1000 |
| 20 | విశాఖపట్టణం | 500 | 5000 |
| 21 | విజయనగరం | 100 | 1000 |
| 22 | వరంగల్ | 100 | 1000 |
| 23 | పశ్చిమ గోదావరి | 100 | 1000 |
| 24 | జిహెచ్ఎంసి, హైదరాబాదు | 200 | 2000 |
| | మొత్తం | 4910 | 49100 |
| | సి ఎఫ్ డబ్ల్యు వాక్ ఇన్ కూలర్ | 90 | 900 |
| | పెరశి మొత్తం | 5000 | 50000 |

మిస్టర్ ఛైర్మన్ః ఇప్పటి నుంచి సింగిల్ సప్లిమెంటరీ. I have taken a decision.

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లీ) ః మీరెలా చెబితే ఎలా సార్. ఈ స్వైన్‌ఫ్లూ చాలా మరణాంతక వ్యాధి . దీనికి సంబంధించిన హెచ్-1ఎన్-1 వ్యాక్సిన్ లేక రాష్ట్రంలో చాలా మంది చనిపోతున్నారు. 2009 నుండి 2012 జూలై వరకు రాష్ట్రంలో నమోదైన స్వైన్‌ఫ్లూ కేసుల వివరాలను జిల్లాల వారీగా ఇచ్చారు, ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎంత మంది చనిపోయారో డిపార్టుమెంటు వాళ్లు వివరాలు ఇచ్చారు. ఇది వాస్తవమైన రిపోర్టు. చాలా మంది మరణించారు. మరణించిన వారిలో కొంత మంది డిపార్టుమెంటు దృష్టికి రాకుండా పోయారు. అనంతపురం జిల్లా బోర్డర్‌లో వున్న హిందూపూర్, తడబండ, మడిశ తాలూకాలకు చెందిన వాళ్లు కర్ణాటక రాష్ట్రానికి చెందిన బెంగుళూరులో చనిపోయిన దాఖలాలున్నాయి. కాబట్టి నేను కోరుతున్నదేమంటే – ఒకటి – హెచ్1ఎన్1 వ్యాక్సిన్ అన్ని పిహెచ్‌సిలలో అందుబాటులో పెట్టాలి, రెండు – గత రెండు సంవత్సరాల క్రితం దానం నాగేందర్‌గారు మంత్రిగా వున్నపుడు స్వైన్‌ఫ్లూ నియంత్రణకు, దానికి సంబంధించిన మందుల సరఫరాకు సంబంధించి అంతర్జాతీయ సంస్థలతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందంలో ఉన్న వివరాలు ఏమిటి? దాన్ని ఎంతవరకు ఇంప్లిమెంటు చేశారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ డి.యల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు) ః అధ్యక్షా, నేను సభా సమక్షంలో ఉంచిన వివరాలు వాస్తవం, సత్య దూరం కానే కాదు. ఇది ప్రాణాంతకమైన వ్యాధి. ఈ స్వైన్‌ఫ్లూ అన్నది మన రాష్ట్రంలో 2009లో ఐడెంటిఫై అయింది. 2009 నుంచి 2012 వరకు నమోదైన కేసులు, మరణించిన వారి సంఖ్య, అవుట్ పేషంట్స్‌గా వచ్చి టెస్ట్ చేసిన తర్వాత గుర్తించిన పాజిటివ్ కేసుల వివరాలు స్టేటుమెంటులో ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లాలో నిజంగా అక్కడ ఏమి జరిగిందో నాకు తెలియదు. ఈ మధ్య కాలంలో ఏమీ జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ మధ్య కాలంలో అంటే 2012లో ఇప్పటి వరకు number of deaths are 20, positive cases are 163 నమోదయ్యాయి. గతంలో జరిగిన విషయాలేమైనా వుంటే వివరాలు తెప్పించుకుని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు ) ః సార్, హైదరాబాదులో ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడిన వారున్నారు. This is pertaining to Hyderabad. We are staying in Hyderabad City. Number of Swine flu cases have been detected in Hyderabad. From 2004 to 2012, every year this number is increasing. Shortly, we are going for an international conference on bio-diversity. Kindly allow me to speak on this question Sir.

MR. CHAIRMAN: Why you have not put the Question? మీరు అర్థం చేసుకోవాలి. I am not allowing. ప్రభాకర్‌రావు గారూ, మీ నాన్న గారు కూడా ఇక్కడ పని చేశారు, వారితో నేను కలిసి పని చేశాను. ఇంత కంటే ఎక్కువ నేనేమి చెప్పగలను మీకు?

11.10am

## రాష్ట్రంలో దంత వైద్య కళాశాలలు

ప్రశ్న నెం . 6628 (13)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, బాల సుబ్రహ్మణ్యం విటపు, కె.ఎస్. లక్ష్మణరావు, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) బి.డి.యస్. కోర్సులో అదనపు సీట్లను మంజూరు చేయవలసిందిగా కోరిన రాష్ట్రంలోని దంత వైద్య కళాశాలల సంఖ్య ఎంత :

ఆ)శ్రీకాకుళంలోని శ్రీ సాయి దంతవైద్య కళాశాలలో అవసరమయిన నిర్మాణాలు, ల్యాబ్, ఇతర సౌకర్యాల కొరత ఉన్నందున ఆ కళాశాలను తనిఖీ చేయడానికి, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఒక బృందాన్ని నియమించిన విషయం వాస్తవమేనా :

ఇ) అయితే, తనిఖీ బృందం నివేదిక వివరాలను సభాసమక్షంలో ఉంచడమవుతుందా?

## సమాధానం

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రి : శ్రీ కొండ్రు మురళీ మోహన్

అ) 2012 -13వ సంవత్సరంలో బి.డి.ఎస్ కోర్సులో అదనపు సీట్లు కావాలని ఏ దంత కళాశాల కోరలేదు. 2013 -14 వ సంవత్సరంలో 60 అదనపు సీట్ల కోసం హైదరాబాదులోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలకు అనుబంధ అనుమతిని ఇవ్వడమైనది. (40 నుండి 100కు)

ఆ) అవునండీ. 10-7-2012వ తేదీన ఆకస్మిక తనిఖీ చేయడమయింది.

ఇ) నివేదికలో దిగువ లోపాలను ప్రస్తావించడమయింది.

1. ఓరల్ పాథాలజీ ప్రొఫెసర్ పదవిని భర్తీ చేయకపోవడం
2. డెంటల్ ఛైర్‌లు తక్కువగా ఉన్నాయి. సిరామిక్ లేబరేటరీ లేదు.
3. ఔట్‌పేషెంట్ విభాగంలో (ఓపిడి) బయటి రోగులు తక్కువగా ఉన్నారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః జనవరి 9, 2012న ఇన్స్పెక్షన్ జరిగిందా లేదా? ఆ విషయాన్ని మంత్రిగారు చెప్పలేదు. ఎస్సెన్షియాలిటీ సర్టిఫికేట్ ను ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ, వైస్ ఛాన్సలర్ పాలకమండలి సమావేశంలో అనుమతి లేకుండానే దానిని మంజూరు చేశారనే వార్తలు వచ్చాయి. దానిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? ఆ కాలేజీ సీట్ల విషయమై 40నుండి 100కు పెంచాలని గౌరవ వైద్య విద్యా శాఖామంత్రిగారి వత్తిడి వల్ల వైస్‌ఛాన్సలర్ గారు ఆ రకంగా చేశారని టైమ్స్ ఆఫ్ ఇండియా వంటి ప్రతిష్టాత్మకమైన పత్రికలో వార్తలు వచ్చాయి. అవి వాస్తవం కాకపోతే ఎందుకు పత్రికలలో క్లారిఫికేషన్ ఇస్తూ, ఆ విషయాన్ని ఖండించలేదు? సదరు పత్రిక కాపీని ఛైర్మన్‌గారికి పంపిస్తున్నాను. గుర్తించిన లోపాలపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? కాలేజీలో పేషెంట్లు లేకుండా, టీచింగ్ స్టాఫ్ లేకుండా ఎందుకు కొనసాగిస్తున్నారు? ఎందుకు మూసివేయడం లేదని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం ) ః సభ్యులు శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ గారు మా మూడు జిల్లాలకు రిప్రజెంట్ చేస్తున్నారు. అయితే, కొన్ని వాస్తవాలను తెలుసుకోకుండా వారు ఈ విధంగా మాట్లాడడం దురదృష్టకరం. మూడు జిల్లాలలోనూ చూస్తే, ప్రైవేటు కాలేజీ అయిన సాయి డెంటల్ కాలేజీ శ్రీకాకుళం జిల్లాలో ఒకటే ఉన్నది. దానిని 2003-04లో ప్రారంభించారు. 2008లో ఒక బ్యాచ్ కూడా వెళ్లింది. తరువాత డిసెంబరు, 2009లో దానిపై ఒక ఫిర్యాదు వచ్చింది. దానిమీద యూనివర్శిటీ వారు విచారణ జరిపి ఆకస్మికంగా రెయిడ్ చేసి కొన్ని లోపాలున్నాయని గుర్తించడం జరిగింది. వాటిని గుర్తించిన తరువాత వి.సి.గారు కాలేజీని ఆపివేద్దామంటే, ఇప్పటికే 5 సంవత్సరాలు అనుభవం ఉన్న కాలేజీ కాబట్టి విద్యార్థులున్నారు, ప్రైవేటు డెంటల్ కాలేజీలు తక్కువగా ఉన్నాయి కాబట్టి ప్రమోట్ చేయాలనే ఉద్దేశంతో చిన్న చిన్న ఫిర్యాదులను రెక్టిఫై చేయవలసిందిగా మేము చెప్పడం జరిగింది. తరువాత ఈ.సి సమావేశంలో చెప్పడం జరిగింది. పిమ్మట, ఆయా లోపాలను రెక్టిఫై చేయడానికి మూడు మాసాల గడువు ఇవ్వడం జరిగింది. ఆ కాలేజీని ఆపాలనే ఉద్దేశ్యం మాకు లేదు. మనకన్నా డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాది ఎక్కువ బాధ్యత ఉంటుంది. అయినప్పటికీ ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని సవరించమని చెప్పాము. 2012-13వ సంవత్సరానికి సీట్లు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి గుర్తించిన లోపాలను రెక్టిఫై చేయమని చెప్పడం జరిగింది. మూడు మాసాల తరువాత ఆకస్మిక తనిఖీ చేసి ఇంకా ఏమైనా లోపాలుంటే ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అంతేగానీ, ఇందులో ఏవిధమైన అవకతవకలు లేవు. విశాఖపట్టణంలో గీతం యూనివర్శిటీలో డెంటల్ కాలేజీ ఉన్నది తప్ప విజయనగంలో లేదు. కాబట్టి మనకున్న ఈ డెంటల్ కాలేజీని ప్రోత్సహించడమే తప్ప వేరే ఇతర ఉద్దేశ్యం లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మః నా ప్రశ్నకు మంత్రిగారు సరిగ్గా సమాధానం చెప్పలేదు సార్. జనవరి 9న ఇన్స్పెక్షన్ జరిగిందా లేదా?

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః జరిగింది సార్. ఇన్స్పెక్షన్ జరిగిన తరవాత లోపాల గుర్తించడం జరిగింది. We are very transparent...

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ ః జులై రిపోర్టు ఇచ్చారు గానీ, జనవరిలో జరిగిన ఇన్స్పెక్షన్ తాలూకు రిపోర్టును ఇవ్వలేదు. you are degrading.... జనవరి 9 న జరిగిన ఇన్స్పెక్షన్ రిపోర్టును ఇవ్వండి.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః తప్పకుండా సభలో పెడతాము.

## ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వేషన్లు

ప్రశ్న నెం. 6557(14)
సర్వశ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి, మహ్మద్ జానీ, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, ఎమ్.ఎల్.సిలు

గౌరవనీయులైన ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు / కార్పొరేటు పాఠశాలల్లోని బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయవలసిందిగా ఉత్తర్వులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అనేక కార్పొరేటు పాఠశాలలు తమ పాఠశాలల్లో రిజర్వేషన్‌ను అమలు చేయడంలేదనే విషయం కూడా వాస్తవమేనా;

ఇ) వారు విపరీతంగా ఫీజులను వసూలు చేస్తున్నందున బలహీన వర్గాల విద్యార్థులు ప్రవేశం పొందలేకపోతున్నారనే విషయం కూడా వాస్తవమేనా:

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ప్రాథమిక విద్య, సర్వశిక్షా అభియాన్ శాఖా మంత్రి ః శ్రీ ఎస్. శైలజానాథ్

అ) అవునండీ. అణగారిన వర్గాలకు, బలహీనవర్గాలకు ప్రయివేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశాల కోసం 25 శాతం సీట్లను ప్రత్యేకిస్తూ ప్రభుత్వం 30-7-2010 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.

నెం.44ను జారీ చేసింది. దీనిని గౌరవ హైకోర్టు 2010లోని డబ్ల్యు పి.నెం 30891లో సస్పెండ్ చేసింది. ప్రయివేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం రిజర్వేషన్లను సమకూరుస్తూ ఆర్‌టిఇ క్రింద ప్రభుత్వం నిబంధనలను రూపొందించి 5.3.2011 తేదీ గెజిట్ నెం. 10లో ప్రకటించింది.

ఆ)అవునండీ. సవివర విధివిధానాలు పరిశీలనలో ఉన్నాయి.

ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజు స్వరూపంపై 30.7.2010 తేదీన జి.ఓ.ఎం .ఎస్ నెం. 42ను ప్రభుత్వం జారీ చేసింది. గౌరవ హైకోర్టు 2010లోని డబ్ల్యు.పి. నెంబర్లు 29600, 30891లలో ఈ జి.ఓను సస్పెండ్ చేసింది.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్) ః అధ్యక్షా, ఇప్పటివరకూ ఇవి అమలు కాలేదని ఒప్పుకుంటున్నారు. రెండవ విషయం ఏమిటంటే ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వేషన్ అమలు కాకపోవడం ఒక విధంగా ఫీజు నిర్ణయించిన దానికంటే ఎక్కువ తీసుకోవడం, బిల్డింగ్ ఫండ్ అని తీసుకోవడం, వాపసు ఇవ్వకపోవడం వాస్తవం కాదా! ఇప్పుడు ఉన్న పాఠశాలల్లో మంచినీటి సదుపాయం, డ్రైనేజి సదుపాయం, క్రీడా మైదానం వంటి సౌకర్యాలు లేకుండానే ప్రైవేటు పాఠశాలలను నడుపుతున్నారు. ఈ విషయాలపై వివరణ ఇవ్వవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. శైలజానాథ్ ( సింగనమల ) ః అణగారిన వర్గాలకు, బలహీన వర్గాలకు ప్రయివేట్ అన్ -ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం సీట్లను ప్రత్యేకిస్తూ ప్రభుత్వం జి.వోను జారీచేసింది. అందుకు సంబంధించిన విధివిధానాలు పరిశీలనలో ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలో ఆర్.టి.ఇ యాక్టు నిబంధనలకు లోబడి మరుగుదొడ్లు, ఆట స్థలాలు తదితర మౌలిక సదుపాయలపై ఒక కమిటీని నియమించే ఆలోచనలో ఉన్నాము. ఫీజుల విషయంలో కొద్దిగా ఆందోళనగా ఉన్నది. పలు రకాలుగా ఫీజులను వసూలు చేస్తున్న విషయం పేపర్లలో చూస్తున్నాము. మా దృష్టికి కూడా వచ్చింది. మన సభలో గౌరవ ఉపాధ్యాయ ఎమ్.ఎల్.సిలు ఉన్నారు. త్వరలోనే వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దీనిపై ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఉ. 11.20/ఐకెఆర్/కెఎం

## ఆరోగ్య కార్డుల జారీ

ప్రశ్న నెం.6599 (15)

సర్వశ్రీ బి. మోహన్ రెడ్డి, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, డా. బచ్చల పుల్లయ్య, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన వైద్యవిద్య, ఆరోగ్యశ్రీ & ఆరోగ్య బీమా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి 2012, నవంబరు 1వ తేదీ నుండి ప్రభుత్వం ఆరోగ్య కార్డులను జారీ చేయడం జరుగుతుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉపాధ్యాయులకు, ఎయిడెడ్ పాఠశాలలు, నైవాసిక పాఠశాలల ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను జారీ చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

<u>సమాధానం</u>

**గౌరవనీయులైన వైద్యవిద్య, ఆరోగ్యశ్రీ మరియు ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీ కొండ్రు మురళి మోహన్)ః**

అ) అవునండీ.

1972 (1972 ఎపిఐఎంఎ నియమావళి ), ఆంధ్రప్రదేశ్ సమగ్ర వెద్య హాజరు నియమావళి క్రిందగల ప్రస్తుత వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంటు విధానానికి బదులుగా జాబితాలో చేర్చిన ఆసుపత్రుల నెట్‌వర్క్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరితోపాటుగా పింఛనుదార్ల కుటుంబాలకు నగదు రహిత చికిత్సను సమకూర్చడానికి ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ నిధి పథకం ఉద్దేశిస్తున్నది.

ఆ) పైన పేర్కొన్న లబ్ధిదారులకు సంబంధించిన ఉత్తరువులు ప్రస్తుత ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ నిధి (ఇహెచ్ఎఫ్) పరిధిలోగల ఉద్యోగులకు వర్తించవు. అయితే, ఎపిఐఎంఎ నియమావళి క్రింద వర్తింపు అవుతున్న వర్గాలకు సంబంధించిన ఉత్తరువులను ప్రత్యేకంగా జారీ చేయడమవుతుంది.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు యివ్వడమనేది చాలా శుభసూచకం. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మాత్రమే హెల్త్‌కార్డులను జారీ చేసి, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు జారీ చేయకపోవడంవల్ల వాళ్లలో నిరుత్సాహం కలుగుతూ ఉంది. ఎయిడెడ్ టీచర్లు ఎవరో కాదు. వారికి కూడా ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుంది కాబట్టి ఎయిడెడ్ టీచర్లకు కూడా హెల్త్ కార్డులు వర్తింపజేస్తామని చెబితే వాళ్లకు కూడా న్యాయం జరుగుతుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్: అధ్యక్షా, ఎయిడెడ్ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు ప్రస్తుతం ఈ పథకం కిందకు రాలేదు. కానీ ఈ విషయంలో త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని వారికి సహాయం చేయడం జరుగుతుంది. అందరిలాగానే ఎయిడెడ్ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులకు కూడా హెల్త్‌కార్డులను యివ్వడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రూ. 2.25 లక్షల కోట్లకు ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింపజేశారు. ఎవరైతే ఉద్యోగస్థులున్నారో వారందరికీ సెప్టెంబరు నెల 1 వ తారీఖు నుంచి హెల్త్‌కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అదే విధంగా ఎయిడెడ్ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న వారికి కూడా హెల్త్ కార్డులను జారీ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. త్వరలోనే ఆ విషయాలను సభ్యులకు తెలియజేయడం జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, శాసన మండలి సభ్యులకు హెల్త్ కార్డుల జారీకోసం బి.ఎ.సి.లో కూడా చర్చించం జరిగింది. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ సమావేశానికి హాజరు కాలేదు. శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, శాసన పరిషత్ సభ్యులు మరియు మాజీ శాసన పరిషత్ సభ్యులందరూ కూడా ప్రస్తుతం ముందుగా కార్పోరేట్ ఆసుపత్రులలో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకుని ఆ తరువాత మెడికల్ రీఇంబర్స్‌మెంట్ తీసుకోవడం జరుగుతుంది. నిమ్స్ మరియు ఇతర ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే రోగులను డైరక్టుగా అడ్మిట్ చేసుకుని ఉచిత వైద్యం అందిస్తున్నారు. ముందుగానే డబ్బు చెల్లించి వైద్యం చేయించుకునే పరిస్థితి చాలా మంది మాజీ శాసన సభ్యులు, శాసనపరిషత్ సభ్యులకు లేదు కాబట్టి వారికి హెల్త్ కార్డులను జారీ చేయాలని చాలా కాలం నుండి సభలో కూడా కోరడం జరుగుతోంది. ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని, సభ్యులు ముందుగా డబ్బు చెల్లించని పద్ధతిలో, ప్రభుత్వమే నేరుగా ఆయా ఆసుపత్రులకు డబ్బు చెల్లించే పద్ధతిలో, నిమ్స్ తరహాలో ఏ కార్పోరేట్ హాస్పిటల్‌లోనైనా వారికి వైద్యం అందే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: (ఎల్.ఒ.పి.ని ఉద్దేశించి), ఇప్పుడు రీఇంబర్స్‌మెంట్ యిస్తున్నారు కదా!

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, రీఇంబర్స్‌మెంట్ యిస్తారు. కానీ అడ్వాన్సుగా డబ్బును చెల్లిస్తే తప్ప కొన్ని ఆసుపత్రులలో వైద్యాన్ని అందించడం లేదు. ప్రస్తుతం టెలివిజన్‌లలో కూడా చూస్తున్నాము. అడ్వాన్సుగా డబ్బును చెల్లించే పరిస్థితి చాలామంది శాసన సభ్యులకు, మాజీ శాసనసభ్యులకు లేదు. అప్పో,సప్పో చేద్దామని అనుకున్నా, రీఇంబర్స్‌మెంట్ రావడం చాలా ఆలస్యమవుతుంది. ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం వెళ్లి, ముందుగా కొంత డబ్బు కూడా చెల్లించలేని పరిస్థితిలో చాలా మంది శాసన

సభ్యులు ఉన్నారు. వారికోసం హెల్త్ కార్డులను జారీ చేస్తే వారికి న్యాయం చేసినట్లవుతుంది. అందువల్ల, వారికి హెల్త్‌కార్డులు జారీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (పీలేరు) : అధ్యక్షా, ఆ విషయాన్ని పరిశీలించి మేము వారికి తప్పకుండా యిస్తాము. దురదృష్టవశాత్తూ, గతంలో ఈ విషయంలో కరెప్షన్ జరగడం వల్ల, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము. We will see that what is the best way of doing it for MLAs. ఖచ్చితంగా చేస్తాము.

(సభలో హర్ష ధ్వానాలు)

మిస్టర్ ఛైర్మన్ : మాజీ శాసన సభ్యులకు కూడా!

Sri N. KIRAN KUMAR REDDY: That includes MLCs also. శాసన పరిషత్ సభ్యులకు కూడా చేస్తాము. నేను మాట తప్పేవాడిని కాదులెండి. ఒకసారి చెప్పానంటే నేను మాట తప్పేవాడిని కాదు.

(సభలో నవ్వులు)

MR.CHAIRMAN: Ex- Legislators.

Sri N. KIRAN KUMAR REDDY: They are treated on par with that of MLAs, Ex- MLAs, MLCs and Ex- MLCs.

శ్రీ బి.మోహన్ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

## రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు

ప్రశ్న నెం.6565 (16)

సర్వశ్రీ మహమ్మద్ జాని, కనుకుల జనార్ధన్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సర్వశిక్ష అభియాన్, ప్రాధమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు, అఫ్జల్‌గంజ్ వద్ద ఉన్న స్టేట్ సెంట్రల్ లైబ్రరీ శిథిలావస్థలో వున్న విషయం వాస్తమేనా;

ఆ) సరైన సంరక్షణ లేకపోవడంతో, లెక్కలేనన్ని పుస్తకాలు, వెలకట్టలేని వ్రాతప్రతులు దుర్భర స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా;

ఇ) వారసత్వ భవన పునరుద్ధరణకు, పుస్తకాలు, వ్రాత ప్రతుల పరిరక్షణకు కూడా మంజూరు చేసిన కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయిన విషయం కూడా వాస్తవమేనా;

C) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

## సమాధానం

**గౌరవనీయులైన సర్వశిక్ష అభియాన్, ప్రాధమిక విద్యా శాఖ మంత్రి (శ్రీ ఎస్. శైలజానాథ్) :**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) 2011-12 సంవత్సర ప్రణాళిక నుండి రూ.128.80 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఎటువంటి దుర్వినియోగం లేదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహ్మద్ జాని (అసెంబ్లీ) : అధ్యక్షా, హైదరాబాదులో అఫ్జల్‌గంజ్ వద్ద ఉన్న స్టేట్ సెంట్రల్ లైబ్రరీ 1936 వ సంవత్సరంలో నిజాం కాలంలో స్థాపించబడింది. లక్షలాది గ్రంథాలు ఆ లైబ్రరీలో ఉన్నాయి. ఆ గ్రంథాలన్నీ పాడయిపోవడం ఒక విషయం. రెండవ విషయం, ఆ గ్రంథాలన్నీ తరిగిపోతున్నాయి. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో ఆ లైబ్రరీలో ఉన్న గ్రంథాల గురించి ఒక పేరాను ప్రచురించడం జరిగింది. అందువల్లనే నేను, యితర మిత్రులతో కలసి ఆ లైబ్రరీని సందర్శించడం జరిగింది. లేదండీ, అని మంత్రి సమాధానమిస్తున్నారు. సంబంధిత మంత్రి ఆ లైబ్రరీని సందర్శించి, ఆ రకంగా గ్రంథాలు ఉన్నాయా, లేవా వెరిఫికేషన్ చేసి, అవి ఉంటే వాటికి మరమ్మత్తులు చేయండి. దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ గ్రంథాల బూజులు దులపండి. ఆ విధంగా చేస్తారా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ చారిత్రక వారసత్వ సంపదగా 1998వ సంవత్సరంలోనే గుర్తించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ భవనానికి అక్కడక్కడ మరమ్మత్తులు చేయవలసిన అవసరం వచ్చింది కాబట్టే కేంద్ర ప్రభుత్వం వైపు చూడకుండా, రూ. 1.28 కోట్లు నిధులను గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ భవన మరమ్మత్తుల కోసం యివ్వడం జరిగింది. ఆర్కియాలజీ భవనాలను మరమ్మత్తులు చేయడంలో ప్రావీణ్యం గల " క్షేత్ర" అనే సంస్థ ఆధ్వర్యంలో మన రాష్ట్ర ప్రభుత్వమే ఆ భవనానికి మరమ్మత్తులను చేపట్టింది. అక్కడ ఉన్న పాత పుస్తకాలను, వ్రాత ప్రతులను కూడా స్టేట్ మాన్యుస్క్రిప్ట్, ఆర్కియాలజీ డిపార్టుమెంట్ ద్వారా పరిరక్షిస్తున్నాము. మిగిలిన పనుల కోసం కూడా రూ. 2.30 కోట్లు వరకూ అంచనా వేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఆ విషయంలో సానుకూలంగా స్పందించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రభుత్వం స్టేట్ సెంట్రల్ లైబ్రరీ భవనాన్ని సంరక్షించాలని, ఆ లైబ్రరీలోని పుస్తకాలను భావి తరాలకు అందజేయాలనే కృత నిశ్చయంతో ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం, ఒకసారి ఆ లైబ్రరీని సందర్శించి, అక్కడ ఉన్న పరిస్థితిని కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Chairman Sir, I would like to speak with regard to the State Central Library, which happens to be in my Constituency. For the last so many years we have been saying that State Central Library needs to be renovated. It is a very old heritage building and adjacent to the State Central Library one

water reservoir has been constructed as such so much of land is available across the road especially that particular space was selected for constructing the water tank. In my school days, I was a member of State Central Library and I used to spend lots of time in that beautiful library. Now, it is under total neglected condition. So, my request to the Government is kindly to look into that issue very seriously and that library holds lot of old literature, manuscripts and it needs to be restored. It is a treasure for the State and we cannot just simply ignore it. It is a high time and we can do something for the State Central Library by providing proper shelves for keeping books in sequential order and the valuable treasure of books needs to be protected from atmosphere, moisture and pollution. Sir, kindly the water reservoir be shifted from that place. Let the State Central Library be visible to the public as such people will come and see such a beautiful library. Therefore, I request the Hon'ble Chief Minister to kindly look into the issue.

MR. CHAIRMAN: We can also upgrade it. So, that Central funds will come. Every Member feels that it is a very important and oldest library consisting of very valuable records and books. The funds can be obtained from the Central Library and also from the State Government. That is the only solution. There is a debate on this subject, for the long time.

ఉ.11ః30

శ్రీ ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, అక్కడ ఐదు లక్షల పైచిలుకు పుస్తకాలు, 17వేల మ్యానుస్క్రిప్ట్‌లున్నాయి. వీటిని ప్రభుత్వం సమీక్షిస్తోంది. ఏ.పి. ఓరియంటల్ మ్యానుస్క్రిప్ట్ లైబ్రెరీలో వీటిని పెట్టి ఉన్నాం. గౌరవ సభ్యులు చెప్పినట్లు దాని యొక్క గొప్పదనం గురించి అలాగే లోకల్ ఎం.ఎల్.ఏ. లతో మాట్లాడి అక్కడి విషయాలు పరిశీలించిన తరువాత ముఖ్యమంత్రి గారితో ప్రత్యేకంగా మాట్లాతాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఇప్పటిదాకా చెప్పినటువంటి గ్రంథాలయంలో కనీస అవసరాలు లేక అందులోకి పోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అసలు మొత్తం రాష్ట్రంలో ఎన్ని గ్రంథాలయాలున్నాయి? గ్రంథాలయాలలో కనీస వసతులు లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. గ్రామాలలో గ్రంథాలయాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి కూడా లేదు. అందుకనే రాష్ట్రంలో ఉన్నటువంటి

గ్రంధాలయాల పరిస్థితి, వాటికిచ్చినటువంటి నిధుల పరిస్థితి ఏమిటో చెప్పాల్సిన అవసరముంది. అందులో పనిచేసేటువంటి ఉద్యోగులకు 3, 4 నెలలైనా జీతాలివ్వడం లేదు. జీ.ఓ. 10 క్రింద వారికి జీతాలివ్వడానికి అవకాశం ఉన్నదా? మిగతా వాళ్లందరికీ జీ.ఓ.10 క్రింద ఇచ్చి, గ్రంధాలయ ఉద్యోగులకు ఎందుకు ఆ విధంగా నెలసరి జీతాలివ్వడం లేదు. 3, 4 నెలలైనా కూడా జీతాలివ్వకపోవడం మూలాన వారు గ్రంధాలయాలకు తాళాలు వేసి బయటకు వెళ్లాలా? లేక ఏమి చేయాలో తెలియనటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి దానిగురించి కూడా ప్రభుత్వం ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది. అదే విధంగా గ్రంధాలయాల్ని ఏమైనా అప్‌గ్రేడ్ చేశారా? ఉన్న గ్రంధాలయాలు శిథిలమవుతున్నాయి తప్ప, ఏమి లేకుండా పోయింది. కాబట్టి నా పాయింట్ ఏమిటంటే ఉన్న గ్రంధాలయాల్ని అప్‌గ్రేడ్ చేసి, క్రొత్త గ్రంధాలయాల్ని ఓపెన్ చేయాల్సిన అవసరం ఉంది. గ్రంధాలయాల మీద ఉన్నటువంటి అభిమానంతోటి కొంతమంది ప్రజల దగ్గర విరాళాలు వసూలు చేసి, గ్రంధాలయాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అటువంటి గ్రంధాలయాలకు ప్రభుత్వం ఏమైనా సహాయ-సహకారాలు అందిస్తున్నదా?

శ్రీ ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చిన తరువాత, గ్రంధాలయాల పట్ల ప్రతేకమైనటువంటి శ్రద్ధ చూపిస్తున్నాం. దానిపైన రూ.80 నుండి 90కోట్లను రక, రకాల నిమిత్తం కేటాయించి, చివరికి గ్రామీణ ప్రాంతాలలోని గ్రంధాలయాలలోకి కూడా పుస్తకాలు పంపించే ప్రయత్నం చేస్తున్నాం. గత పది సంవత్సర కాలంలో నెగ్లెక్ట్ చేయబడ్డాయి. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పుస్తకాల పట్ల గాని, గ్రంధాలయాల పట్లగాని ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాం. బిల్డింగ్‌లు కట్టడం లాంటివి ఓవర్ నైట్‌లో మార్చలేము గాని, గ్రంధాలయ ఉద్యోగులకు జీ.ఓ.10 క్రింద జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

మిష్టర్ ఛైర్మన్ : జీతాలు ఇవ్వడంలేదనే దానికి చెప్పండి.

శ్రీ ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, దానికి సంబంధించిన ఫైలు ముఖ్యమంత్రి గారికి పంపించి ఉన్నాం, దాని పాసిబులిటీస్ పరిశీలిస్తున్నాం.

**విద్యా హక్కు చట్టం**

ప్రశ్న నెం.6519(17)

సర్వశ్రీ జల్లి విల్సన్, పి.జె. చంద్రశేఖరరావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ప్రాథమిక విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) విద్యా హక్కు చట్టం అమలులో భాగంగా, వివిధ కేటగిరీల క్రింద 23,354 పదవులను భర్తీ చేయడానికి

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన విషయం వాస్తవమేనా ;

బి) అట్టి ఉద్యోగుల జీతాల నిమిత్తం రూ.137కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం కూడా

వాస్తవమేనా ;

సి) కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ పదవులను 2011-12 విద్యా సంవత్సరం

ప్రారంభం కావడానికి ముందే భర్తీ చేయడమవుతుందని రాజీవ్ విద్యా మిషన్ ప్రకటించిన విషయం కూడా వాస్తవమేనా ;

డి) అయితే, ఆ పదవులను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

<u>సమాధానం</u>

గౌరవనీయులైన ప్రాథమిక విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎస్. శైలజానాథ్) ః

ఎ) అవునండీ.

బి) కేంద్ర ప్రభుత్వం జీతాల నిమిత్తం రూ.169.00 కోట్లను మంజూరు చేసింది.

సి) అవునండీ. 2012-13లో ఈ పదవులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.

డి) ఈ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించడమయింది.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి రెండు సంవత్సరాలైంది. ఈ రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న దానిమీద ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో దాదాపు 26వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని చెప్పి ఆర్.వి.ఎం. ద్వారా సిఫార్స్ చేయడమనేది జరిగింది. అది ఎందుకు భర్తీ చేయడంలేదు? దానికి సంబంధించిన నోటిఫికేషన్ ఎప్పుడు జారీ చేస్తారు? అలానే ఈ చట్టాన్ని నీరుగారుస్తూ, ఉపాధ్యాయుల్ని కొన్ని ప్రాంతాలలో వృద్ధాప్య పెన్షన్ల కార్యక్రమానికి వినియోగిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు జిల్లాలోని చిలకలూరి పేట, నర్సరావు పేట ప్రాంతాలలో ఈ యొక్క పనులకు ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఒక్కొక్క పథకానికి, ఒక్కొక్క

పేరుతో ఉపాధ్యాయుల్ని పనికి పురమాయిస్తే, మన విద్యా ప్రమాణాలు ఎలా మెరుగవుతాయనేది నా ప్రశ్న.

శ్రీ ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, Right to Education Act క్రింద, ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు భారత దేశంలో ప్రాథమిక విద్యా చట్టం క్రింద మార్చేశారన్న సంగతి, ఇప్పుడే గౌరవ సభ్యులకు మళ్లీ ఒకసారి చెబుతున్నాను. Right to Education Act Implementationకు ఒక టైమ్ ఫ్రేమ్‌తో కూడిన అంశం. ఇప్పటికే ఉపాధ్యాయుల ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఎప్పుడూ కూడా వెనుకకు పోవడం లేదు. ఇప్పుడు కూడా డి.ఎస్.సీ. జరిగి ఉంది. అట్లాగే ఇంకా 15వేల పోస్టులు కేంద్ర ప్రభుత్వం దగ్గర శాంక్షన్ ప్రాసెస్‌లో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి మన ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వారికి ఇచ్చి ఉన్నాం, అలాంటి ఇబ్బంది ఏమి లేదు. 15వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలనే విషయం కేంద్ర ప్రభుత్వం దగ్గర ప్రాసెస్‌లో ఉంది. అది వచ్చిన వెంటనే ప్రకటిస్తాం. గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత బహుశా ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే దానిలో ముందే ఉన్నాము. దానిలో వెనక్కి పోవాల్సిన అవసరం లేదు. విద్యార్థుల, ఉపాధ్యాయుల రేషియోను అనుసరించి, ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంతే కాకుండా వేరే యాక్టివిటీస్ క్రాఫ్టు, డ్రాయింగ్‌లు మరిచిపోయినటువంటి వాటిని కూడా పాఠశాలల్లో ఇంప్లిమెంట్ చేయడం కోసం పార్ట్ టైమ్ క్రింద 16వేలు, 17వేల ఉద్యోగాల్ని తాత్కాలిక పద్ధతిన భర్తీ చేయడానికి జిల్లాల్లోకి ఇప్పటికే, గైడ్‌లైన్స్ పోయినాయి. ఎక్కడ కూడా మ్యాన్ పవర్‌ని, ఆ స్కిల్ పవర్‌ని మన విద్యార్థుల ఉపయోగించడం కోసం ఒక్క అడుగు కూడా వెనక్కి పోవద్దనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్ణయం. ప్రత్యేకించి విద్యా, వైద్యం ప్రయారిటీగా ప్రకటించిన ముఖ్యమంత్రి గారి నిర్ణయంగా తెలియజేస్తున్నాను.

ఉ.11.40

మేన్ పవర్‌ను, స్కిల్ పవర్‌ను మన విద్యార్థుల కోసం ఉపయోగించేవిధంగా చూడడమనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకించి విద్య, వైద్యాన్ని ముఖ్యమైన విషయాలుగా ప్రకటించారని తెలియజేస్తూ, ఎక్కడైనా ఉపాధ్యాయులను జాతీయ పథకాలకు, జాతీయ ప్రాజెక్టులకు కాకుండా అనుచితంగా విద్యార్థుల అవసరాల కోసం వాడే పరిస్థితి ఉంటే కచ్చితంగా వాటిని పరిశీలిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## ప్రకృతి వైపరీత్యాలలో దెబ్బతిన్నవారికి పునరావాసం

ప్రశ్న నెం.6508 (18)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నది గట్టులను పటిష్టపర్చడానికి, కోస్తా ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలలో నిర్వాసితులైన ప్రజలకు శాశ్వత ప్రాతిపదికపై పునరావాసం కల్పించడం కోసం ప్రతిపాదనలు తయారు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, విడుదల చేయవలసిన నిధులు, వాటి వివరాలు ఏమిటి?

### సమాధానం

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (డా. ఎన్. రఘువీరా రెడ్డి) ః

అ) అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు.

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు దాదాపుగా 974 కిలోమీటర్ల వరకు సముద్రతీరం ఉన్న మా కోస్తా తీరంలో నిరంతరం వరదలు, తుఫానులు లాంటి ప్రకృతి వెపరీత్యాలతో మత్స్యకారులు, నేతపనివారలు ఇబ్బందిపడుతున్నారు. అలాంటి ఇబ్బందులను నివారించడానికి తీరప్రాంతంలో క్షేత్రస్థాయిలో తుఫాను షెల్టర్లను నిర్మించాలని, అదే విధంగా డిజార్డర్ ప్రిపేర్డ్‌నెస్ ప్రోగ్రాంను అమలుచేయాలనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రపంచ బ్యాంకు నుండి సుమారు రు.771 కోట్లు అప్పుగా తీసుకువచ్చి వాటి ద్వారా తుఫాను షెల్టర్‌లను నిర్మించడమే గాకుండా తీరప్రాంతంలోని మత్స్యకారులను రక్షించేటటువంటి అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసిన మాట వాస్తవమా? కాదా. అసలు మీరు ఈ ప్రశ్న ఉత్పన్నమే కాదని అంటున్నారు. ఇక్కడ ఈ రాష్ట్రంలో మన ప్రభుత్వాలు చాలా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని తీర ప్రాంతాల రక్షణ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నపుడు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనడం సరియైన మాట కాదని తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ముందే ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోవాలనే విషయంపై మనకు ప్రత్యేకమైన కార్యచరణను ఇవ్వడమేగాక, దాని అమలుతీరును పరిశీలించడానికి కూడా ఈ మధ్యకాలంలో ప్రపంచబ్యాంకు బృందం కూడా వచ్చి చూసింది అనే మాట కూడా వినిపించింది. అయితే అన్ని విషయాలు ఇలా జరుగుతుండగా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనేమాట సమంజసం కాదనీ, అయితే ప్రశ్నలో ఉపయోగించిన 'నది గట్టులను పటిష్టపరచడం' అనే మాట రెవెన్యూ శాఖ కిందకు రాదు కనుక, మంత్రిగారు ప్రశ్న ఉత్పన్నం కాదనే మాట అని ఉండవచ్చని అనుకుంటున్నాను. అయితే మొత్తం రు.771 కోట్ల నిధులు వెచ్చించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ప్రత్యేక శ్రద్ధ ఏమిటనేది తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (కల్యాణదుర్గం) ః సభ్యుల ప్రశ్నలో 'నది గట్టులను పటిష్టపర్చడానికి, కోస్తా ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలలో నిర్వాసితులైన ప్రజలకు శాశ్వత ప్రాతిపదికపై పునరావాసం కల్పించడం కోసం ప్రతిపాదనలు తయారు చేస్తున్న విషయం వాస్తవమేనా' అని అడిగారు. కోస్తా ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలలో తుఫానులు వచ్చినపుడు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని సహాయం కోరగా, భారత ప్రభుత్వం స్పాన్సర్ చేసింది. ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు కూడా మంజూరు కావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 75 శాతం, రాష్ట్ర ప్రభుత్వం మరొక 25 శాతం భరించే విధంగా రు.706 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా, ఆ నిధుల నుండి 143 మల్టీపర్పస్ సైక్లోన్ షెల్టర్స్, సైక్లోన్ షెల్టర్స్‌కు హ్యాబిటేషన్‌కు కలిపి 400 రోడ్లు, 24 బ్రిడ్జిలు, 2 సెలైన్ ఎన్‌బ్యాంక్స్‌మెంట్‌కు ఉపయోగించడం జరుగుతుంది. ఇప్పటికే మొదటి దశ పనులు ప్రారంభం కాగా, రెండవ దశకు కొన్ని సాంకేతిక సమస్యలు రాగా వాటిని కూడా ఈ మధ్యనే పరిష్కరించాము. 2015 సంవత్సరం నాటికి ఈ తొమ్మిది జిల్లాలలో మంజూరు చేసిన పనులన్నీ రు.706 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Question Nos.19 and 20 are postponed at the request of the Hon'ble Members.

Now, item No. II of the Agenda.

## 4. CALLING ATTENTION TO THE MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

SRI DADI VEERABHADRA RAO: Chairman Sir, I beg to move that:

“The calling attention of the Hon’ble Minister for Endowments regarding "the need to Establish Gurajada Samskrithika Kendram in Vizianagaram."

MR. CHAIRMAN: Motion moved. Now, statement by the Minister.

విజయనగరంలో గురజాడ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతకు సంబంధించి ఎంఎల్‌సిలు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, నారదాసు లక్ష్మణరావు, ఎం.వి.ఎస్. శర్మ, బి. మోహన్ రెడ్డి, శివరామి రెడ్డిగార్లు ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు వ్యవహార నియమావళిలోని 70వ నియమం క్రింద ఇచ్చిన నోటీసు నెం.195కు సమాధానంగా గౌరవ పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, మ్యూజియంలు, అభిలేఖనాలయాలు, యువజన సర్వీసులు, క్రీడలు, ఎస్‌సిసి శాఖ మంత్రి శ్రీ వట్టి వసంతకుమార్ చేయు వివరణ.

శ్రీ గురజాడ అప్పారావు గారి 150వ జయంతి ఉత్సవాలను నిర్వహించడానికి గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ వట్టి వసంతకుమార్, గౌరవ రవాణా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ, గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి, ఇతర సంబంధిత అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. కమిటీ 2012, జులై 27వ తేదీన మధ్యాహ్నం 12.00 గంటలకి సమావేశమై, సముచిత రీతిలో మహాకవి శ్రీ గురజాడ గారి 150వ జయంతి ఉత్సవాలను నిర్వహించడానికి పలు నిర్ణయాలను తీసుకుంది. ఉత్సవాల కోసం క్రింది కార్యకాలాపాలను నిర్ధిష్టపరచడమైంది.

1. హైదరాబాదులోని తెలుగు అకాడమీ ద్వారా "గురజాడ సాహితీ సర్వస్వం" పేరుతో గురజాడ వారి పూర్తి సాహిత్యాన్ని పునః ముద్రణ చేసి, ప్రజలకు సబ్సిడీ రేట్లపై సరఫరా చేయాలని నిర్ణయించడమయింది.

2. విద్యాశాఖ సహకారంతో 2012 సెప్టెంబరు 21వ తేదీన ఉదయం 11.00 గంటలకు విద్యా సంస్థలన్నింటిలో శ్రీ గురజాడ గారు వ్రాసిన "దేశమును ప్రేమించుమన్న" దేశభక్తి గీతం బృందాలాపన.

3. హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా గురజాడ వారి జీవితం, సాహిత్యాలపై ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలన్నింటిలో సెమినార్లు నిర్వహించడం.

4. కథ, కవిత్వం, విమర్శ, రంగస్థలం, భాష రంగాలలో అత్యంత కృషి చేసిన ఐదుగురు వ్యక్తులకు రూ.1.00 లక్ష నగదు అవార్డు, ప్రశంసా పత్రంలో "గురజాడ ప్రతిభా అవార్డులను" బహుకరించడం.

5. దీనితోపాటు, వివిధ ప్రముఖ సాహిత్య, సాంస్కృతిక రంగాలలోని వ్యక్తులకు రూ.25,000/-ల నగదు అవార్డు, ప్రశంసాపత్రంతో 25 ప్రత్యేక అవార్డులు.

6. రూ.2.00 కోట్ల అంచనా వ్యయంతో విజయనగరం, హైదరాబాదులో రెండు ఆడిటోరియంలను నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

7. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత ఉత్తమ కళాకారులతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రణాళికను రూపొందించడమయింది.

8. గురజాడ వారి ఇంటిని సాంస్కృతిక స్మారక చిహ్నంగా మార్చడం. ఈ విషయమై పర్యాటక శాఖ ప్రాథమికంగా రూ.15.00 లక్షల మొత్తాన్ని విడుదల చేసింది.

ఈ సందర్భంగా, గౌరవ సభ్యులు సూచించిన విధంగా భోపాల్‌లోని భారత్ భవన్ తరహాలో విజయనగరంలో "జాతీయ గురజాడ సాంస్కృతిక కేంద్రం" ను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేయడమైంది.

శ్రీ ఎం.వి.యస్ శర్మ : అధ్యక్షా, మొన్న జరిగిన మన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో మొత్తం అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా, ఏకాభిప్రాయంగా గురజాడ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన విషయం మీద శాసన మండలి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించాము. ఆ మేరకు ఇచ్చినటువంటి కాలింగ్ అటెన్షన్ ఇది. రేపటి నుంచి గురజాడ వారి జయంతి ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి కనుక వెంటనే ప్రభుత్వం స్పందించి దీనిపై ముందుగానే ప్రకటన చేస్తే

బాగుంటుందని అభిప్రాయపడుతున్నాము. విజయనగరం ఒక సాంస్కృతిక కేంద్రంగానే గాక దానికి చారిత్రక వారసత్వం కూడా ఉంది. అనేకమంది నిష్ణాతులైనటువంటి రచయితలు, కళాకారులు, వాయిద్యకారులు ఎంతో మంది అక్కడ శిక్షణ పొందారు. అదేవిధంగా విజయనగరంలో ఒక సంగీత కళాశాల కూడా ఉంది. శ్రీ ఘంటశాల వెంకటేశ్వరరావు, శ్రీమతి సుశీలలాంటి ప్రసిద్ధి చెందిన గాయకులు ఎందరో అక్కడ శిక్షణ పొందారు. శ్రీ ఆదిభట్ల నారాయణదాసు ఒక అపురూపమైన హరికథ కళారూపాన్ని కూడా అక్కడి నుంచే అభివృద్ధి చేశారు. అంతటి విశిష్టమైన ప్రాంతం కనుక విజయనగరాన్ని ఒక సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అక్కడి ప్రజలు చాలాకాలంగా కోరుకుంటున్నారు. ఇది రాష్ట్రం మొత్తానికే గాకుండా తెలుగు భాష మాట్లాడే వారందరికీ కూడా స్ఫూర్తినిచ్చే కేంద్రంగా, సంకుచితమైన సరిహద్దులను దాటి తెలుగు భాషను పరిరక్షించే సంస్కృతిని పెంపొందించే కేంద్రంగా అభివృద్ధి చెందాలని అందరి ఆకాంక్ష. ఇందులో ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని తెలియజేశారు. ఆ పరిశీలనలు ఎంతకాలమైనా జరగవచ్చు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు కనుక వారు దీనికి నిర్ధారిత సమయం ప్రకటించి రాబోయే ఉత్సవాలకు స్ఫూర్తినిస్తే, మొత్తం రాష్ట్రంలోని ప్రజలే గాకుండా, తెలుగు భాష మాట్లాడే ప్రజలందరికీ కూడా ఆనందం కలిగించే విషయంగా ఉంటుందని విజ్ఞప్తి చేస్తూ 'జాతీయ గురజాడ సాంస్కృతిక కేంద్రం'పై స్పష్టమైన ప్రకటన చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, గురజాడ వారి పేరు మీద సాంస్కృతిక కేంద్రం అవసరమని సభ అభిప్రాయపడుతోంది.

శ్రీ వట్టి వసంతకుమార్ : అధ్యక్షా, స్వర్గీయ గురజాడ అప్పారావుగారి 150వ జయంతి సందర్భంగా పెద్దలందరి యొక్క ఆలోచనలను క్రోడీకరించుకుని మనం ఈ సాంస్కృతిక ఉత్సవాలను రాష్ట్రంలో ఈ నెల 19, 20, 21వ తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించాము. అందులో భాగంగా ఈ నెల 19, 20 తేదీలలో విజయనగరంలోనూ, 21వ తేదీ హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని మనం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నాము. అంతేగాకుండా మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ అయిన శ్రీ రోశయ్యగారు కూడా హాజరవ్వడానికి ఆమోదం తెలిపారు.

ఉ. 11.50

సెప్టెంబరు 21వ తేదీన ఉదయం 11.00 గంటలకు రాష్ట్రంలో ఉన్న విద్యాసంస్థలు అన్నింటిలో కూడా శ్రీ గురజాడగారు వ్రాసిన "దేశమును ప్రేమించుమన్న" దేశభక్తి గీతమును విద్యార్థులందరూ ఏకకాలంలో ఆలపించేలాగా మనం కార్యక్రమాన్ని చేపడుతున్నాము. కేవలం గురజాడగారు వ్రాసిన ఆ దేశభక్తి గేయాన్ని ఒకసారి మనం స్మరించుకున్నంత మాత్రాన తెలుగువారికి, తెలుగు భాషకు మనం ఎనలేని సేవ

చేస్తున్నామని కాదు. కానీ, గురజాడ వారు ఈ తెలుగు భాషకు ఒక దశ, దిశ చూపించిన ఒక మహోన్నత వ్యక్తి. ఈ రోజున మనం ఇంతగా సాహిత్య రంగంలోనూ, ఇతర రంగాలలోను మనం వాడుకుంటున్న భాషకు ఆయన చేసిన సంకల్పం ఖచ్చితంగా మనలను ప్రభావితులను చేస్తోంది. గురజాడవారు అనేక పుస్తకాలను వ్రాశారు. వాటిని మనం గురజాడ సాహితీ సర్వస్వం పేరుతో తిరిగి పునరుద్ధరించే కార్యక్రమాలను చేపడుతున్నాము. మన రాష్ట్రంలో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా ఈ గురజాడ వారి జీవితమునకు సంబంధించి, వారి సాహిత్యానికి సంబంధించి ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలు అన్నింటిలో కూడా సెమినార్లు వంటి కార్యక్రమాలను నిర్వహించుకుని, వారి కృషిని భవిష్యత్ తరాలవారికి తెలియజేయడమే కాకుండా, తెలుగు భాషకు తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే ఒక చిన్నపాటి ప్రయత్నాన్ని మనం ఈ రూపేణా చేసుకుంటున్నాము. అంతేగాకుండా, తెలుగు భాషకు, కథకు, కవిత్వం, విమర్శ, రంగస్థలం వీటన్నింటికి సంబంధించి కృషి చేసిన కొంతమంది విశిష్టమైన వ్యక్తులకు ఆ రోజునే "గురజాడ ప్రతిభా అవార్డుల" పేరుతో వారిని మనం పురస్కరించుకోవడమే కాకుండా, వివిధ సాహిత్య, సాంస్కృతిక రంగాలలో విశిష్ట కృషి చేసిన కొంతమంది వ్యక్తులకు మనం నగదు అవార్డులను మరియు ప్రశంసా పత్రాలను కూడా ఆ రోజున బహుకరించడం జరుగుతుంది. ఏది ఏమయినప్పటికీ, తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని తిరిగి మనం పునరుద్ధరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాకుండా, మన సాంప్రదాయాలు, కళలు, అభిరుచులు ఇవన్నీ అంతరించిపోయే ప్రమాదం ఈ రోజున ప్రపంచీకరణ నేపథ్యంలో కలుగుతున్నదేమో అనే ఒక భావనను మీలాంటి పెద్దలు చర్చల సందర్భంలోనూ, ఇతర సందర్భాలలోను ఆవేదనను వ్యక్తం చేయడం జరుగుతోంది. తెలుగు భాషలో ఉన్నటువంటి మాధుర్యాన్ని, ఔన్నత్యాన్ని మన భవిష్యత్తు తరాల వారు గుర్తించే సాంప్రదాయాన్ని కోల్పోతున్నారేమో అనేటటువంటి భావన కలుగుతోంది. కనుకనే, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డిశంబర్ మాసంలో చేయాలనుకునే ఈ ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమంలో కేవలం ఇది ఒక పండగలాగా జరుపుకోవడమో, లేదా కేవలం ఒక రొటీన్ కార్యక్రమంగా జరుపుకోవడమే కాకుండా, ఒక చారిత్రాత్మక ఆవశ్యకత ఈ తెలుగు భాషను పరిరక్షించుకోవడంలో మనం చేస్తున్న కృషి ఈ రూపేణా ఈ ఆవశ్యకతను గుర్తుంచుకుని, మన భాష పూర్వ వైభవాన్ని తెచ్చుకోవాలన్న సంకల్పంతో మనం దీనిని చేస్తున్నాము. సభలో పెద్దలు చాలా మంది చక్కని సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రత్యేకించి భోపాల్‌లో ఏదైతే భారత దేశ సాంప్రదాయాన్ని నెలకొల్పుతూ పెట్టిన భారత్ భవన్ అనే సంస్థ ఏదైతే ఉందో, అదే అడుగుజాడలలో గురజాడ వారి పేరు మీద మన రాష్ట్రంలో కూడా జరగాలని అని చెప్పి గౌరవ సభ్యులు అందరూ కోరుతున్నారు. కచ్చితంగా గురజాడ వారి సంస్మరణ రూపేణా ఈ వంద కోట్లతో, వెయ్యి కోట్ల రూపాయలతో చేయడమే కాదు గానీ, మొట్టమొదటగా హైదరాబాదులోను, విజయనగరంలో కూడా గురజాడ వారి పేరు మీదుగా కల్చర్, ఆర్ట్స్, సాహిత్యం వీటన్నింటిని పునరుద్ధరించుకునే నిమిత్తం రెండు భవనాలను నిర్మించాలని భావిస్తున్నాము. భారత్ భవన్ అనేది కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.100 కోట్లతో నిర్మించడం జరిగింది. అదేవిధంగా మనం

కేంద్రప్రభుత్వానికి కూడా ప్రతిపాదనలు పంపుతున్నాము. కానీ, మన రాష్ట్రప్రభుత్వమే తొలి అడుగు క్రింద నాలుగు కోట్ల రూపాయలను కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఇప్పటికే రెండు కోట్ల రూపాయలతో హైదరాబాదులోను, మరొక రెండు కోట్ల రూపాయలతో విజయనగరంలోనూ వీటిని నెలకొల్పుకుని, శాశ్వత ప్రాతిపదికన ఈ కళలు, భాషను, సంస్కృతిని పరిరక్షించేందుకు అందుకు తగిన కార్యక్రమాలను చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావుగారూ, మనం అడిగినదానికన్నా మంత్రిగారు ఎక్కువగానే చెప్పారు. మన భావనలను ఆయన విశదంగా చెప్పారు. ప్రభుత్వం కూడా హైదరాబాదులో, విజయనగరంలో కూడా గురజాడవారి 150వ జయంతి సందర్భంగా ఆయన పేరు మీద సెంటర్లను ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్నారు. మేము చదువుకునే రోజులలో మంత్రిగారి తాతగారు చెప్పిన సాహిత్యాలను మేము చదువుకున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ 150వ జన్మదినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వారు రూ.150 కోట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ నాడు మన తెలుగువారికి ఆధునిక కవులలో గురజాడవారు ఒక మహాకవి కాబట్టి, ఆయన 150వ జన్మదినోత్సవం సందర్భంగా మనం కూడా కేంద్రం నుంచి ఆ స్థాయిలో నిధులు తెచ్చుకోవడానికి ఈ రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు తగినటువంటి ప్రయత్నం చేస్తే, తప్పకుండా మనకు ఆ డబ్బు కూడా వస్తుంది. దాంతో ఈ కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా, రెండు కోట్ల రూపాయల చొప్పున హైదరాబాదు, విజయనగరం ప్రాంతాలలో రెండు ఆడిటోరియములను నిర్మిస్తామని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆ మొత్తం ఏవిధంగానూ సరిపోదు. దానిని ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. మన హైదరాబాదులో ప్రెస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్‌గా రవీంద్రభారతి తప్ప మరొకటి లేదు. విజయనగరం గురజాడవారి జన్మస్థలం కావున అక్కడ ఒక ఆడిటోరియంను, అదేవిధంగా, హైదరాబాదులో రవీంద్రభారతితో సమానంగా ఉండే విధంగా గురజాడవారి పేరుమీద పెడితే బాగుంటుంది. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో అధికార భాష అనే డిపార్టుమెంటు ఉండేది. దానికి నేను ఇన్‌ఛార్జ్ మినిస్టరుగా ఉండేవాడిని. తరువాత ఆ డిపార్టుమెంటు ఎందులో మెర్జ్ అయిందో నాకు అవగాహన లేదు. కాబట్టి అధికార భాష డిపార్టుమెంటు ఉందో, లేదో దానిని ఎగ్జామిన్ చేసి, లేనట్లయితే దానిని తిరిగి క్రియేట్ చేసి, దానిని ఒక మంత్రికి అప్పచెప్పాలని కోరుతున్నాను. దీనికి గతంలో స్వర్గీయ ఎన్.టి. రామారావుగారే అధికార భాష డిపార్టుమెంటును చూసేవారు. నన్ను ఇన్‌చార్జ్‌గా పెట్టారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు కూడా అధికార భాష డిపార్టుమెంటును ఎస్టాబ్లిష్ చేసి, దానిని ఒక మంత్రిగారికి ఎన్‌ట్రస్టు చేయవలసిందిగాను మరియు

మంత్రిత్వశాఖను కూడా దానిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేగాకుండా, అధికార భాషా సంఘం కూడా ఒకటి ఏర్పాటు కావాలి. అది ఇంతవరకూ ఏర్పాటు అవలేదు. అధికార భాషా సంఘం కనుక వస్తే, అది ఏ రకంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతుందో చూడడానికి వాటికి కూడా అవకాశం ఉంటుంది. కనుక అధికార భాషా సంఘాన్ని కూడా త్వరలోనే ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంతకుమార్ ః అధ్యక్షా, పెద్దలు, ప్రతిపక్ష నాయకులు చాలా చక్కటి సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి అందుకు సంబంధించిన నిధులను కూడా మనం కోరడం జరిగింది.

*మ.12.00*

హైదరాబాదులో ఉన్న ఫైన్ ఆర్ట్స్ & కల్చరల్ సెంటర్‌లోనే మల్టీ కల్చరల్ థియేటర్ కాంప్లెక్స్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.6కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నర కోట్ల రూపాయలను కేటాయించింది. తెలుగు భాషకు ప్రాచీన భాషగా గుర్తింపు లభించినపుడు, ప్రాచీన భాషా కార్యాలయం ఎక్కడ ఉండాలనే మీమాంసతో, ఫైన్ ఆర్ట్స్&కల్చరల్ సెంటర్‌గా ఉండాలనే నిర్ణయం తీసుకొన్నారు. గతంలో జరిగిన కొన్ని నిర్ణయాల ఫలితంగా అకాడమీలను రద్దు చేసి, వాటిని తెలుగు విశ్వవిద్యాలయాలలో కలిసి అవి యు.జి.సి పరిధిలోకి వెళ్ళడం వల్ల, కల్చరల్ మినిస్టర్ పరిధిలో నుంచి అకాడమీలను డీ-లింక్ చేసి, హయ్యర్ ఎడ్యుకేషన్ మినిష్టర్ పరిధిలోకి చేర్చవలసిన ఆవశ్యకత వచ్చింది. అందువల్ల ఆ విషయాలను హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారు మానిటర్ చేస్తున్నారు. అధికార భాషా సంఘాన్ని ఎవరు పెట్టాలి అన్న సందేహం వచ్చినపుడు, జనరల్ అడ్మిన్స్ట్రేషన్ డిపార్టుమెంట్ దీనిమీద ఒక నిర్ణయాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది. అధికార భాషా సంఘం ఛైర్మన్‌గా, మెంబర్ల క్రింద ఎవరినైనా నియమించాలని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఖచ్చితంగా అధికార భాషా సంఘం యొక్క ఆవశ్యకతను మా డిపార్టుమెంట్‌వారికి, సంబంధిత అధికారులకు తెలియజేస్తాను.

డా ఎం.గేయానంద్: అధ్యక్షా! గురజాడ మొట్టమొదటగా అధునిక తెలుగు కవిత్వం రాసిన వారు. గురజాడ జన్మదినాన్ని ఆధునిక తెలుగు సాహిత్య దినోత్సవంగా ప్రకటించాలి..

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (అసెంబ్లీ) : అధ్యక్షా! బ్రౌన్ గారు రాసిన డిక్షనరీ చదవడానికి వీలుకాకుండా ఉన్నది. తెలుగులో కొన్ని కొత్త పదాలు కూడా వచ్చాయి కాబట్టి, గురజాడ వారి 150వ జయంతి సందర్భంగా సంపూర్ణమైనటువంటి తెలుగు భాషలో సమగ్రమైన , సంగ్రహమైన తెలుగు

డిక్షనరీని ప్రచురించడానికి ఒక ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే చరిత్రలో నిలిచిపోతాము. ఈ విషయాన్ని మంత్రిగారు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు: అధ్యక్షా! గురజాడగారు, సాహిత్యానికి చేసిన ఎనలేని సేవకు ఈ సందర్భంగా నా నమస్కారములు తెలియచేస్తున్నాను. గురజాడ గొప్ప కవి, 'దేశమును ప్రేమించుమన్నా' అనే కవిత్వాన్ని రాసిన గొప్పవారు. గురజాడ గురించి శ్రీ శ్రీ గారు – *'అడుగు జాడదే గురజాడ భావికి బాట'* అని చెప్పారు. గురజాడ ఉత్తరాంధ్రలో ఎంత గొప్ప సాహిత్యాన్ని సృష్టించారో, అదేవిధంగా తెలంగాణాలో కూడా అంతే గొప్ప సాహిత్వాన్ని సృష్టించిన వానమామలై వరదాచార్యులు, కాళోజీ, హైదరాబాదు ఉర్దూ కవులు, సురవరం ప్రతాపరెడ్డిగారు ఉన్నారు, విజయనగరంలో సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరం. మహనీయుల పేరిట సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు చేస్తే వాటియొక్క స్ఫూర్తి పొందుతాము, ఉత్తేజితుల మవుతాము, మనిషిగా పుట్టడమే ఒక వరం అయితే కవులుగా, కళాకారులుగా పుట్టడం మహా వరం. ఆ కవులు, కళాకారులే మనిషి మనుగడకు, అస్థిత్వానికి కారణమైన కళలను, సాహిత్యాన్ని పోషిస్తున్నారు, కాపాడుతున్నారు. సాంస్కృతిక కేంద్రాలు, విజయనగరంలో గురజాడ పేరు మీద, వరంగల్‌లో కాళోజీ పేరు మీద, అదిలాబాద్‌లో వానమామలై వరదాచార్యుల పేరుమీద, మహబూబ్‌నగర్‌లో సురవరం ప్రతాపరెడ్డి పేరు మీద, హైదరాబాదులో దక్కన్ ఉర్దూ కవుల పేర్ల మీద కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

CHAIRMAN: We have finished Item Nos. I and II viz., Questions and Calling Attention to matters of urgent public importance. Now, let us take up item No.III of the Agenda viz., Papers to be laid on the Table.

## 5. PAPERS LAID:

1. A copy of the statement on First Quarter review of the trends in receipts and expenditure for the financial year 2012-2013, as required under Section 11 (1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

2. A copy of the Annual Audit Report along with State Administrative Report of the Andhra Pradesh Labour Welfare Board for the year 2011-2012, as required under Section 31 read with Rule 24 of the A.P. Labour Welfare Fund Act, 1987 and Rules, 1988.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! ప్రశ్నోత్తరాల సమయంలో వేసే ప్రశ్నలకు అధికారులు సకాలంలో స్పందించడం లేదని మా దృష్టికి రావడం జరిగింది. దానివల్ల మేము కొన్ని ప్రశ్నలను వాయిదా వేసుకునే పరిస్థితి వచ్చింది. సమావేశాల సమయంలో కూడా అధికారులు సకాలంలో సమాధానం పంపకపోతే ఎలా? ఇవాళ టి.టి.డి.కి సంబంధించిన ప్రశ్న ఉంది. కానీ ఇప్పటివరకు సమాధానం రాలేదు. అందువల్ల సభలో సమాధానం పెట్టలేని పరిస్థితి వచ్చింది. ఇంత నిర్లక్ష్యం ఉంటే చట్ట సభలకు అర్థం ఏముంది. ఇంత నిర్లక్ష్యంగా చట్టసభలకు సమాధానం సకాలంలో పంపించలేదంటే

ఎలా? మంత్రిగారు ఆ సమాధానాన్ని చర్చించుకోవాలి, డిపార్టుమెంట్‌తో రెవ్యూ చేయాలి, సమాధానం చెప్పాలి. సమావేశాలు అయిపోయిన తరువాత వాయిదా పడిన ప్రశ్నలు కాని, అన్‌స్టార్డ్ ప్రశ్నలు కానీ వేటికీ సమాధానం రావడం లేదు. చట్టసభల ప్రాముఖ్యతను అధికారులు గుర్తించడంలేదు. అధికారుల నుంచి సమాధానాలు రాకపోవడానికి కారణం ఏమిటి? ఛైర్మన్‌గారు తగిన చర్యలు తీసుకోవాలి. శాసన మండలి పట్ల నిర్లక్ష్యం వహించి, సమాధానం పంపనటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. టి.టి.డి ప్రశ్నకు సమాధానం రాలేదు కాబట్టి మేము వాయిదా వేసుకునే పరిస్థితి వచ్చింది. కాబట్టి సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

డా కె.నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : అధ్యక్షా! నేను ఏప్రిల్‌మాసం లో అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకూ కూడా సమాధానాలు రాలేదు. పశ్నలన్నిటికీ సమాధానాలు పంపాలని మీరు(ఛైర్మన్) ఆదేశించినా కూడా రాలేదు. ఈ సమావేశాలలో కూడా సమాధానాలు రాలేదంటే, మీ ఆదేశాలను కూడా అధికారులు లెక్కచేయడం లేదు. ఇప్పటి వరకు ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు వచ్చాయి సార్. మీరు ఆదేశించినా కూడా సమాధానాలు రాలేదంటే అది సభాహక్కుల ఉల్లంఘన క్రిందకు రాదా? అధ్యక్షుల వారు ఆదేశించినా కూడా సమాధానాలు రాలేదంటే ఎలా?

12.10pm

SRI C. RAMACHANDRAIAH: Sir, I would like to share the information with the House. Since the file has been circulated at 9.40 P.M. yesterday, the presumption is that, the Officials seem to be busy. However, I can assure that, in future, such things will not recur and the necessary administrative action will be initiated against the erring Officers, who are adopting callous attitude in discharge of their duties. ఇన్ఫర్మేషన్ ఫ్యాక్స్‌లో వచ్చింది. రాత్రి 9.40కి ఫైలు నాకు సర్క్యులేట్ అయింది. సప్లిమెంటరీ క్వశ్చన్స్‌కు ఫర్‌దర్ ఇన్ఫర్మేషన్ రావలసి వుంది. Contemplated supplementaries కు నేను ఎఫెక్టివ్‌గా ఆన్సర్ ఇవ్వలేనేమోననే ఉద్దేశ్యంతో క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయమని రిక్వెస్ట్ చేశాను. ఇక ఫ్యూచర్‌లో ఇటువంటిది జరగనీయను. అటువంటి callous attitude ఏదైనా ఆఫీసర్స్‌లో వుంటే I will initiate administrative action against those people. నేను సభకు హామీ ఇస్తున్నాను, భవిష్యత్తులో ఇటువంటివి జరగవు.

మిస్టర్ ఛైర్మన్ః మీకు ఇన్ఫర్మేషన్ రాలేదా? అధికారులు మీకు బ్రీఫింగ్ కూడా ఇవ్వలేదా?

SRI C. RAMACHANDRAIAH: I have received the fax at 6.30 A.M., after persistent follow-up by the Principal Secretary and the Joint Secretary.

మిస్టర్ ఛైర్మన్ః This question relates to Devasthanam. దేవస్థానం అధికారులు వచ్చి మీతో మాట్లాడారా?

శ్రీ సి. రామచంద్రయ్యః లేదు సార్, వాళ్లు రాలేదు. వాళ్లు ఈ దినం వచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ః మీరు ఇంటిమేషన్ ఇచ్చారా?

శ్రీ సి. రామచంద్రయ్యః ఇంటిమేషన్ లేదు. ఒక ఆఫీసర్ వచ్చాడు. But he is not the person who is concerned with the question.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, సాంప్రదాయం ఏమంటే – ఇక్కడ ఆన్సర్ చేసేటపుడు మంత్రిగారికి సహకరించడానికి ప్రధాన అధికారులు హౌస్‌కు రావాలి. హౌజ్‌కు వచ్చే ముందు, మంత్రులతో అధికారులు డిస్కస్ చేసి వారికి బ్రీఫింగ్ చేయడమనే సాంప్రదాయం వుంది. కానీ కొన్ని చోట్ల అలా జరగడం లేదు. టిటిడి అధికారుల్లో responsible officers ఎప్పుడూ కూడా హౌజ్‌కు రారు. Assistant Commissioners, Deputy Commissioners , who are not related with this question వస్తారు. వాళ్లొచ్చి ఏమి సహాయం చేస్తారు మంత్రులకు? కనీసం హౌజ్‌ను గౌరవించాలనే ఇంగిత జ్ఞానం లేనటువంటి పరిస్థితుల్లో వున్నారు. ప్రధానమైన అధికారులు ఇక్కడికి రారు. ఈరోజు కూడా అదే పరిస్థితి. Responsible Officers రాలేదు. ఏదైనా ఇబ్బంది వుంటే, ముందే మంత్రిగారిని రిక్వెస్ట్ చేసుకుని, సార్, దీన్ని పోస్ట్‌పోన్ చేయించే చర్యలు తీసుకోండి, మేము తర్వాత వచ్చి చెబుతామంటే, దానికి అందరూ ప్రిపేర్డై వుంటాం . అలా గాకుండా మధ్యలో నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఏమిటి? సార్, తమరు దీని మీద తగిన చర్యలు తీసుకోవాలి.

MR. CHAIRMAN: I will examine your letter and summon the concerned Officers.

SRI C. RAMACHANDRAIAH: Sir, unlike other Ministries, this Ministry is itself, different and very unique one. TTD is an autonomous body. Day to day administration policy making అక్కడే చేసుకుంటారు, subject to overall regulation of the Government. I am neither privy to the decision nor am I aware of the decision. I need more briefing

SRI DADI VEERABHADRA RAO: You are answerable to the House.

SRI C. RAMACHANDRAIAH: I am answerable to the House. This is a peculiar situation, whereas other Ministers directly deal their departments. ఆ ఇబ్బంది దీంట్లో వుంది, ఈ deficiencies ఉన్నాయి, ఈ deficiencies ను కవర్ చేస్తాను. In future, I will ensure that the answers are given promptly.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఈ విషయాలన్నింటి మీద చర్చించడానికి చీఫ్ సెక్రటరీ గారితో, ప్రిన్సిపల్ సెక్రటరీస్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేయండి. ఇది సీరియస్ ఇష్యూ. మేము అనేక రకాలైన క్వశ్చన్స్ వేస్తాం. కానీ కొన్ని క్వశ్చన్స్ మాత్రమే లాటరీలో వస్తాయి. మిగతా క్వశ్చన్స్ రావు. వాటి మీద కూడా ఆన్సర్స్ రావు. ఏడెనిమిది సెషన్స్ నుంచి ఆన్సర్స్ రాలేదు. ఇప్పటికీ పెండింగులో వున్నాయి.

హౌస్ జరుగుతున్నపుడు కూడా క్వశ్చన్స్‌కు సమాధానం ఉండదు, అయిపోయిన తర్వాత కూడా క్వశ్చన్స్‌కు సమాధానాలుండవు. సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తు చేసుకుని అవసరమైన సమాచారం పొందుతున్న సామాన్య ప్రజానీకానికి ఇచ్చే విలువ చట్ట సభలలో వుండే సభ్యులకు లేదు. మేము ఆన్సర్స్ పొందలేకపోతే దానికి బదులు సమాచార హక్కు చట్టం క్రింద పెట్టుకుంటే వస్తుంది. దానికి కనీసం చట్ట భద్రతైనా వుంది. ఒక నెల రోజుల లోపు కాకపోయినా రెండు నెలల లోపు ఖచ్చితంగా అడిగిన సమాచారం ఇవ్వాలని వుంది. మేము చట్ట సభల్లో వుండి అడుగుతున్న దానికి ఆ భద్రత కూడా లేనటువంటి పరిస్థితి వస్తే ఎలా సార్? దయచేసి మీరొక సమావేశం ఏర్పాటు చేసి వీటన్నింటి మీద చర్చ జరపండి.

MR. CHAIRMAN: We shall have a meeting with the Chief Secretary, particularly Endowments Minister garu చెప్పిన దాంట్లో .. టిటిడి పై ఎంత వరకు వీళ్ల అధికారం వుందనే విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది కాబట్టి దాన్ని కూడా ఎగ్జామిన్ చేయడానికి we will have two meetings separately.

శ్రీ దాడి వీరభద్రరావుః ఓ.కె., సార్.

డాక్టర్ కె. నాగేశ్వర్ః సార్, ఒక టైమ్ పీరియడ్ పెట్టండి. ఖచ్చితంగా ఇన్ని రోజుల్లో ఆన్సర్ రావాలని టైమ్ పెట్టండి. లేకపోతే ఆరు నెలల తర్వాత ఆన్సర్ వస్తే వ్యాల్యూ వుండదు సార్.

MR. CHAIRMAN: We have completed items I, II & III. After the tea break, I will take up item No. IV of the agenda ‘Short discussion on drought situation in the State.’ Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 12.15 p.m., for fifteen minutes tea break)

(తేనీటి విరామానంతరం సభ మ. గం.12.58నిలకు తిరిగి సమావేశమయింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

## 6. ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పి. జె. చంద్రశేఖరరావుః అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘాల వారు దీర్ఘకాలంగా వారికున్న సమస్యల గురించి ఆందోళనలో ఉన్నారు. ప్రతి గ్రామానికి 5 ఎకరాల చొప్పున స్థలాన్ని కేటాయించి తాటి వనాలను పెంచడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించినప్పటికీ ఇంతవరకూ రెవెన్యూ శాఖ ల్యాండ్ అలాట్‌మెంట్ తదితర చర్యలు తీసుకోలేదు. కల్లు గీత వృత్తి కూడా పరాయికరణ చెందుతున్నది. జంటనగరాలలో దానిని పూర్తిగా నిషేధించడం జరిగింది. ఉపాధి

కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించడంలో కూడా శ్రద్ధ వహించడం లేదు. ఈ విషయాలన్నింటిపైన సమగ్రమైన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, వృద్ధులైన వారు చెట్లు ఎక్కి, దిగడమనేది సామాన్యమైన విషయం కాదు. సుమారు 55 సంవత్సరాలు దాటిన తరువాత చెట్లు ఎక్కడం దిగడమనేది కష్టంతో కూడుకున్న పని. వారికి కనీసం రూ.2000లు వృద్ధాప్య పింఛను ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

చెట్లు ఎక్కి, దిగడంలో చాలామంది మృతి చెందుతున్నారు. వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. కొంతమందికి ఎక్స్‌గ్రేషియా మంజూరైనప్పటికీ ఇంతవరకూ విడుదల కాలేదు. కనీసం వారికి రూ. 5లక్షలవరకూ చెల్లించే విధంగా చూడాలి. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా వెంటనే రిలీజ్ చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ ఛైర్మన్ గారికి అందచేయడమైనది)

మ.1.00

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, నాకీ అవకాశం యిచ్చినందుకు తమరికి కృతజ్ఞతలు. ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు పద్ధతిపై రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పంచాయితీరాజ్ శాఖ తదితర అన్ని ప్రభుత్వ శాఖలలో సుమారు 5 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి ప్రభుత్వం చెల్లించే జీతం రూ.1500 లేదా రూ. 2 వేలు. ఒక్కొక్కరు సుమారుగా 15 సంవత్సరాలపైబడి ఆ శాఖలలో పనిచేస్తున్నారు. రిక్రూట్‌మెంట్ పేరుమీద ప్రభుత్వం ప్రతి శాఖ నుంచి నోటిఫికేషన్ యిచ్చి పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. కానీ వారిని రెగ్యులరైజ్ చేయడం లేదు. As they are where they are, లేకపోతే వారిని రిక్రూట్‌మెంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగంలోకి తీసుకోవడమంటే అన్ని నియమ నిబంధనలు పాటించాలి, వయో పరిమితి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి. ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్ వద్దకు తమరు ఏదైనా సమయంలో వెళ్లి చూస్తే, వైద్య, ఆరోగ్యశాఖ ఆరోగ్య కార్యకర్తల చెందిన దీక్షాశిబిరం, రెవెన్యూ శాఖకు చెందిన గ్రామ సహాయకుల దీక్షా శిబిరం, కాంట్రాక్ట్ టీచర్ల దీక్షా శిబిరం, ఈ విధంగా అరడజను దీక్షాశిబిరాలుంటాయి. వారంతా ఆ దీక్షా శిబిరాలలోనే ఉంటున్నారు. ఒక దీక్షా శిబిరంలో అయితే నెల రోజులనుంచి ఆ ఉద్యోగులంతా కూడా వారి కుటుంబాలతో ఉంటున్నారని తెలిసింది. దయచేసి వారందరినీ రెగ్యులరైజ్ చేసే విధంగా ప్రభుత్వం, క్యాబినెట్ నిర్ణయం తీసుకొని మిగిలిన పోస్టులకు రిక్రూట్‌మెంట్ చేసుకోమనండి. రెండు మూడు దశాబ్దాలపాటు కేవలం రూ. 2 వేల జీతాలతో

వారి నుంచి ప్రభుత్వం సేవలను తీసుకుని రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ పేరుమీద వారిని ఇంటికి పంపిస్తే వారికి అన్యాయం చేసినట్లవుతుంది. దయచేసి ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు పద్ధతిపై ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడానికి పరిశీలించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేశారు)

## 7. అర్జీల స్వీకరణ

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలలో దాదాపు 2,000 మంది ఉద్యోగులు పనిచేయుచున్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం వారు నిరంతరం ఉద్యమాలను కొనసాగిస్తున్నారు. సంబంధిత మంత్రులకు, అధికారులకు వినతి పత్రాలను సమర్పించినా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. వారికి 010 పద్దు కింద ప్రతి నెలా జీత భత్యాలను చెల్లించాలనేది వారి ప్రధానమైన డిమాండు. ఇటీవల కాలంలో అనేక సంస్థలకు చెందిన ఉద్యోగులకు 010 పద్దు కింద జీతభత్యాలను చెల్లించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ, గ్రంథాలయ ఉద్యోగులకు మాత్రం ఆ నిర్ణయాన్ని వర్తింపజేయలేదు. వారి జీతభత్యాలకు సంబంధించి కూడా ఆ నిర్ణయం తీసుకోవడం చాలా అవసరం. దాదాపు మూడు, నాలుగు నెలలు నుంచి వారికి జీతాలు కూడా రావడం లేదు. వారికి రెగ్యులర్‌గా జీతభత్యాలు రావాలంటే 010 పద్దు కింద వారికి జీతభత్యాలను చెల్లించాలి.

అదే విధంగా, ఉచిత వైద్య సదుపాయం కూడా గ్రంథాలయ ఉద్యోగులకి కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జనాభా ప్రాతిపదికన రాష్ట్రంలో కొత్త గ్రంథాలయాలను ఏర్పాటు చేసి, ఉన్న వాటిని అప్‌గ్రేడ్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రంథాలయాల్లో కనీస వసతులు కల్పించడానికి ప్రభుత్వం తగినన్ని నిధులను కేటాయించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం గ్రంథాలయాల సెస్‌ను ఎప్పటికప్పుడు జమ చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆ సెస్‌ను గ్రంథాలయాలకు యివ్వడం లేదు. దానివల్ల గ్రంథాలయాలకు నిధులున్నప్పటికీ కూడా కనీస వసతులు కూడా లేకుండా పోతున్నాయి. కనీస వసతులు లేకపోవడం వల్ల గ్రంథాలయాలకు వచ్చి విద్యార్థులు చదువుకోవడానికి ఇష్టపడక గ్రంథాలయాలు మూతపడే ప్రమాదముంది. అందువల్ల గ్రంథాలయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని, చాలా కాలం నుంచి పరిష్కారానికి నోచుకోని గ్రంథాలయ ఉద్యోగుల డిమాండ్లన్నింటినీ పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, అర్జీని సమర్పించుచున్నాను.

(అర్జీని అందజేశారు)

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, పూర్వం విద్యుత్ సౌధ సంస్థలో పనిచేసే ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద రీ ఎంప్లాయిమెంటు కల్పించడం జరిగింది. ఇటీవలనే విద్యుత్ సౌధను ఎ.పి. ట్రాన్స్‌కో మరియు ఎ.పి. జెన్‌కోగా విభజించిన తర్వాత, ఎ.పి. జెన్‌కోలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ పథకం కింద ఉద్యోగం అడిగిన వారందరికీ ఎంప్లాయిమెంట్ యిచ్చి, ఎ.పి. ట్రాన్స్‌కోలో 9 మందికి రిజక్ట్ చేయడం జరిగింది. మళ్లీ వారు నిర్ణీత సమయంలోనే వినతిపత్రాన్ని ఎ.పి. ట్రాన్స్‌కోకు సమర్పించడం జరిగింది. 2003 వ సంవత్సరానికి ముందే వారు మెడికల్ ఇన్‌వాలిడేషన్ పథకం కింద పదవీ విరమణ చేయడం జరిగింది. వారికి న్యాయం జరగలేదు కాబట్టి వారికి కూడా ఉద్యోగాలు యిచ్చి న్యాయం చేకూర్చ వలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, అర్జీని సమర్పించుచున్నాను.

(అర్జీని అందజేశారు)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా, నేను తమరికి ఆటోడ్రైవర్ల సమస్యకి సంబంధించిన ఒక పిటిషన్‌ను సమర్పించడం జరిగింది. ఆటోడ్రైవర్లు మరియు లారీ డ్రైవర్లు చాలా సందర్భాలలో పోలీసు మరియు రవాణా అధికారుల వేధింపులకి గురవుతున్నారనేది ఆ పిటిషన్ యొక్క సారాంశం. ఆటోడ్రైవర్‌కి డ్రైవింగ్ లైసెన్సు కావాలంటే వారి విద్యార్హతలను అడిగారు. ఆటో డ్రైవర్‌కి డ్రైవింగ్ వస్తే సరిపోతుంది, విద్యార్హతలు ఎందుకు? ఇటువంటి వేధింపులు లేకుండా, వారికి విముక్తి కలిగే విధంగా ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, అర్జీని సమర్పించుచున్నాను.

(అర్జీని అందజేశారు)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: అధ్యక్షా, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి గెస్ట్ టీచర్లు, గెస్ట్ లెక్చరర్లకు చెందిన అర్జీని సమర్పిస్తున్నాను. విద్యారంగానికి సంబంధించిన మిగిలిన అన్ని శాఖలలోనూ పనిచేస్తున్న గెస్ట్ టీచర్లకు, గెస్ట్ లెక్చరర్లకి జూనియర్ లెక్టరర్లతో సమానంగా రూ. 18 వేలు పైబడి జీతం చెల్లిస్తూ ఉంటే, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లకి కేవలం రూ. 7,500 లేదా రూ.8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. గతంలో ప్రభుత్వం హామీ యిచ్చినప్పటికీ దానిని అమలు చేయలేదు. సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు, అధ్యాపకులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ తమరి ద్వారా అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీని అందజేశారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, నాదొక విన్నపం. కరవు అంశంపై సభలో మాట్లాడదలచిన సభ్యులు, ఒక సభ్యులు మాట్లాడిన ఇస్యూని వేరొక సభ్యులు రిపీట్ చేయకుండా క్లుప్తంగా చెప్పి ఈ రోజే ఈ చర్చను పూర్తి చేసుకుంటే బాగుంటుందనేది నా సలహా. ఎందుకంటే, నేను ఈ నెల 20 వ తారీఖున న్యూఢిల్లీలో రెవెన్యూ మంత్రుల సమావేశానికి హాజరు కావలసి ఉంది. ఇంకా రెండు రోజుల సమయమే మిగిలి ఉంటుంది కాబట్టి సభ్యులు కరవు అంశంపై క్లుప్తంగా మాట్లాడినట్లయితే ఆ అంశాన్ని ఈ రోజే మనం కంప్లీట్ చేయవచ్చని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు ఈ రోజే కరవు అంశంపై చర్చను కంప్లీట్ చేస్తే బాగుంటుంది.

MR.CHAIRMAN: I was ready yesterday itself. But, you are not ready.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మంత్రిగారు 21 వ తారీఖున ఉండనని అంటున్నారు. 20, 21 వ తేదీన సభలో భూముల కేటాయింపుపై చర్చించవలసి ఉంది. 21, 22 వ తేదీన భూముల కేటాయింపుపై చర్చను పెట్టి, విద్యుత్తుపై చర్చను 20వ తారీఖుకి ప్రీపోన్ చేస్తే బాగుంటుంది.

Mr. CHAIRMAN : There is one representation, which we have considered in the meeting of the Floor Leaders about one appeal or resolution from this House on the movie 'Innocence of the Muslims'.

**8. APPEAL**

MR. CHAIRMAN:-

This House unanimously resolves to request the Government of India to ban the provocative movie 'Innocence of Muslims'. It is the trailer and other contents on the internet, social media and other websites. This House urges the Government of India to initiate immediate action, which would preserve the communal harmony and in maintenance of peace. This House also urges the Government of India to enact the appropriate Legislation to protect the social media for indulging their acts, which are likely to influence adversely the sentiments of the religion.

(సభలో హర్షధ్వానాలు)

I think all of you agreed for that. Already, the House approved unanimously.
There are ten speakers. శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ గారూ, పది నిమిషాలలో కరవు అంశంపై పాయింట్లు చెప్పండి.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మీరూ అలాగే అంటున్నారు, మంత్రిగారు కూడా బ్రీఫ్‌గా చెప్పమంటున్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా కరవు భారీగా వుంది. కరవుతోపాటు అనేక సమస్యలున్నాయి.

డా. కె.నాగేశ్వర్ : (మైకు లేకుండా) అధ్యక్షా, ఆ తీర్మానం గురించి ఏకగ్రీవంగా అయిపోయింది అని ప్రకటిస్తే కాదు, సభ్యుల నుంచి కొన్ని అభిప్రాయాలు తీసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్ : ప్రొఫెసర్‌గారూ, అగ్రీడ్ కదా సర్! Silence also amounts to agree.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, మీరు వినలేదు. నేను యిక్కడ నుంచి మాట్లాడాను. ఇంటర్‌నెట్ ఫ్రీడమ్ అనేది గ్లోబల్ ఇస్యూ. సోషల్ మీడియా పట్ల మీ కన్‌సర్న్ మాకు కూడా ఉంది.

మ.1:10

ఫ్రీడం మిస్‌యూజ్ చేస్తే, అధికారులు కూడా మిస్‌యూజ్ అవుతారు. అందువల్లనే It is a very sensitive subject. We cannot pass a blanket resolution like that Sir. యునైటెడ్ నేషన్స్‌కు సంబంధించి కూడా వ్యతిరేకత ఉంది. It a global issue. We will also share the concern and there is no dispute about it. It is a technical process. ఇంటర్‌నెట్ స్వేచ్ఛను హరించేటువంటి ఏ ప్రయత్నం మంచిది కాదు. ఇంటర్‌నెట్‌లో బాధ్యతారాహిత్యాన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలి, దాంట్లో ఎలాంటి డిస్ప్యూట్ లేదు. కాని మీరు తీర్మానం చేసి సోషల్ మీడియాను నియంత్రించాలని కేంద్రానికి పంపితే, పెద్దల సభ ఔన్నత్యం దెబ్బతింటుంది. ఇది భావ ప్రయత్నాల స్వేచ్ఛపైన దాడి.

అధికార పక్షాల సభ్యులు : మీడియాపైన కాదు.

డా. కె. నాగేశ్వర్ : దానిని ఎవరూ కాదనడం లేదు. దానిపైన మాట్లాడడం లేదు. I am running a website Sir. I know very well. నేను తెలియక మాట్లాడడం లేదు. I am a Chief Editor of the website. సోషల్ మీడియాలో నేను యాక్టీవ్ పార్టిసిపేంట్‌ను, నా ఫేస్‌బుక్ రెండు అకౌంటులో పదివేల మంది ఉన్నారు. With all knowledge I am speaking Sir. ఇంటర్‌నెట్ స్వేచ్ఛను హరించడానికి ప్రభుత్వానికి బ్లాంకెట్ అధికారాలు ఇవ్వద్దంటున్నాను. సోషల్ మీడియాలో ఉండేటువంటి తప్పుడు అంశాల్ని ఎలా చేయాలో మనం చర్చించుదాం మనము. I am not against to that. కాని ప్రభుత్వానికి తోచింది చేసేస్తామంటే అది ప్రపంచంలో ఎక్కడైనా మంచిది కాదు. Here, let me quote Pandit Jawaharlal Nehru's wording "free media with all its limitations is always better than the control media". It is a very complex subject and I want to debate on that. మీరు బ్లాంకెట్ తీర్మాణం చేసి పంపడమనేది మంచిది కాదని అంటున్నాను.

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, నాకు స్వాతంత్ర్యం లేదా? ఇండిపెండెన్స్ లేదా? మీడియాను రక్షిస్తామంటే ఎట్లా? స్వాతంత్ర్య హక్కు, మాట్లాడే హక్కు, ప్రొటెస్ట్ చేసే హక్కు రాజ్యాంగం నాకు

ఇచ్చింది. ప్రొటెస్ట్ చేస్తున్నాను, ఆ సినిమా ఇండియాలో ఆడకూడదు, ఆడితే గౌరవం తగ్గుద్దని. ఆ విధంగా ప్రభుత్వానికి అప్పీల్ చేసినాక, మీరు కేంద్ర ప్రభుత్వానికి ఆ సినిమాను ఆడకుండా బ్యాన్ చేయమని రెక్వెస్టు చేశారు.

SRI SYED ALTAF HYDER RAZVI: Chairman Sir, the only thing we are talking about the specific movie which is hurting the sentiments of the Muslim community world-wide. Now, we are not talking about the freedom of the social media in general, where people can take liberty to hurt any one. We are living in a secular country. I am on my legs. I am not yielding. What I am saying is we have adopted a simple resolution. There is no complication at all. If you want a debate on it, then it is a separate issue. That is a general thing you are talking about it. We are very specific here. We are talking about one movie, which contains the contents of the movie which are hurting the sentiments of the Muslims and in particular how can somebody hurt the feelings being in the country where our Constitution gives right to not to hurt any other religion. We are asking to ban that particular move. What is the harm in it?

Dr. K. NAGESHWAR: Sir, I have not spoken against it. Let me clarify Sir. I am a secular man. Let me make my point very clear to my colleague Sir. I respect the sentiment of everybody. In the process of preventing such things, we want a discussion on it. Kindly, do not misquote me. Kindly, refer to the subject what I have said. I have only said that the internet is a complex subject. దానిపైన సెన్సిటివిటీ ఉంది. కాషియస్‌గా ఉండాలి. సెన్సిటివిటీ ఉందిని కూడా అన్నాను. Sir, I did not oppose a resolution. I have only said, before making a blanket resolution, let be a debate on that.

SRI SYED AMINUL HASAN JAFRI : Chairman Sir, I am a Senior Journalist for the last four decades. As a Print and Electronic Journalist I know there were lot of India Laws and media organization has to observe. For example Law of contempt is there, contempt of the Judiciary, contempt of the Legislature and certain deformation Laws are also there. The Law pertains to the violation preventing the freedom of religion. So, Print and Electronic media in this country had got lot of restrictions. But, the online media, digital media and the internet and the social media have no restriction at all. So, they are also brought within the purview of the law of the land and the Constitution of India and various other laws to prevent them from causing trouble to this country. Somebody simply sits in the United States of America and uploads one movie, which caused communal violence in India. What is this Sir?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, నా అప్పీల్ ఏమిటంటే, హౌజ్ ఏదైతో ఉందో ఒక స్పెసిఫిక్ ఇష్యూ మీద, హౌజ్ అడాప్టు చేసినటువంటి, ఒక యునానిమస్ రెజల్యూషన్. ఈ ఇష్యూ ఏదైదే జరిగిందో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ముస్లింలను ప్రభావితం చేసి, వారిని హర్టు చేసింది. కాబట్టి అప్పర్ హౌజ్‌లో ఏదైతే మీరు చదివి, అడాప్ట్ చేశారో, అది మనయొక్క కనీస బాధ్యత గాని, ఫ్రీడంను హరిస్తుందనుకోవడమో లేక ఒక కొత్త ఆయుధాన్ని కేంద్రానికిస్తున్నామనో అనుకోవడం తప్పు సార్.

మనము ఏదైతే అడాప్టు చేశామో దాని మీద ఫర్‌దర్‌గా డిబేట్ చేయకుండా, కేంద్రానికి పంపద్దాం సార్. ఒకవేళ డిబేట్ ఏమైనా అవసరం ఉంటే, నెక్ట్‌టైమ్ చేద్దాం సార్. ఇప్పుడున్న దానిమీద చర్చ అనవసరం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, మీరు చదివినటువంటి రెజల్యూషన్ ఆడబుల్‌గా లేదు మాకు ఎవరికీ సర్క్యులేట్ కూడా కాలేదు. The resolution on a specific issue is not dealing with the general issue. It is not a general issue. కాని ఆడబుల్‌గా ఉండి, అందరికీ సర్క్యులేట్ అయి ఉంటే, దానిమీద ఎవరికీ అభ్యంతరం ఉండేది కాదు. Please, circulate a copy of it immediately. So, that there will not be any confusion to that effect.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఒక కమ్యూనిటీ హర్ట్ అయ్యే విధంగా ఒక మూవీ చిత్రీకరించబడింది. అది వెబ్‌సైట్‌లోనూ, ఇంటర్‌నెట్‌లోనూ రావడం వల్ల ఆ ట్రయిలర్స్ అన్నీ కూడా ప్రపంచ వ్యాప్తంగా రావడంతో, ప్రపంచంలో ఉన్నటువంటి ఒక వర్గ ప్రజానీకమంతా కూడా దీనిమీద ఆందోళన చెందడం, దీనిమీద అనేక దేశాల్లో కూడా నిలుపుదల చేయాలనేటువంటి ఆలోచన రావడం జరిగింది. అలాగే భారత దేశంలో ఉన్నటువంటి కోట్లాదిమంది ముస్లిం మైనార్టీ వర్గాల యొక్క సెంటిమెంట్‌ని హర్ట్ చేసే విధంగా ఉందని, దీనిని నిలుపుదల చేయాలనేటువంటి బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందనేటువంటి విషయాన్ని, అలాగే ఇక్కడ మన రాష్ట్రంలో కూడా చర్చకు వచ్చినప్పుడు, దీనిని ఉభయసభల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిద్దాం. ఉభయ సభల ద్వారా దీనిని ఆమోదించి పంపించినట్లయితే, మన రాష్ట్రంలో ఉన్నటువంటి మైనారిటీ వర్గాల ప్రజలయొక్క సెంటిమెంట్స్‌ని గౌరవించినవాళ్లము అవుతాం. వారు ఇప్పటికే హర్ట్ అయి ఉన్నారు.

మ.1.20.

వాళ్లను శాంతపరిచే విధానంలో, అటు శాసన సభలోగాని, శాసన మండలిలోగాని ఈ తీర్మానాన్ని ప్రభుత్వం తరపున మీరు చెప్పడం జరిగింది. నాగేశ్వరరావుగారు చెబుతున్నట్లు ఇది సోషల్ మీడియాపై చేస్తున్న తీర్మానం కాదు. ఇది ఒక సినిమాను నిషేధించేందుకు సంబంధించిన విషయం. దీనిని మనం నిషేధించడంలేదు. దీనిని నిలుపుదల చేయమనీ, ఇంటర్నెట్‌లలో, వెబ్ సైట్‌లలో ఇటువంటివి రాకూడదనీ, అలా వస్తే కొన్ని వర్గాల ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయనీ, వాటివల్ల వారు ప్రభావితమవుతున్నారని మనం కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేయడం జరిగింది. తీర్మానంలో కూడా ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నాము. దానిలోని చివరి నాలుగు వాక్యాలను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

"This House also urges the Government of India to enact appropriate legislation to prevent the social media from indulging in acts which are likely to influence adversely the sentiments of all religions."

ఇది మీడియాను అదుపులో పెట్టడానికో, మీడియానంతటినీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుప్పిట్లోకి తీసుకోవడానికో చేస్తున్న ప్రయత్నం కాదు. కేవలం ఒక ప్రత్యేకమైన సినిమాకు సంబంధించి, ఒక వర్గానికి ఇబ్బంది కలుగుతుందనీ, వాళ్ల మనోభావాలు దెబ్బతింటున్నాయి కాబట్టి, దానిని మనం అర్థం చేసుకొని, అందరం కూడా దీనిని సమన్వయంతో చేయాల్సిన అవసరం ఉంది. పైగా, ఇది మనందరం కలిసి ఉమ్మడిగా ఒక నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచనే తప్ప, దీనిని చర్చకు పెట్టి, దీని లోతుపాతులో, లేదా దీని లాభనష్టాలో బేరీజు వేసుకొని చర్చించాల్సిన అవసరంలేదనే ఉద్దేశ్యంతో తమరీ తీర్మానాన్ని సభ్యుల ముందు పెట్టారు. సభ్యులందరూ, ఫ్లోర్ లీడర్లందరూకూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిచాల్సిన అవసరంవుంది.

శ్రీ యం.వి.యస్ శర్మ: అధ్యక్షా! దీని మేజర్ డ్రా బ్యాక్ ఏమిటంటే, అసెంబ్లీ బి.ఏ.సీ.లో ఈ విషయాన్ని చర్చించారే తప్ప, కౌన్సిల్ బి.ఏ.సీ.లో ఈ విషయాన్ని చర్చించకుండా, నేరుగా ఈ తీర్మానాన్ని ఇక్కడ ప్రవేశపెట్టారు. How can you educate our Members?

ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, అసెంబ్లీలో చర్చించారు, అక్కడ తీర్మానం పెట్టారనేది వాస్తవం కాదు. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు తెలుసుకుంటే బాగుంటుంది. శాసన సభలో సభ వాయిదాపడి తిరిగి ప్రారంభమయిన తరువాత సభాపతి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు, దానిని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించారు. ఇక్కడకూడా సభ తిరిగి సమావేశమైన వెంటనే ప్రవేశపెట్టడం జరిగింది. ఇక్కడ ఏకగ్రీవంగా తీర్మానం చేయడంవల్ల బాధిత వర్గానికి మనం ఓదార్పును ఇచ్చినవారమవుతాం. భారతదేశంలో ఒక సమగ్రమైన ఆలోచనతో, భారత ప్రభుత్వానికి మనం విజ్ఞప్తి చేసినవారమవుతామని మీరు తీర్మానం పెట్టారు. కాబట్టి దానికి ఆమోదం తెలపడంలో అభ్యంతరంలేదు. ఇది చర్చించాల్సినటువంటి అంశంకాదు. కాబట్టి, దీనిని ఇంతటితో ముగించి, కరువు మీద చర్చను ప్రారంభించాలని ప్రభుత్వం తరపున మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. CHAIRMAN: What I understood from the presentation and opinion of the Members is that this is only an appeal from the House to prevent any adverse action that influence the sentiments of the people of all religions. This is agreeable to all Members. Nobody is differing on this. Whatever appeal we may make, the Government of India will examine and take necessary measures whether by way of legislation or otherwise, in conformity with the provisions of the Constitution. They will not go beyond that. Whatever we appeal, it is only to that extent. I hope you all agree with me.

Now, Item No.IV - Short discussion on drought situation in the State.

శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ ః అధ్యక్షా, మంత్రిగారు చాలా క్లుప్తంగా చెప్పమన్నారు. కానీ కరువు పరిస్థితి ఏమో చాలా విస్తృతంగా ఉంది. రాష్ట్రంలో ఈ రోజున తీవ్రమైన కరువు ఇబ్బందులతో ప్రజలందరూ అతలాకుతలమై పోతున్నారు. దుర్భరమైనటువంటి జీవితాన్ని పేద ప్రజానీకం

అనుభవిస్తున్నారు. వర్షాలు పూర్తిస్థాయిలో లేకపోవడం, నదులు ఎండిపోవడం, విద్యుత్ సరఫరా లేకపోవడం, కనీసం త్రాగడానికి కూడా త్రాగునీరు అందని ప్రదేశాలు ఈ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. ఉదాహరణకు నాగార్జునసాగర్‌లో కుడి, ఎడమ కాలువలకు 23 లక్షల ఎకరాలకు ఖమ్మం, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు చుక్కనీరు కూడా విడుదల చేయలేదు. ఆ ప్రాంతాలకు కనీసం త్రాగునీరు కూడా లేకుండా ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా వర్షాల మీద ఆధారపడి రైతాంగం విత్తులు వేసుకోవడం జరిగింది. సాగునీరు ఎలాగూ ఇవ్వలేకపోతున్నారు. కనీసం విద్యుత్ ద్వారా బోర్లనుండి నీరు తీసుకుందామన్నా విద్యుత్ సరఫరా లేకుండాపోయింది. విద్యుత్ సమస్య తీవ్రమైనది. కనీసం ఇంజనాయిల్‌తో నడుపుకుని నీళ్ళు తీసుకుందామంటే ఆ ఇంజన్‌కు పెట్టుకునే డీజల్ రేట్లను కూడా ఇటీవల కేంద్రప్రభుత్వం అధికంగా పెంచివేయడం జరిగింది. అంటే ఏ రకంగానూ వ్యవసాయం చేసుకోకుండా రైతులను తీవ్రమైన దుర్భరమైన పరిస్థితులలోకి తోసివేయడం జరుగుతోంది. సుమారు 80 లక్షల హెక్టార్లు ఉంటే, అందులో కేవలం 6.5 లక్షల హెక్టార్లు మాత్రమే సాగు చేయలేదని మంత్రిగారు ఈ రోజు ఇచ్చిన నోట్‌లో ఉంది. కానీ మాకు బయటనుండి వచ్చినటువంటి సమాచారం ప్రకారం సుమారు 10 లక్షల హెక్టార్లలో ఇప్పటివరకూ విత్తులు మొదలుపెట్టలేదు. వ్యవసాయం మొదలుపెట్టిన 70 లక్షల హెక్టార్లలో కూడా పరిస్థితి ఎలా ఉంటుందనేది దేవుని మీద భారం వేసి విత్తనాల కొరకు పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందా? రాదా? అని రైతులు బాధ పడడం జరుగుతోంది. దీనికి కారణం ఎవరనేది తరువాత చర్చిద్దాం.

ఈ రోజు మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కాస్తా ఆత్మహత్యల ప్రదేశ్‌గా మారిపోయింది. ప్రధానంగా ఈరోజు వచ్చిన తీవ్రమైన కరువుపై రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టింది? ఇది స్పష్టంగా, సూటిగా చెప్పాలి. నాలుగు రోజుల క్రితం వ్యవసాయ శాఖ ఇచ్చిన ఒక నోట్‌లో 443 మండలాలలో చుక్క నీరు లేదు, వర్షపు నీరు లేదని చెప్పడం జరిగింది. ఈ రోజు రెవెన్యూశాఖ మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో కేవలం 150 మండలాలలోనే వర్షాలు పడడం లేదు, చుక్క నీరు లేదని చెప్పడం జరిగింది. వ్యవసాయ శాఖ ఇచ్చిన 443 మండలాలు సరియైనదా? లేక రెవెన్యూ మంత్రిగారు ఇచ్చిన 150 మండలాలు సరియైనదా? అంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవడం లేదని దీనినిబట్టి స్పష్టంగా అర్థమవుతోంది. మన రాష్ట్రంలో ఇప్పుడున్న కరువు నేపథ్యంలో ఎన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు? మీరు చేపట్టినటువంటి కార్యాచరణ ప్రణాళిక ఏమిటి? సహాయ చర్యలు ఏమి చేపట్టారు? మంత్రిగారు దీనిపై స్పష్టంగా, సూటిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాదు, ఇంత తీవ్రమైన కరువు ఉంటే ఒకపక్క మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, కర్నాటక రాష్ట్రాలు రూ.876 కోట్లను ఈ ఖరీఫ్ సీజన్ కోసం కేంద్ర వ్యవసాయ శాఖనుండి తీసుకోవడం జరిగింది. అదే మన రాష్ట్రానికి ఒక్క రూపాయంటే ఒక్క రూపాయి కూడా రాలేదు. నిధుల గురించి మంత్రిగారిని అడిగితే, మీ రాష్ట్ర ప్రభుత్వం నుండి కరువుకు సంబంధించి మాకు ఎటువంటి నివేదికలు రాలేదని కేంద్ర

మంత్రి పవార్‌గారు ప్రకటించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రోజువారీ నివేదికలు పంపుతున్నామంటున్నారు. ఇది ఏమి అన్యాయం. ముఖ్యమంత్రిగారు చెప్పింది వాస్తవమా? లేకపోతే మీ కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నటువంటి యుపిఏ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి పవార్‌గారు చెప్పింది వాస్తవమా? ఆయనది తప్పా? మీది తప్పా? ఈ రాష్ట్ర ప్రభుత్వం కరువుతో అల్లల్లాడుతుంటే కనీసం కరువు నివేదిక పంపించే తీరికా, ఓపిక మీకు లేదా?

మ. 1.30

సాగు నీరు, త్రాగు నీరు, విద్యుత్తు లేక ఈ రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు. అదేవిధంగా అంటు రోగాలు, తీవ్రమైన సమస్యలు, డీజిల్ రేట్లు పెంచారు. ఇంత తీవ్రమైన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు కరవుతో అల్లల్లాడుతుంటే, మీ ముఖ్యమంత్రిగారికి ఎలా నిద్రపడుతోంది? అదేవిధంగా, ఆర్థిక శాఖా మంత్రికి, వ్యవసాయ శాఖా మంత్రికి, శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి గారికి ఎలా నిద్రపడుతోంది, మంత్రులందరూ హాయిగా ఎలా నిద్రపోగలుగుతున్నారు? మీరు అందరూ హ్యాపీగా ఎలా నవ్వగలుగుతున్నారు? మీరు హాయిగా నిద్రపోతే కదా, మరునాడు మా అందాల మంత్రులు అందరూ ట్రిమ్ముగా తయారై వచ్చి ఇక్కడ సమావేశమయ్యేది.

(సభలో సభ్యుల నవ్వులు)

అధ్యక్షా, నేను ఒకటే అడిగేది, ఈ రాష్ట్రంలోని పేద ప్రజలు, రైతులు కరవుతో అల్లాడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా? కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపరా? వారికి అంత తీరిక, ఓపిక లేదా? రోజుకు ఎంతమంది ఢిల్లీ చుట్టూ తిరిగి వస్తున్నారు? ఎన్ని సార్లు ఢిల్లీకి వెళ్ళివస్తున్నారు. లేకపోతే ఈ రాష్ట్రంలో కరవు పరిస్థితులపైన ఎప్పుడైనా మంత్రివర్గం సమావేశమయ్యి, దీనిపైన ప్రత్యేకంగా చర్చించిందా అధ్యక్షా? ఏమైనా యాక్షన్ ప్లాన్ రూపొందించారా? ఎంతసేపూ మీ పదవులు, మీ కేసులు, మీ ఫైళ్లూ, మీ జైళ్లు ఇదే గోల తప్పితే ఈ రాష్ట్ర ప్రజల గురించి ఇంక ఎవరు పట్టించుకుంటారండీ? ఎంత తీవ్రమయిన సమస్యలుంటే మాత్రం మీకు, ముఖ్యమంత్రిగారికి అంత తీరిక, ఓపిక లేకపోతే ఎలా?

అధ్యక్షా, చిట్టచివరకి, గతసంవత్సరం సుమారు 878 మండలాలలో కరవు వచ్చిందని చెపితే అందులో రూ.1816కోట్లను ఇన్‌పుట్ సబ్సిడీగా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇప్పటివరకూ అందులో రూ.932కోట్లు మాత్రమే పంపిణీ జరిగింది. దీనిని ఎవరూ రెవ్యూ చెయ్యరు, పట్టించుకోరు. ఈరాష్ట్రంలో సుమారు 52,56,000 మంది రైతులు ఉంటే, అందులో కేవలం 28 లక్షల మంది రైతులకే సహాయం అందింది. 14 లక్షల మంది రైతులకు ఖాతాలు లేవని ఎగ్గొట్టేశారు. ఖాతాలు ఉన్నా సరే,

సుమారు 10 లక్షల మంది రైతులకు అందించలేదు. గత సంవత్సరం సంభవించిన కరవుకే ఇంతవరకూ అతీ గతీ లేదు. ఇక ఈ సంవత్సరానికి సంబంధించి మీరు పట్టించుకునేటటువంటి పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ఢిల్లీ చుట్టూ అన్ని సార్లు అందరూ చక్కర్లు కొడుతున్నారు. కనీసం ఒక నివేదికను అయినా తీసుకువెళ్ళి కేంద్రంలోని శరద్‌పవార్‌గారికి ఇచ్చినట్లయితే, కొంచెం అయినా నిధులు వచ్చేవి కదా ! దీనిపైన సమీక్ష చేయవలసిన అవసరం ఉందని మేము ఫీల్ అవడం జరుగుతోంది. అంతేగాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినతరువాత 2004 నుండి 2011వ సంవత్సరం వరకూ 16 సార్లు వరదలు కానీ, అకాల వర్షాలు, తుఫానులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వానికి సాయం అందించమని నివేదికలు పంపించడం జరిగింది. దాని మొత్తం సుమారు రూ.48,353కోట్లకు నివేదికలు పంపిస్తే, మన రాష్ట్రానికి ఇచ్చింది మాత్రం కేవలం రూ.3,090కోట్లు. ఎంత సిగ్గు చేటు అధ్యక్షా ! ఇంతకంటే దారుణం ఉంటుందా? మన రాష్ట్రం నుంచి...

శ్రీ బొత్సా సత్యనారాయణ ః (మైకు లేదు) డబ్బులు లేకపోవడం వలన, ఏఏ రంగాలలో నష్టం వచ్చిందనే విషయాలు చెపితే బాగుంటుంది.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః డెఫినెట్‌గా చెపుతాను. అదే డబ్బులు వచ్చినట్లయితే విద్యుత్తును ఎంత రేటైనా పెట్టి కొనుక్కునేటటువంటి అవకాశం ఉండేది. రైతులకు డీజిల్ సబ్సిడీ ఇవ్వవచ్చు. లేకపోతే, సామాన్య ప్రజానీకానికి ఢిల్లీలో షీలా దీక్షిత్‌గారు ఇచ్చినట్లుగా మీరు డబ్బులు ఉండాలేగానీ గ్యాసు బండలకు సబ్సిడీ ఇవ్వవచ్చు. డబ్బులు ఉంటే అనేకమైన కార్యక్రమాలు చేపట్టవచ్చు. కేవలం డబ్బులు లేక ఇన్ని తిప్పలు వస్తున్నాయి. అసలు ఆ డబ్బులు ఏమయినాయని తెల్లారి లేచిన దగ్గర నుండి బొత్సా సత్యనారాయణగారు గానీ, ఆనం రామనారాయణ రెడ్డి గారు గానీ పోరాడుతున్నది. ఆ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్ళిపోయినాయి. దోచేసిన వారు ఒకరు, సమాధానాలు మేము చెప్పుకోవలసి వస్తోందని ఈ రోజుకీ వారు ఎంతో బాధపడుతున్నారు. అనుభవించేది ఒకరు, జైళ్ళకు మేము వెళ్ళాలా! అని బాధపడుతున్నారు. మన రాష్ట్రంలో కరవు సమస్యల మీద, విద్యుత్తు సమస్యల మీద ఏ నాడూ చర్చించని వారు కూడా ఒక మంత్రిగారి మీద ఛార్జి షీటు ఫైలు అయితే మాత్రం ఆఘమేఘాల మీద 24 మంది మంత్రులు ముఖ్యమంత్రిగారితో గంటలతరబడి చర్చించారు. అంటే, ఒక మంత్రి విలువ ఈ రాష్ట్రంలోని 8 కోట్ల మంది ప్రజానీకం చేయలేదాండీ! ఆ ప్రజల గురించి ప్రభుత్వం పట్టించుకోదా? వారి గురించి మీ ప్రభుత్వం ఆలోచించదా అని అడుగుతున్నాను. అయినా, అధ్యక్షా! కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అంటే, యు.పి.ఏ అధికారంలో కాంగ్రెస్ పార్టీ నడుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మీకు కూడా డబ్బులు ఇవ్వకపోతే ఎలా? ఆ మాత్రం కేంద్రం నుండి డబ్బులు తెచ్చుకోకపోతే ఎలాగండి? ఈ రాష్ట్రం నుండి 31 మంది ఎంపీలు ఉన్నారు. సారీ! ఆ రెండు కూడా కలపాలి. మీ జగన్ కాంగ్రెస్సా, జైలు కాంగ్రెస్సా. వారు కూడా త్వరలో మీలో కలిసిపోతున్నారు కాబట్టి మొత్తం 33 మంది ఎం.పీలు ఉన్నారు.

(అంతరాయం)

ఇంకా మాట్లాడితే ఇకొక ఇద్దరిని కూడా కలిపేస్తాము. టి.ఆర్.ఎస్. కూడా కలుస్తోంది. ఇంతమంది ఎంపీలు ఈ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీకి అందజేయడం జరిగింది. మన కాంగ్రెస్ పార్టీ ఎంపీల బలం మీదే కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. మనం కేంద్రాన్ని రూ.48,000 కోట్లు అడిగితే, ముష్టి విదిల్చినట్లుగా రూ.3,000 కోట్లు విదిలిస్తారా! ఇంతకంటే అన్యాయం ఏమైనా ఉందా! మన ఎం.పీలు ఏం చేస్తున్నారండీ? ఇంకా గట్టిగా, సూటిగా ప్రజలందరూ ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఆ ప్రశ్నలన్నీ నేను సంధిస్తే అందరూ బయ్యిమని లేచి వస్తారు.

(ఈ నేపథ్యంలో సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, వై. శివరామి రెడ్డి గారు తమ స్థానాలలో లేచి నిలబడ్డారు.)

కూర్చోండి రాజు గారు నేను ఏమీ అనలేదు. కేవలం ఎం.పీ,లు ఏం చేస్తున్నారు అన్నాను. అంతే.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ఇదే పరిస్థితులు మీ ప్రభుత్వ హయాములో ఉంటే, ఈ రాష్ట్రానికి ఎంత తెచ్చేవారో చెప్పండి.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : చాలా తెచ్చాము, చాలా చేశాము, మీరు దానికి సిద్ధమంటే చర్చ సెపరేటుగా పెట్టుకుందాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ఒకసారి ఆ రికార్డులన్నీ చూడండి.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : 1998 నుండి 2004 సంవత్సరం వరకూ ఇంతకంటే దారుణమైన కరవు వచ్చింది.

శ్రీ వై. శివరామి రెడ్డి : ఉపాధి హామీ పథకాలు, వాటిని ఏం చేశారో...

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా నదులు ఎండిపోయి, వర్షాలు కురవలేదు. దేశమంతా కరవు వచ్చింది. ప్రజలు అల్లల్లాడిపోతున్నా, 7 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్తును ఇచ్చినటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. అంతేకాదు, అధ్యక్షా, సాగునీరు కూడా ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా ఆ

రోజున చంద్రబాబు నాయుడు గారు ఇవ్వడం జరిగింది. అందుకనే ఈ రోజున రాష్ట్ర ప్రజలందరూ తిరిగి వారిని కోరడం జరుగుతోంది.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : శివరామిరెడ్డిగారు గుండెలమీద చెయ్యి వేసుకుని ఒకసారి వెనక్కి వెళ్ళి చూడండి. 1998 నుండి 2004 వరకు 7 గంటల పాటు కరంటు వచ్చిందా! లేదా అనే విషయాన్ని గ్రామాలలోకి వెళ్ళి అడుగుదాం రండి. సాగునీరును చంద్రబాబు నాయుడు గారు అందించారా! లేదా ! అంతకంటే తక్కువ కరవు ఉన్నప్పుడు మీరు...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నా అప్పీల్ ఏమిటంటే, గతంలో మీరు ఏం చేశారు, మేము ఏమి చేశాము అనే విషయాలను మనం తరువాత మాట్లాడుకుందాం. కానీ ప్రస్తుతం ఉన్నటువంటి కరవుకు సంబంధించి మీరు సూచనలు ఇవ్వండి. వాటిని మేము తీసుకుంటాము ప్లీజ్.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మేము ఇచ్చేవి సూచనలే. కేంద్రప్రభుత్వం నుండి డబ్బులు తీసుకురమ్మని, మిమ్మల్ని స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. మంత్రిగారు శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి చాలా యాక్టివుగా, డైనమికుగా ఉండేవారు. మేము ఆయనను ఎప్పటి నుండో చూస్తున్నాము. ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఒంటికాలి మీద దూకుడుగా వెళ్ళేవారు. మొన్నటి వరకూ కూడా అలాగే ఉన్నారు. కానీ, ఈ మధ్యన ఎందుకో కొంచెం డల్ అయ్యారు. అందుకనే మిమ్మల్ని కొంచెం సపోర్టు చేస్తున్నాను. మిమ్మల్ని రెచ్చగొడుతున్నాము. మీరు వెళ్ళి కనీసం పౌరుషం వచ్చితెలుగు వారి యొక్క ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని గుర్తు తెచ్చుకుని మా మీద ఆధారపడి ఈ ఢిల్లీ ప్రభుత్వం నడుస్తోంది, మాకు ఎందుకు నిధులు ఇవ్వరని కేంద్రాన్ని అడగాలి. ఇది పెద్ద సూచన. ఇంతకన్నా ఎక్కువ నిధులు తేవాలి. ఎందుకంటే, ఇక్కడ ఉన్న నిధులు మాయమయిపోయినాయి. అవి ఎలా మాయమయిపోయాయి అనేది ఆనం వారిని, బొత్సా వారిని అడిగితే చాలా క్లియరుగా, స్పష్టంగా చెపుతారు.

అధ్యక్షా! మన రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు మొత్తానికి 932 టి.ఎం.సి.ల కెపాసిటీ ఉంది. ఇప్పటికి కొన్ని జలాశయాలలో సుమారు 478 టి.ఎం.సి.ల కెపాసిటీ లోటు కనిపిస్తోంది. ఇలా ఎందుకు జరుగుతోంది? ఎం జరుగుతోంది? దీనిని ఎలా ఎదుర్కోవాలంటే ప్రాజెక్టుల వద్దకు రావాలి. ప్రాజెక్టుల మీద ఇప్పటికీ సుమారు రూ.87,000 కోట్లు ఖర్చు పెట్టారు. అవి పూర్తి చేసినట్లయితే మా పులిచింతల ప్రాజెక్టుకు నీరు వస్తుంది. ప్రస్తుతం దాని నిలువెల్లా చింతలే ఉన్నాయి. దానిని ఇప్పటివరకూ పూర్తి చేయలేదు. దానిని కనుక పూర్తి చేస్తే మాకు 40 టి.ఎం.సి.ల నీరు నిలబడి మాకు కృష్ణాడెల్టా కాపాడబడేది. అదేవిధంగా, పోలవరం చూసినట్లయితే దానికి ఎంతసేపూ టెండర్ల వద్దనే ఆగిపోతోందని, ఆ ప్రాజెక్టుకు సంబంధించి అడ్డగోలుగా ఎస్టిమేషన్లు పెంచుకుంటూ వెళ్ళడం వలనే కేంద్రప్రభుత్వం అనుమతి ఇవ్వడం

లేదని కేంద్ర మంత్రి బన్సాల్ గారు కూడా చెప్పడం జరిగింది. ఆ పర్సంటేజులు అనీన పెంచుకుంటూ వెళ్ళే బదులు మీరు పోలవరం ప్రాజెక్టును కట్టినట్లయితే, ఆ నీళ్ళను తీసుకువచ్చి కృష్ణా డెల్టాకు వాడే వాళ్ళము. మిగిలినవి శ్రీశైలం డ్యాంలోకి, సాగర్ నీటిని తీసుకువెళ్ళి తెలంగాణాకు, రాయలసీమకు ఇచ్చినట్లయితే మొత్తం మన రాష్ట్రం అంతా సశ్యశ్యామలం అవుతుంది కద అధ్యక్ష. అప్పుడు ఎటువంటి కరవు పరిస్థితులు వచ్చినా మనం ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈ రోజున కృష్ణా డెల్టాలో సుమారు 13 లక్షల హెక్టార్లు ఉంటే, అందులో సుమారు 7 లక్షల హెక్టార్లలోనే రైతులు నాట్లు వేశారు. అవి కూడా ఎండిపోయి, దారుణమైన పరిస్థితి ఉంటోంది. ఆల్‌రెడీ రబీకి డెల్లా మొడరైనేజేషన్ పేరుతో క్రాప్ హాలిడేని ప్రకటించారు. ఈ రోజు ఖరీఫ్ హాలిడేని రాష్ట్రం మొత్తం ప్రకటించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఆల్‌రెడీ ప్రజలే స్వచ్ఛందంగా క్రాప్ హాలిడేని ప్రకటించుకుంటున్నారు. ఇన్ని హాలిడేల నడుమ ప్రజలను వదిలేస్తే, కాంగ్రెస్‌కి హాలిడేను ఈ రాష్ట్ర ప్రజలు ప్రకటిస్తారని హెచ్చరిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి పర్మనెంటు హాలిడేని ఈ రాష్ట్ర ప్రజలు సూచిస్తారని చెప్పడం జరుగుతోంది. అధ్యక్షా ! మొత్తం ఈ రోజున సాగర్‌లో 510 అడుగులకు, శ్రీశైలంలో 834 అడుగులకు నీటిమట్టం ఆగిపోయిందని చెబుతున్నారు. మీరన్నా నచ్చచెప్పండి. డెల్టా ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువగా పంటలు సాగునీరు మీదే సాగు అవుతోంది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారు 31 లక్షల బోరుల్లో దాదాపుగా 70 శాతం తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి. శ్రీశైలంలో ఒక టి.ఎం.సి. నీటిని వదిలితే, అక్కడ సుమారుగా 300 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అదే మీరు నాగార్జున సాగరును చూసినట్లయితే, అక్కడ 200 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

*మ.1.40*

శ్రీశైలంలో ఒక టి.ఎం.సి నీరు వదిలితే, ఇక్కడ 300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అదే నీరు సాగర్‌కు వస్తే అక్కడ 200 మెగావాట్లు ఉత్పత్తి అవుతుంది. ప్రకాశం బ్యారేజ్‌కు వస్తే 12 అడుగులు మెయిన్‌టెయిన్ అవుతే 1500 మెగావాట్లు ఉత్పత్తి అవుతుంది. ఈ మొత్తం కరెంటును తీసుకొని తెలంగాణా ప్రాంతంలోని రైతాంగానికి అందిస్తే వాళ్ళ బోరులు పనిచేస్తాయి, పంటలు పండుతాయి, రైతు కూలీలు రైతులు బాగుపడతారని స్పష్టంగా తెలియజేస్తున్నాను. అసలు మీ కాంగ్రెసు పార్టీకి ఒక వైఖరి ఉందా? జల విధానం ఉందా? ఈ రాష్ట్ర ప్రజలకు ఏ రకంగా, ఎప్పుడెప్పుడు నీళ్ళను అందించాలి, విద్యుత్‌ను ఏ రకంగా ఉత్పత్తి చేయాలనే ఆలోచన ఉందా? కనీసం జాతీయ ప్రాజెక్టులు ప్రాణహిత, చేవెళ్ళ, పోలవరం ప్రాజెక్టులను కూడా తీసుకురాలేకపోయారు. ఉత్తర ప్రదేశ్‌కు రెండు ప్రాజెక్టులను ఇవ్వడం జరిగింది. మనకంటే వెనకబడిన గుజరాత్‌లో ఆరు సంవత్సరాల క్రితం కేవలం 11,900 మెగావాట్లు మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యం ఉంది, ఈ ఆరు సంవత్సరాలలో 23,000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కి సామర్ధ్యం పెంచుకొని 2000 మెగావాట్ల విద్యుత్‌ను బయటకు అమ్ముకుంటున్నారు. మీరు

తొమ్మిది సంవత్సరాలనుంచి అధికారంలో ఉన్నప్పుడు మీరు ఎందుకు ఉత్పత్తిని పెంచుకోలేక పోయారు? అదనపు విద్యుత్‌ను ఎందుకు ఇవ్వకపోయారు. మీరు విద్యుత్‌ను ఇవ్వకపోవడం వల్లనే ఈ రోజు రాష్ట్ర ప్రజలు, రైతాంగం కరువు తో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఆ రకంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచకపోగా, మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు డీజిల్ రేట్లను పెంచారు, డీజిల్ రేట్లు పెరిగినపుడు, సామాన్య ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి, బస్సు చార్జీలు పెరుగుతాయి, రైలు చార్జీలు పెరుగుతాయి. ఇంత తీవ్రమైన సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలన్నిటికీ పరిష్కారం చూపడం లేదు. గతంలో ఇంతకంటే తీవ్రమైన కరువు వచ్చినపుడు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం మెయింటేన్ చేసింది. మీకు చేతకాకపోతే చెప్పండి. సాగునీరు ఎలా ఇవ్వాలో మీకు చెప్పండని చంద్రబాబునాయుడి గారిని మేము రిక్వెస్టు చేస్తాము, మీకు ప్రైవేటు క్లాసు పెడతారు, ట్యూషను పెడతారు. మీరు ఎక్కడకు రమ్మన్నా వస్తారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎక్కడకు రమ్మన్నా వస్తారు. మీ గాంధీ భవన్‌కు రమ్మన్నా వచ్చి తీరుతారు. రాష్ట్ర ప్రజల కోసం ఏమైనా చేయడానికి మా తెలుగుదేశం పార్టీ సిద్దంగా ఉందని చెపుతున్నాను. ఆ రోజున శ్రీశైలంలో నీరు 790 అడుగులు ఉన్నప్పటికీ కూడా నీటిని ఇవ్వడం జరిగింది. అదే వాటర్ మేనేజ్‌మెంట్, పవర్ మేనేజ్‌మెంట్. (అధికార పార్టీని ఉద్దేశించి) ఇవన్నీ కూడా అధికారులతో కో-ఆర్డినేట్ చేసుకోవాలి. మనం పొద్దున్నే లేచి ఏమి చేస్తున్నాము. ఆజాద్‌గారితో మాట్లాడుతున్నాము, రవి గారితో మాట్లాడుతున్నాము. నా పదవి ఉందా పోయిందా అని అడుగుతున్నాము. ఇంత దారుణమైన పరిస్థితి ఉంటే ఈ రాష్ట్ర ప్రజలను ఎవరు పట్టించుకుంటారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ సమస్యల పరిష్కారం కోసం ఒక నాయకుడి కోసం, ఒక సమర్ధవంతమైన లీడర్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న నీతి నిజాయితీ కలిగిన ఏకైక నాయకుడు మా చంద్రబాబునాయుడు గారు. అందుకనే ఆయన ప్రజల దగ్గరకు వెళ్ళి సమస్యలకు మీరు భయపడ వద్దు, ఆత్మహత్యలు చేసుకోవద్దు అని రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వడానికి పాదయాత్రను మొదలు పెట్టడం జరుగుతుంది. మా పాదయాత్ర మీకు అంతిమ యాత్ర అవుతుంది. చంద్రబాబునాయుడు గారి పాదయాత్ర మీకు అంతిమ యాత్ర అవుతుందని మీరు గుర్తుంచుకోవాలి. ఇప్పటికైనా నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెసు ప్రభుత్వం కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంతమంది ఎం.పిలు ఉన్నారు, వారు మనకు కరువు సహాయం తీసుకురాలేరా? జాతీయ ప్రాజెక్టులు తేవడం లేదు, సాగునీరు తీసుకురావడం లేదు. కర్ణాటకలో ఆల్మట్టి ఎండిపోయినపుడు, ఆ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్టు చేసి, ప్రధాన మంత్రిగారితో చెప్పి, కరువు సాయం తెచ్చుకున్నారు. అలాంటి ప్రయత్నాలైనా చేయలేరా? విద్యుత్ తీసుకురాలేరు, గ్యాస్‌ను తీసుకురాలేదు. అదే విధంగా మెడికల్‌సీట్లు తీసుకురాలేదు, చివరికి కేబినెట్ మంత్రులనైనా తెచ్చుకోండయ్యా అంటే అదికూడా ఈ మంత్రులు చేయలేక పోతున్నారు. నేను చివరిగా చెప్పేది ఒకటే శ్రీ శ్రీ గారు చెప్పినట్లు – *'పతితులారా, భ్రష్టులారా, బాధాసర్పదృష్టులార ఏడవకండేడవకండి, వస్తున్నాయి, వస్తున్నాయి చంద్రబాబు రథచక్రాలు వస్తున్నాయి, చంద్రబాబు రథచక్ర ప్రళయఘోష భూ మార్గం పట్టిస్తాము. భూకంపం*

*పుట్టిస్తాము, ఈ దుష్ట కాంగ్రెసు పరిపాలనను అంతమొందిస్తామని'* చెప్పి తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా! ఈ రోజు కరువు మీద చర్చ జరుగుతూoదంటే, రాష్ట్ర ప్రజలందరూ, సభలో ఉన్నటువంటి సభ్యులు ప్రజల సమస్యలను ఏ విధంగా ప్రస్తావిస్తారు, ప్రభుత్వం దీనికి ఎలా స్పందిస్తుంది. నిజమైనటువంటి కరువు పీడిత ప్రాంతాలను ఏ విధంగా ప్రభుత్వం ఆదుకోగలుగుతుంది అనే విషయంలో ప్రజలలో ఆసక్తి ఉన్నటువంటి సందర్భంలో, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల యొక్క కరువును అధిగమించడానికి ఏ విధమైన ఆలోచన ఇస్తారేమోనని చాలా సేపు చూడటం జరిగింది. కానీ గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడిన తీరు, విధానం చూస్తూ ఉంటే, వారు సూచనలు, సలహాలకన్నా ఎక్కువ సమయం తమ రాజకీయ ప్రాబల్యం, తమ రాజకీయ ప్రయోజనాలు, తమ నాయకుల యొక్క పొగడ్తలకే పరిమితం చేసుకున్నారు తప్ప, ప్రధాన ప్రతిపక్షం వారు ఈ రాష్ట్ర పరిస్థితులను గురించి కనీసం ఒక్క మాట కూడా ఎక్కడైనా ప్రస్తావించారా అంటే, వారికిచ్చిన సమయం వృధా అయిందే తప్ప ఈ రాష్ట్ర ప్రజల అవసరాలు కానీ, వారి సమస్యలు కానీ పరిష్కరించే దిశలో ఏ మాత్రం కూడా వారి చర్చ సాగలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. రాజకీయాలకు అతీతంగా ఉన్న నేటి కరువు పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు ఆధిగమించే విధంగా సభలో చర్చ జరిగితే బాగుంటుంది. పరిస్థితులను అధిగమించడానికి అవసరమైన మంచి సూచనలు చేసి, సభ ద్వారా మా యొక్క కార్యక్రమాలను ప్రజల ముందు పెట్టడానికి సహకరిస్తే బాగుంటుంది. కానీ ఈ రోజు జరిగిన చర్చలో ఏ మాత్రం కూడా కరువు పరిస్థితిని గురించి మాట్లాడకుండా, తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాట్లాడటం చాలా బాధాకరం. ఇది రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం కూడా ఉపయుక్తం కాదు. చివరలో శ్రీ శ్రీ గారి కొటేషన్‌లో చంద్రబాబు నాయుడు గారి రథచక్రాలు అన్నారు. అసలు శ్రీ శ్రీ గారు కవిత్వం రాసినపుడు చంద్రబాబు గారు ఏ పరిస్థితులలో ఉన్నారో. మనం ఏదైనా ఒక కొటేషన్ చెపితే సభకు, ప్రజలకు ఉపయుక్తంగా ఉండాలే తప్ప, అంత పెద్ద కవులు, అనుభవజ్ఞులు తమ కొటేషన్లు సమాజానికి ఉపయోగపడడానికి వాడితే, దానిలో మన సొంత కవిత్వాలను వాడడం, వారి పేర్లను (చంద్రబాబునాయుడుగారి) కోట్ చేయడం సభ్యత కాదు, మంచిది కాదు, దయచేసి మీరు కూడా రికార్డుల నుంచి తొలగిస్తే సభకు గౌరవంగా ఉంటుందని చెప్పి తమకు తెలియజేస్తున్నాను.

1.50pm

శ్రీ బి. చెంగ్రాయుడు : అధ్యక్షా, వ్యవసాయ రంగానికి కులం, మతం, రాష్ట్రం, పార్టీ అనే భేదాలు ఉండవని భావించే వాళ్లలో నేను మొదటి వ్యక్తిని. వ్యవసాయ రంగం బాధ పడుతుంటే , ఆ బాధల నుంచి బయట పడేయడానికి ఈ హౌస్ నుంచి ఏదైనా ఒక మెస్సేజ్ వస్తుందని మంత్రిగారు ఆశ పడినట్లుగా నేను కూడా ఆశ పడ్డాను.

మిస్టర్ ఛైర్మన్‌ః వాళ్లు చెప్పారు. ఈ దండకాలు వద్దు, ఈ క్యాసెట్లు వద్దు . సొంతంగా చేసుకోమని నేను కూడా చెప్పాను. చివరికి వచ్చేసరికి ఎవరి క్యాసెట్ వారిది, ఎవరి దండకం వారిది.

శ్రీ బి. చెంగ్రాయుడుః భారత దేశంలో ఉన్నటువంటి మేజర్ రాష్ట్రాలలో వ్యవసాయం చేస్తున్న రాష్ట్రాలు 13 ఉన్నాయి. ఈ 13 రాష్ట్రాలలో కరవు పరిస్థితి గురించి సర్వే వింగ్స్ రెండు, మూడు రకాలుగా సర్వే చేస్తే అందులో మొదటిది – National Agricultural Drought Assessment Monitoring System, రెండోది –National Remote Sensing Agency కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ధిష్టమైన రిపోర్టులు పంపించిన విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. అందులో ముఖ్యమైన విషయాలను మూడు రకాలుగా విభజించుకుంటూ పోతే, ఈ వ్యవసాయానికి కావలసిన వసతులను రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడున్న పరిస్థితుల దృష్ట్యా ఆరు విభాగాలుగా విభజించి వాటిని ఏవిధంగా మానీటర్ చేస్తామనే దానిపై మనకు సబ్మిట్ చేసిన పేపర్లో వాళ్లు ప్రజెంట్ చేసిన విషయాన్ని చూశాను, గౌర సభ్యులందరూ కూడా చూసే ఉంటారు. కానీ ఇక్కడ వున్న వాతావరణం అంతా మన చుట్టు ప్రక్కల వున్న రాష్ట్రాలను బట్టి ఉంటుంది, ముఖ్యంగా కర్ణాటకైతేనేమి, మహారాష్ట్ర అయితేనేమీ, ఈ రాష్ట్రాలలో వర్షం తక్కువ ఉన్నటువంటి పరిస్థితి వుంది. నైరుతి రుతుపవనాల వల్ల మనకు రావలసిన వర్షం చివరిలో రావడం, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల మొదట్లోనే వర్షాలు పడిన మాట వాస్తవం. ఎక్కడో మహారాష్ట్రలో/కర్ణాటకలో వర్షం పడితే ఆల్మట్టి డ్యాం నిండి, నారాయణపూర్ డ్యాము నిండి, అక్కడ నుంచి జూరాలకు వచ్చి, తుంగభద్ర నుండి ఒక ఛానల్ ద్వారా, శ్రీశైలం వచ్చి, తర్వాత నాగార్జునసాగర్‌కు వచ్చి, కృష్ణా బేసిన్‌లో పంటలు పండించుకునేందుకు అవకాశం కల్పిస్తూ, అదే విధంగా హైడల్ పవర్ జనరేషన్‌కు అవకాశం కలుగుతున్న విషయం మనకు కనబడుతోంది. రెండో భాగమైన గోదావరి బేసిన్‌లో అన్ని ఆనకట్టలు నిండిన పరిస్థితి వుంది. అక్కడ ఫుల్, ఇక్కడ నిల్. గోదావరి బేసిన్ క్రింద డెల్టా ప్రాంతంలో పంటలు పండించుకునే పరిస్థితి వుంది. పెన్నా డెల్టాలో నీరందని పరిస్థితి వుంటే, మిగిలిన రిజర్వాయర్లలో నీళ్లు లేని పరిస్థితి నెలకొంది. దీనంతటికీ కారణం – వర్షం రాక, కరవు పోక . రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల మీద మనం ఒకసారి గట్టిగా మాట్లాడుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో రాజేంద్రప్రసాద్ గారిలా కోట్ చేసుకుంటూ పోతే ... హౌస్‌లో వ్యవసాయ రంగం మీద చర్చ పెట్టి, వ్యవసాయ రంగం మీద మాట్లాడకుండా మిగతా విషయాల మీద ఉదయం 8గంటల నుంచి మరుసరి రోజు తెల్లవారు జామున మూడు గంటల వరకు మాట్లాడిన ఘనత వారికే దక్కింది. వ్యవసాయ రంగం గురించి మాట్లాడలేదు. కరవు గురించి ఎటువంటి కాలయాపన చేయకుండా, ఏదైనా వుంటే చెప్పండి సరిజేసుకుంటామని ముందుగా రఘువీరారెడ్డిగారు చెప్పిన దాని మీద కొన్ని సూచనలు చేసి, ప్రభుత్వం కొన్ని పనులు చేసేలా నేను ప్రయత్నం చేస్తున్నాను.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం కొన్ని నార్మ్స్ ఫిక్స్ చేసింది. కరవుకు సంబంధించి మన రాష్ట్రంలోని జిల్లాలను కొన్ని కేటగిరీలుగా విభజించారు. నార్మల్ కేటగిరీ క్రింద పది జిల్లాలు, వాచ్ కేటగిరీ క్రింద ఐదు జిల్లాలు, అలర్ట్ కేటగిరీ క్రింద ఏడు జిల్లాలున్నాయి. ఏడు జిల్లాల నుంచి మెదక్ తప్పుకుంది. నెల్లూరు కూడా తప్పుకుంది. రాయలసీమలోని అనంతపూర్, కడప, కర్నూలు, అలాగే పొరుగున వున్న ప్రకాశం జిల్లా అలర్ట్ కేటగిరీలో వుంది. వీటికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పని చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. ఈ కరవును కూడా కొన్ని రకాలుగా విభజించుకుంటూ పోతే .. పంటలు పండించడానికి అవసరమైన వసతులు ఏఏ జిల్లాలలో వున్నాయి, వాటిని ఏవిధంగా ప్రొటెక్ట్ చేసుకోవాలనే విషయం ఆలోచించాలి. కృష్ణా బేసిన్‌లో 13లక్షల ఎకరాలు పంటకు రెడీగా వుంటే ఏడు లక్షల ఎకరాలు సాగులోకి రాలేదని రాజేంద్రప్రసాద్ గారు చెప్పారు. ముందుగానే ప్రభుత్వం రైతులను అలర్ట్ చేసింది. కృష్ణా డెల్టాకు నీరు వదలే ఆలోచన లేనందు వల్ల మీరు నారుమళ్లు వేసుకోవద్దని ప్రభుత్వం ముందుగానే హెచ్చరించింది. అయినా రైతులు ఆశావాదులు కాబట్టి ఎక్కడో ఒకచోట వర్షం పడదా, కర్ణాటకలో, మహారాష్ట్రలో వర్షం పడదా, ఆల్మట్టి నిండదా, నారాయణపూర్‌కు నీరు రాకుండా పోతుందా, ఆ తర్వాత జూరాలకు, శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు నీరు రాకుండా పోతుందా అని రైతులు ఆశపడి నారుమళ్లు పెట్టుకున్నారు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు, మూడుసార్లు నారుమళ్లు పోసి రైతులు నాశనమైన పరిస్థితులున్నాయి. ప్రభుత్వం ఆవిధంగా నష్టపోయి దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి. రైతులు చెమటోడ్చి, కష్టపడి పంటలు పండిస్తేనే మనకు బువ్వ ఉంటుంది. వాళ్లు ఆశతో, అత్యాశతో నారుమళ్లు వేసుకున్నారు. కానీ ఆవిధంగా నష్టపోయిన వాళ్లను ఏదో ఒక విధంగా ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

వర్షాలు లేనందున గ్రౌండ్ వాటర్ లెవెల్ పడిపోతోంది. తాగునీటి సమస్య ఎదురవుతోంది. తాగునీటికి సంబంధించి ఏవిధంగా డబ్బులు ఇస్తున్నారంటే, transportation of water కు మాత్రమే ఇస్తున్నారు. జిల్లా కలెక్టర్ల దగ్గర దాదాపు రూ.43కోట్లు వున్నాయని అంటున్నారు, that is only meant for transportation of water. Deepening కు ూడా పర్మిషన్ ఇవ్వడం లేదు ప్రభుత్వం . దయ ఉంచి డీపెనింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను. Extension of pipeline కు కూడా పర్మిషన్ ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ల దగ్గర రూ.2కోట్లు లేదా రూ.3కోట్లు పెట్టాలి. బొత్సా సత్యనారాయణ గారు పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా ఉన్నపుడు ఒక్కొక్క జిల్లాకు రూ. 4 కోట్ల నుండి రూ.8కోట్ల వరకు పెట్టారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఇప్పుడు ఒక్క రూపాయి కూడా లేదు. మంచినీటి సమస్యను పరిష్కారం చేయడానికి జిల్లా కలెక్టర్ల దగ్గర నిధులు పెట్టవలసిందిగా కోరుతున్నాను.

ఫాడర్‌కు సంబంధించి గత సంవత్సరం ఇచ్చిన నిధులను ఖర్చు పెట్టుకోలేని పరిస్థితి వుంది. ఆనాడున్న పరిస్థితులు, ఈనాడున్న పరిస్థితులను బేరీజు వేసుకుని ఎక్కడెక్కడ అవసరముందో అక్కడ తీసుకురాగలిగితే కనీసం ఈ మూగ జీవాలకైనా ఫాడర్‌ను అందించగలిగిన వాళ్లమవుతాం .

యస్ఆర్ఇజియస్ క్రింద ఫాడర్ డెవలప్ చేసే సిస్టం ఎవాల్వ్ చేశారు. అది ఎక్సలెంట్‌గా పని చేస్తున్న విషయాన్ని మేము గుర్తించాం . పశువులను పెంచుకుంటున్న రైతులకు ఒక ఎకరంలో ఫాడర్ వేసుకోవడానికి రూ.40వేల సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినందు వల్ల రైతులు సొంతంగా ఈ ఫాడర్‌ను పెంచుకుంటున్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఫాడర్ డెవలప్‌మెంటు ఎక్కడా జరగలేదు. స్టోరేజ్ ఆఫ్ ఫాడర్ జరగడం లేదు. ఆర్టిఫీషియల్ ఫాడర్‌ను క్రియేట్ చేస్తున్న సెంటర్స్ డిఫంక్ట్ అయ్యాయి. వాటిని కూడా పునరుద్ధరించ వలసిన అవసరం వుంది.

ఈరోజు మనకు బువ్వ లేకపోతే ఏదో ఒక రూపేణా తిండి తింటాం . ఈ మధ్యన ఒక సంఘటన చూశాం. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఒక యండిఓ గారు – ఒక లారీ నిండ పశువులను స్లాటర్ హౌస్‌కు తీసుకు వెళుతున్న విషయాన్ని గమనించి, ఆమే స్వయంగా ఆ లారీని ఆపి ఆ పశువులను విడిపించిన సంఘటన చూసి చలించిపోయాం . ఆ విధంగా పశువులు స్లాటర్ హౌస్‌లకు వెళ్లకుండా వుండడానికి ఫాడర్ సెంటర్స్‌ను డెవలప్ చేయవలసిన అగత్యం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

2.00pm

అధ్యక్షా, ఇక్కడ నేను నా గురించి పార్టీ గురించి ప్రభుత్వం గురించి, నాయకుడి గురించి గానీ భట్రాజు పొగడ్తలు చెప్పడం లేదు. సబ్జెక్ట్‌పై మాట్లాడుతున్నాను. నేను వాస్తవాలు చెబుతున్నాను. మొదట ప్రతిపక్షం వారు ఒక్క నివేదిక కూడా ప్రభుత్వం ఇవ్వలేదన్నారు, తరువాత 16 నివేదికలు ఇచ్చింది మీ ప్రభుత్వమే అని అన్నారు. రెండు విషయాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా విన్‌స్టన్ చర్చిల్ అన్న మాటాలు గుర్తొస్తున్నాయి. " If I have to answer all the criticisms leveled against me, I have to close down all my offices and open another office." ఇక్కడ మనం పార్టీకి సంబంధించి మాట్లాడుకోవడం లేదు. వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమైన అంశంపై మాట్లాడుతున్నాము. ఏ విధంగా రైతులకు చేయూతనివ్వాలి, బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయనివారికి ఏ విధంగా సహాయం చేయాలి అనేటటువంటి విషయాలు మాట్లాడుకుంటున్నాము. ప్రభుత్వం కేటాయించిన ప్రతిపైసా రైతులకు అందే విధంగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నందుకు అభినందిస్తూ, ఈ విషయమై మరింత కృషి చేయవలసిన అవసరం ఉందని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ః సార్, మంత్రిగారు ఇచ్చిన వివరణకు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. మా ప్రాంతంలో వర్షాలు బాగా పడ్డాయని రికార్డుపరంగా చెబుతున్నారు. అది

వాస్తవం కాదు. అనావృష్టి ప్రాంతంగా మా ప్రాంతాన్ని ప్రకటించడానికి సాంకేతికంగా ఇబ్బంది వస్తోంది. దాని ఫలితంగానే వరిసాగు దాదాపు 7 లక్షల హెక్టార్లలో లేకుండా పోయింది. వర్షపాతంలో హెచ్చుతగ్గులవల్ల దాని ప్రభావం మెట్ట పంటలపై పడింది. రైతులకు కేవలం రెక్కల కష్టం మిగులుతోంది. పలు జిల్లాలలో విత్తనాల కొరత కనిపిస్తోంది. దీనిని ఎదుర్కోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కృష్ణా బేసిన్‌లో ఉన్నటువంటి ప్రాజెక్టులలో నీరు లేదు. కర్నాటక రాష్ట్రంలో ఎక్కువ వర్షాలు పడ్డాయి కాబట్టి, మనం కర్నాటక రాష్ట్రంతో మాట్లాడి దాదాపు 50 టి.ఎమ్.సిల నీటిని గనక తెచ్చుకుంటే త్రాగునీరు, సాగునీరు, విద్యుదుత్పత్తి జరగడానికి అవకాశం ఉంటుంది. అలా జరిగినట్లయితే, కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ కుడి, ఎడమ డెల్టాలలో వేసుకున్న పంటలకు రక్షణ ఉంటుంది. పులిచింతల ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేసుకున్నట్లయితే కొన్ని పంటలకైనా రక్షణ క లుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకపోవడం వల్ల నీరు సముద్రం పాలవుతోంది. దానిని పూర్తి చేసుకున్నట్లయితే కొన్ని ప్రాంతాలకైనా రక్షణ ఉంటుంది. అలా కాని సందర్భంలో భ విష్యత్తులో త్రాగునీరు, సాగునీరు పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందనడంలో ఏ మాత్రం అనుమానం లేదు. అదే విధంగా ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖ పనిచేస్తున్న వర్కర్క్‌కి నిర్దేశించిన మొత్తంలో వేతనాలు ఇవ్వకపోవడం అనేది కనిపిస్తోంది. కాబట్టి దానిపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పశుగ్రాసం పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉన్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులను పశుగ్రాసానికి, త్రాగునీటికి వినియోగించుకోవాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో రైతులు, రైతు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి, రైతులకు సంబంధించిన రుణాలను మాఫీ చేసే మార్గాన్ని చూడాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, కరవు పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి. 80 లక్షల హెక్టారులు సాగు చేయవలసినదానికి 68 లక్షల హెక్టారులే సాగు చేయవలసి వస్తోంది. వరి 26 లక్షల హెక్టారులు సాగు చేయవలసిన దానికి కేవలం 16 ½ లక్షల హెక్టారులే సాగు చేయవలసి వస్తున్నది. పప్పు ధాన్యాలు తదితర పంటలు కొన్ని ఇప్పటికే వేసినప్పటికీ అవి ఎండిపోయే పరిస్థితి వస్తున్నది. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం కేవలం 322 మండలాలలోనే అధిక వర్షపాతం నమోదయింది. మిగతా ప్రాంతాలలో వర్షాలు లేక అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నాగార్జున సాగర్, శ్రీశైలం వంటి జలాశయాలలో నీరు లేకపోవడం అనేది ఈ సంవత్సరం తీవ్రమైన ఆందోళన కలిగించే విషయం. కరవనేది ఏదో ఒక రకంగా అన్ని ప్రాంతాలలోనూ ఉన్నదే. కరవును తక్కువ అంచనా వేసే పరిస్థితిలో లేము. కాకపోతే, 5 జిల్లాలలో చాలా ఆలస్యంగా వర్షాలు వచ్చాయి. మొత్తం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి ఉన్నది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వర్షాలు లేకపోవడం, దానికితోడు విద్యుత్తు లేకపోవడం వల్ల కనీసం భూగర్భ జలలను వాడుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోతోంది. రెండు ఎకరాలు పంట పండించేవారు నేడు ఎకరం కూడా పండించలేకపోతున్నారు. ఇప్పటికైనా ఎన్ని

కరవు మండలాలు ఉన్నాయో స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరం ఉన్నది. ఎప్పుడో ప్రకంటించడం కాకుండా తక్షణం ప్రకటించవలసిందిగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. పంటలు వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉన్నది, అదే విధంగా పంటలు వేయని వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని తమ ద్వారా కోరుతున్నాను. వ్యవసాయానికి 7 గంటలు విద్యుత్తును ఖచ్చితంగా ఇవ్వాలని కోరుతున్నాను. కేవలం అయిదారు గంటలు మాత్రమే అది కూడా రెండు దఫాలుగా ఇస్తున్నారు. భూగర్భ జలాలపై ఆధారపడినటువంటి తెలంగాణా తదితర ప్రాంతాలకు విద్యుత్తు అవసరం ఎంతైనా ఉన్నది. రైతాంగానికి విద్యుత్తును అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే.

రైతులకు లక్ష రూపాయలవరకూ వడ్డీ లేని రుణాలను ఇస్తామని అన్నారు. కానీ, ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు. కాబట్టి, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి వడ్డీ లేని ఋణాలు రైతులకు అందించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గ్రామాలలో మంచినీటి సమస్య కూడా తీవ్రంగా ఉన్నది. కృష్ణా జలాలు గ్రామాలకు అందడం లేదు. ఉదాహరణకు నల్గొండ జిల్లాలో కృ ష్ణా జలాలు అందడం లేదు. హైదరాబాదుకు మాత్రం కృష్ణా జలాల మూడవ దశ నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించినట్లు వార్తలు వస్తున్నాయి. నల్గొండ జిల్లాకు మంచినీళ్లు ఇచ్చిన తరువాత హైదరాబాదుకు మంచినీళ్లు ఇవ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదు. నల్గొండ జిల్లాను వదిలిపెట్టి ఈ విధంగా చేయడం చాలా దారుణమైన విషయం. ప్రజల కనీస అవసరమైన మంచినీళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. (కం)

మ.2.10

గత సంవత్సరం 878 మండలాలను కరవు పీడిత మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. రూ. 1,886 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ యిస్తామని చెప్పి, రూ. 1,060 కోట్లు మాత్రమే ప్రభుత్వం యివ్వడం జరిగింది. అంటే గత సంవత్సరానికి సంబంధించిన నష్ట పరిహారం ఈరోజుకు కూడా రైతులకు అందలేదు. మరి ఈ సంవత్సరానికి సంబంధించిన నష్ట పరిహారం రెండు సంవత్సరాలకు యిస్తారా, మూడు సంవత్సరాలకు యిస్తారా అనేది అర్థం కాని పరిస్థితి ఉంది. కరవు ప్రాం తాలను కేంద్ర ప్రభుత్వం సందర్శించాలంటే కరవు అంతా అయిపోయిన తర్వాత చూసినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి. అందుచేతనే, రైతాంగానికి గత సంవత్సరం రూ. 5,746 కోట్లు నష్టం వస్తే, సర్కారు రూ. 1,886 కోట్లు యిస్తామని ప్రకటించింది. ఆ మొత్తంలో రైతులకు యిచ్చింది రూ. 1,060 కోట్లు. ఈ విధమైన పద్ధతి ప్రభుత్వం అవలంబిస్తే రైతాంగానికి మరింత నష్టం వాటిల్లే ప్రమాదముంది. ఈ కరవు అనేది రాష్ట్రంలో చాలా తీవ్రంగా ఉంది. పశుగ్రాసానికి తీవ్రమైన కొరత ఏర్పడుతున్నది. మంచినీళ్లకి కూడా చాలా

తీవ్రమైన కొరత ఏర్పడింది. రానున్న కాలంలో మరింత ప్రమాదకరమైన పరిస్థితులు రావడానికి అవకాశముంది కాబట్టి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తగినటువంటి చర్యలు తీసుకుని, కరవుని నివారించడానికి సరైన పద్ధతులను అనుసరించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం. గేయానంద్ (కడప, అనంతపూర్, కర్నూలు ) : అధ్యక్షా, మాది దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం ఉన్న అనంతపురం జిల్లా. అలాగే, అత్యంత ఎక్కువ కరవును ఎదుర్కొంటున్న జిల్లా అనంతపురం జిల్లా. అనంతపురం జిల్లాలో గత 20 సంవత్సరాలలో 16 సంవత్సరాలు కరవు వచ్చింది. ఏకధాటిగా ఐదు సంవత్సరాల నుంచి అనంతపురం జిల్లాలో కరవు వస్తూనే ఉంది. రాష్ట్రంలో 245 మండలాలలో వర్షపాతం లోటు ఉందని ప్రభుత్వ నివేదికలో తెలిపారు. అదే విధంగా 9 మండలాలలో రాష్ట్రంలోని అత్యల్ప వర్షపాతం ఉందని చెప్పారు. జిల్లా స్థాయిలో కాకుండా మండల స్థాయిలోనే కరవు నివారణకు ఎటువంటి ప్రణాళికలు రూపొందించాలనుకుంటున్నారు? ముఖ్యంగా రాష్ట్రంలోని అత్యల్ప వర్షపాతం ఉన్న ఈ 9 మండలాలపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించవలసిందిగా నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా వేరుశనగ పంట దిగుబడి ఉన్న జిల్లా అనంతపురం జిల్లా. ప్రస్తుతం వేరుశనగ పంటకు తెగుళ్లు వస్తున్నాయి. పంట దిగుబడి రాదు. అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం రూ. 2500 కోట్లు పంటనష్టం వచ్చే అవకాశం కనిపిస్తోంది. గత సంవత్సరం కూడా దాదాపు అంతే నష్టం వచ్చింది. కానీ, ఇన్సూరెన్స్ రూ. 100 కోట్లు కూడా రాలేదు. దేశంలోనే ఎక్కువగా బీమాను చెల్లించుతున్న జిల్లా అనంతపురం జిల్లా. దాదాపు 7 లక్షల మంది రైతులు బీమాను చెల్లించుతున్నారు. వాతావరణ బీమా అనే కొత్త పథకం ద్వారా రైతులకందరికీ ఉపయోగం జరుగుతుందని గౌరవ రెవెన్యూశాఖ మంత్రిగారు మాకందరికీ చెప్పడం జరిగింది. కానీ ప్రాక్టికల్‌గా చూస్తే రూ. 100 కోట్లు కూడా రాని పరిస్థితి ఉంది. ఆ విషయంలో మరోసారి పునఃసమీక్షించవలసిందిగా నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో గత ఐదారు నెలలుగా సుమారు 50 మంది రైతులు, చేనేత కార్మికులు ఆత్మహ త్యలు చేసుకోవడం జరిగింది. వారు తీసుకున్న బ్యాంకు రుణాలకు సంబంధించి బ్యాంకు అధికారుల నుంచి వస్తోన్న ఒత్తిడికి తట్టుకోలేక ఇంట్లో ఉన్న సమస్యలను తట్టుకోలేక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రధానంగా, కరవు వల్ల వచ్చిన సమస్యల వల్ల వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ రోజు అనంతపురం జిల్లాలో ఉన్న పరిస్థితి గౌరవ రెవెన్యూ శాఖ మంత్రిగారికి కూడా తెలుసు. రైతుల వద్ద నుంచి రుణాలను వసూలు చేయడానికి గత రెండు నెలలుగా బ్యాంకులు

స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతోంది. ఒక వైపు పంట నష్టం వచ్చింది. మరో వైపు ఏకధాటిగా ఐదు సంవత్సరాల నుంచి కరవును ఎదుర్కొంటున్న పరిస్థితి వల్ల చేతిలో నయాపైస లేని స్థితిలో రైతులు ఉంటే, బ్యాంకులు రైతుల వెంటబడి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తే వారు ఎక్కడ నుంచి బ్యాంకులకు సొమ్మును తిరిగి చెల్లిస్తారు? అనంతపురం జిల్లాలో రైతుల వద్ద నుంచి రుణాలను వసూలు చేసే స్పెషల్ డ్రైవ్‌ను బ్యాంకులు తక్షణమే నిలిపివేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ రెవెన్యూశాఖ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత రుణాలు, రైతులు తీసుకున్న పంట రుణాలను రద్దు చేయవలసిన అవసరముంది. కాబట్టి ఆ విషయంలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గౌరవ రెవెన్యూ శాఖ మంత్రిగారి చొరవ వల్లనే దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన సంస్థల నుంచి పేరొందిన 50 మంది శాస్త్రవేత్తలు అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం రెండు నెలలపాటు జిల్లాలో పర్యటించి మాలాంటి వారందరితో మాట్లాడి వారు ఒక నివేదికను తయారుచేయడం జరిగింది. ఆ నివేదిక పేరు అయ్యప్పన్ కమిటీ నివేదిక. రాబోయే 4 సంవత్సరాలలో అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం రూ. 6 వేల కోట్లు వెచ్చించాలని ఆ శాస్త్రవేత్తలు అయ్యప్పన్ కమిటీ నివేదికలో పొందుపరచడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గానీ లేదా కేంద్ర ప్రభుత్వం గానీ ఒక ప్యాకేజి కింద రూ. 6 వేల కోట్లు నిధులను విడుదల చేయడానికి ప్రయత్నించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హంద్రినీవా ప్రాజెక్టు ఎప్పుడొస్తుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఆ విషయంలో గౌరవ మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డి మాకు పదే పదే వాగ్దానాలు చేస్తున్నారు. వారు పాద యాత్ర కూడా చేయబోతున్నారు. పాదయాత్రను ప్రతిపక్షపార్టీవారు లేదా ఇతరులు చేయడం సర్వసాధారణం. కానీ, మంత్రి హోదాలో ఉండి వారు పాదయాత్ర చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో మాకైతే అర్థం కావడం లేదు. గత సంవత్సరం కూడా హంద్రినీవా ప్రాజెక్టు ద్వారా అనంతపురం జిల్లాకు నీళ్లు వస్తాయని గౌరవ రెవెన్యూశాఖ మంత్రిగారు హామీ యిచ్చారు. ఇప్పటికైనా అనంతపురం జిల్లాకు ఎప్పుడు నీళ్లు వస్తాయనే విషయం ఈ సభలో స్పష్టం చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

50 టి.ఎమ్.సి.ల నీటిని తుంగభద్ర నుంచి లిఫ్ట్ చేయడం ద్వారా అనంతపురం జిల్లాకు సరఫరా చేయవచ్చని 2007-08 వ సంవత్సరంలో ప్రభుత్వ నివేదికలు తెలియపరచడం జరిగింది. ప్రభుత్వం దానిపై సర్వే మరియు ఇన్వెస్టిగేషన్ కోసం ఒక నివేదికను తయారు చేయాలని ఆదేశాలివ్వడం జరిగింది. కానీ యింతవరకూ ఆ నివేదిక ఏమయ్యిందో, ఆ సర్వే మరియు ఇన్వెస్టిగేషన్ విషయం ఏమయ్యిందో,

అనంతపురం జిల్లాకు 50 టి.ఎమ్.సి.ల నీరు యివ్వడానికి ఫీజిబిలిటీ ఉన్నప్పుడు, ఆ ఫీజిబిలిటీకి సంబంధించి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనే విషయాల గురించి వివరించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అనంతపురం జిల్లా ప్రక్కనే ఉన్న కర్నూలు జిల్లాలోని పత్తికొండ మరియు ఆలూరు ప్రాంతాలలో చాలా భయంకరమైన కరవు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఆ ప్రాంతాలకు కూడా మేలు జరగాలంటే హంద్రినీవా ప్రాజెక్టు మరియు 50 టి.ఎమ్.సి. ల నీరు, ఈ రెండు అంశాలూ అనంతపురం జిల్లాకు చాలా కీలకమైనవి. కాబట్టి వాటి గురించి ఆలోచించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ మధ్యనే కర్నాటక రాష్ట్రంలోని పావుగడ అనే కరవు ప్రాంతాన్ని కేంద్ర బృందం సందర్శించింది. ఆ పావుగడ ప్రాంతం అనంతపురం జిల్లాలోని మడకసిర ప్రక్కనే ఉంది. పావుగడలో ఎంత కరవు ఉందో మడకసిరలో కూడా అంతే కరవు ఉంది. కానీ, అనంతపురం జిల్లాకు కేంద్ర సహాయం లేదా ఇతర సహాయంగానీ అందడం లేదు. ఈ విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అనంతపురం జిల్లాకు వర్షాలు చాలా తక్కువ. ఎందుచేతనంటే, కర్నాటక రాష్ట్రానికి చెందిన కొండలు మేఘాలు రాకుండా అడ్డంగా ఉండడం వల్ల అనంతపురం జిల్లాలో వర్షపాతం చాలా తక్కువ. అనంతపురం జిల్లాలో వర్షాల కోసం 6 సంవత్సరాల క్రితం మేఘమథనం చేయడం జరిగింది. ఏదో ఒక పద్ధతిలో కృత్రిమంగానైనా మేఘాలు రప్పించి వర్షాలు కురిపించడం ఒక్కటే మార్గం. రాష్ట్ర ప్రభుత్వం అనేక కారణాల వల్ల మేఘమథనం కార్యక్రమాన్ని వదలివేయడం జరిగింది. మరలా, మేఘమథనం కార్యక్రమం గురించి ఆలోచించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో మరియు ఇతర కరవు ప్రాంతాలలో ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం వర్తించని ఉన్నతపాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉపాధి హామీ పథకం క్రింద 100 రోజుల నుంచి 150 రోజులకు పని దినాలను పెంచుతామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ యింతవరకూ చేయలేదు. అనంతపురం మరియు యితర రాయలసీమ జిల్లాలలో ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పనిని కల్పించాలి. ఒక ఇంటికి 100 రోజుల పని దినాలు అంటే నలుగురు రైతులు ఉన్న ఇంటిలో వారు నెల రోజులు పనిచేస్తే 100 రోజులు

పూర్తవుతుంది కాబట్టి ఉపాధి హామీ పథకం కింద కనీసం 200 రోజులకు పని దినాలను పెంచవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరతున్నాను.

రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలే కాకుండా రాష్ట్రంలోని అన్ని కరవు పీడిత ప్రాంతాలను కరవు పీడిత మండలాలుగా ప్రకటించి వారిని ఆదుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) : అధ్యక్షా, కరవు, కరవుకీ రైతు చాలా చితికిపోతున్నాడు. జనాభా పెరుగుతుంది, నిత్యావసర వస్తువుల అవసరం కూడా పెరుగుతుంది. కానీ కరవు పరిస్థితుల కారణంగా రైతు వ్యవసాయపరంగా ఉత్పత్తులు చేయడానికి ముందుకు రాకపోవడం వల్ల నిత్యావసర వస్తువులను మనం బయట నుంచి తెచ్చుకోవలసిన పరిస్థితి రాబోతోంది. కరవు వచ్చినపుడే కేంద్రం నుంచి నిధులు తెచ్చుకొని ఆ కరవు ప్రాంతాలకు నిధులివ్వడం కాకుండా, రెండు రకాల సహాయం వారికి అందాలి.

మ.2ః20,

కరువు ప్రాంతాలను ఆదుకోవడానికి మరియు కరువు రాకుండా నివారణ చేయడానికి కేంద్రం నుండి ప్రత్యేక గ్రాంటును తెచ్చుకొని ఆ నివారణ కార్యక్రమాలు మనము చేపట్టినట్లయితే, భవిష్యత్తులో మనందరం కూడా మంచి వాతావరణంలో ఉండడానికి అవకాశముంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కరవు అనేది ఆరోగ్యం, విద్యపైనను ప్రభావితం చేస్తుంది కాబట్టి, ఒక రైతన్నకు లేక, వ్యవసాయానికి సంబంధించిందో కాకుండా అన్ని కోణాల్లో దీనిని పరిగణనలోకి తీసుకొని, పరిశీలించి నివారణ చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం, నైరుతి రుతుపవనాలు సక్రమంగా ఆ షెడ్యూల్లో మనకి ఎక్కువ వర్షపాతాన్ని ఇవ్వడం కోసం, తప్పనిసరిగా చెట్లు నాటడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం గాని మనం ఎంతైనా దృష్టి పెట్టాల్సిన అవసరముంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో ఈ నదీ జలాలు సముద్రంలో కలిసిపోకుండా దానిని నిలువ ఉంచుకొని చెరువులకు అనుసంధానం చేసుకొని, ఈ వర్షం లేకపోయినా దాని ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెంచుకోవడం కోసం "సజల – సుజల" ద్వారా ఒక ప్రాజెక్టు కూడా ఏర్పాటు చేసుకోవడమయింది. కాని దురదృష్టావశాత్తు మొదట్లోనే ఆగిపోయింది తప్ప, చెరువులకు అనుసంధానం కాలేదు. దయచేసి అటువంటి వాటికి ఎక్కువ గ్రాంట్స్ కేటాయించుకొని, పోతున్నటువంటి నీటిని అనుసంధానం చేసుకున్నట్లైయితే మంచి కార్యక్రమాలు చేసుకునే అవకాశముంటుందని తెలియజేస్తున్నాను. గతంలో 79 ప్రాజెక్టుల కోసం ప్రణాళికలు తయారు చేసుకున్నాం. కాని 29 ప్రాజెక్టులు మాత్రమే పూర్తి చేసుకున్నాం. మిగతా పూర్తి కాకుండా

మిగిలిపోయినటువంటి ప్రాజెక్టులను పూర్తి చేసుకొని, రైతన్నలు నీరు రాదు, నీరు లేదనుకోకుండా, వర్షం కోసం ఎదురు చూడకుండా మనకు తగిన ఏర్పాట్లు ఉన్నాయని నమ్మకం కలిగేట్లుగా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా విద్యుత్తుకు సంబంధించి, విద్యుత్ కొరత వల్ల బోర్ బావులు సకాలంలో పని చేయకపోవడం వల్ల నీరు అందక చాలా పంటలు నష్టపోతున్నాము. జెన్‌కో ద్వారా చిన్న, చిన్న ప్రాజెక్టులు పెట్టుకోడానికి అనేక రకాలైనటువంటి ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్టు మా దృష్టికి కూడా వచ్చింది. దయచేసి దానిని సరళీకృతం చేసి సోలార్ ద్వారా గాని ఇతరత్రా కార్యక్రమాల ద్వారా గాని విద్యుత్ ఉత్పత్తి పెరగడం కోసం ప్రయత్నాలు చేయాలి. ప్రభుత్వం 7 గంటలు, 5 గంటలు విద్యుత్‌ను ఇస్తామని అంటుంది గాని విద్యుత్ ఉత్పత్తులు లేనప్పుడు ప్రభుత్వం ఏ రకంగా విద్యుత్‌ను ఇవ్వగలుగుతుంది. కాబట్టి, ప్రభుత్వాన్ని నిందించకుండా, మనము కూడా ఏ రకంగా విద్యుత్ ఉత్పత్తులు పెంచుకోవాలి, ఏ రకంగా ప్రజలలో అవగాహన పెంచి, ఈ ప్రాజెక్టులు వస్తున్నప్పుడు ఎక్కడైతే నిరసన తెలియజేస్తున్నారో, ఆ ప్రజలకు నష్టం లేకుండా ఎక్కువ ప్యాకేజీలు ఇచ్చి ఆ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవడం కోసం, విద్యుత్ ఉత్పత్తులు పెరగడం కోసం మనము చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుకుంటున్నాను. విద్యార్థులకు ఈ కరువు వల్ల పౌష్టికాహారం అందకపోయినట్లయితే, అది బాలికలపైన ప్రభావం చూపించి వచ్చే జనరేషన్ అంగవైకల్యంతో పుట్టే అవకాశముంటుంది కాబట్టి, ఆ పౌష్టికాహారంపైన కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాలికలను ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను. వర్షాభావాన్ని లెక్క గట్టడం కోసం కొన్ని జిల్లాల్లో వర్షం పడుతుందని అధికారులు లెక్కలు చెబుతున్నారు కాని చెరువులలో చూస్తే నీరుండడం లేదు, పొలాలు తడవడం లేదు. కాని అధికారులను అడిగితే, మా రికార్డుల ప్రకారం ఇది రికార్డయిందని చెబుతున్నారు. అందుగురించి రికార్డు చేసే విధానంలో ఏదైనా కొత్త విధానముంటే అవి కూడా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. ఈ కరువు మీద ప్రతి సారి చర్చకు రాకుండా, కరువు నివారణ కొరకు అందరం కూడా సక్రమమైన సలహాలతో సూచనలతో ముందుకెళ్లాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మేక శేషు బాబు (స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో విద్యుత్ కోతల వల్ల కానివ్వండి, వర్షాభావం వల్ల కానివ్వండి మెట్ట ప్రాంతాలలో అన్ని చోట్ల కూడా వ్యవసాయ ప్రాంతమంతా నిర్వీర్యం అయిపోయిన పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. ఈరోజు విద్యుత్‌కు సంబంధించిన సమస్య వల్ల, గతంలో శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఇతర రాష్ట్రాలనుండి విద్యుత్‌ను కొనుగోలు చేసి మనందరిని ఆదుకున్న పరిస్థితి కూడా తెలుసు. కాని, ఈరోజు దానికి భిన్నంగా ఉన్నటువంటి పరిస్థితి. అటు రైతులే కాకుండా చిన్న పరిశ్రమలు కానివ్వండి, భారీ పరిశ్రమలు కానివ్వండి అదే విధంగా బ్యాంకర్స్ ద్వారా ఉపాధి కోసం లోన్స్ తీసుకున్నటువంటి అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం మనందరికీ తెలుసు. గతంలో కరువు మండలాలను ప్రకటించడం జరిగింది. కాని, పూర్తి స్థాయిలో రైతులను, ప్రజానీకాన్ని ఏ రకంగా కూడా ఆదుకోలేనటువంటి పరిస్థితి మనందరం కూడా చూడడం జరిగింది. డెల్టా

ఆధునీకీకరణ అని చెప్పి, గతంలో శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు వేలాది కోట్ల రూపాయలు విడుదల చేసినా గాని డెల్టా ఆధునీకీకరణ పనులు మాత్రం జరగని కారణంగా అతివృష్టి, అనావృష్టితోటి వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల వరినాట్లు, నారుమళ్లు అన్నీ కూడా మునిగిపోయినటువంటి పరిస్థితి ఏర్పడింది. డెల్టా ఆధునీకీకరణ పనులు చేయకపోవడం కారణంగా అక్కడ చాలామంది రైతులు ఇబ్బందిపడుతున్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో కౌలు రైతులకు కార్డులిచ్చారు తప్ప, పూర్తి స్థాయిలో వారికి రుణాలు ఇవ్వలేనటువంటి పరిస్థితి. ప్రకృతి వైపరీత్యాల ద్వారా ఫిషర్ మెన్ కమ్యూనిటీకి, వీవర్స్ కమ్యూనిటీకి అలాగే కుల వృత్తులు చేసుకునే వారికి పప్పు ధాన్యాలు, కిరోసిన్, రైస్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈరోజు పరిస్థితి చూసుకున్నట్లైయితే దానికి భిన్నంగా ఉన్నటువంటి పరిస్థితి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. విద్యుత్, డిజిల్, గ్యాస్, పెట్రోల్, సర్వీస్ టాక్స్, వ్యాట్, ట్రాన్స్‌ఫోర్ట్ చార్జీలన్నింటి ధరలు పెరిగిపోయిన కారణంగా సామాన్య ప్రజానీక మంతా అనేక రకాలైనటువంటి ఇబ్బందులు పడుతున్నారు. వారందరిని దృష్టిలో పెట్టుకొని నిత్యావసర సరుకుల ధరలనన్నింటిని నియంత్రణ చేసి ఈ రాష్ట్ర ప్రజలందరినీ ఆదుకోవాల్సిన పరిస్థితుందని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పాలనా సమయంలో జిల్లాల్ని, మండలాల్ని యూనిట్‌గా కాకుండా, గ్రామాల్ని యూనిట్‌గా తీసుకొని పంటల భీమా పథకాన్ని అమలు చేసిన విషయం మనందరికీ కూడా తెలుసు. గతంలో పోలవరం ప్రాజెక్టే కాకుండా మరెన్నో ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తే, బీడు బారినటువంటి లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయని ఆనాడు శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రారంభం చేస్తే, అవన్నీ కూడా పూర్తి కాకుండా వివిధ స్థాయిలలో ఉన్నటువంటి పరిస్థితి కాబట్టి, అవన్నీ పూర్తైనట్లయితే కరువు లేకుండా సాగునీరు, త్రాగునీరు ప్రజలందరికీ కూడా అందించే విధంగా మేలైన మార్గాన్ని ఆలోచన చేయాలని, శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు పెట్టినటువంటి పథకాలన్నింటినీ పూర్తి స్థాయిలో అమలు చేసి, నష్టపోయినటువంటి రైతులందరిని ఆదుకొని మరల పంటలు వేసుకొనే విధంగా ఉపాధి కల్పించి ఈ రాష్ట్ర ప్రజలందరిని ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఈ దేశంలో ముఖ్య భూమిక పోషిస్తున్న వారు రైతు కుటుంబాలు. కరువు వల్ల మొట్టమొదట ఇబ్బంది పడేది రైతులు. రైతులను ఆదుకుంటామని గత 7, 8 సంవత్సరాలుగా రైతులను ఆదుకున్నామా? లేదా? అనేది ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గత రెండు, మూడు సంవత్సరాలుగా కరువు బారిన పడుతున్న జిల్లాలు కొన్ని ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఇప్పటికి కూడా ఎంతో తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఉంది. వేసిన విత్తనమంతా కూడా అలాగే దున్నే పరిస్థితి ఉంది. ఆ రైతులందరిని ఏ రకంగా ఆదుకున్నామనేది ప్రభుత్వం కూడా ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ముఖ్యంగా వేయి కోట్లదాకా ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చామని చెప్పారు. కాని ఈరోజుకు కూడా ఎంతోమంది రైతులకు అకౌంట్స్ లేని కారణంగా

ఇన్‌పుట్ సబ్సిడీ చాలా మంది రైతులకి చేరలేదు. కరువు ప్రాంతాలలో రైతులకు ఎంతో ఇబ్బందులు ఉన్నా కూడా ఇన్స్యూరెన్స్ పాలసీ వల్ల అంతో, ఇంతో కూడా రైతులకు ఉపశమనముండే పరిస్థితి గతంలో ఉండేది. ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి "Weather Based Insurance" పాలసీ ఏదైతే ఉందో, దానివల్ల రైతుల నడ్డి విరిగే పరిస్థితుందని, రైతులకు ఎలాంటి లాభం జరుగలేదని, జరగదని కూడా గత సెషన్స్‌లో మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చిన పరిస్థితి ఉంది. అప్పుడు మంత్రిగారు ఇంకా అది మొదలు పెట్టలేదు కదా, మొదలైన ఒక సంవత్సరం తరువాత ఆలోచన చేస్తామని చెప్పారు. ఒక సంవత్సరం జరగనే జరిగింది, మళ్లీ కరువువచ్చింది. ఈరోజు పరిస్థితి ఆలోచన చేస్తే, ఏ రైతుకు కూడా ఎకరాకి 1500, 2వేలు మించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ రానటువంటి పరిస్థితుంది. కడప, అనంతపూర్ జిల్లాల్లో వేరుశనగ పంట గాని ఏ పంటకైనా ఒక పంటకు కనీసం పదివేల రూపాయలు ఖర్చువుతుంది. రైతులు పదివేల రూపాయలు నష్టపోతే, ఇన్సూరెన్స్ పాలసీ కోసం డబ్బులు కట్టినటువంటి రైతులకు రూ.1500 గాని రూ.2వేలు కూడా పరిహారం రాలేదంటే ఈ పాలసీ ఎంత నిష్ప్రయోజనంగా ఉందో మంత్రి గారు ఒకసారి ఆలోచన చేయాలని నేను కోరుకుంటున్నాను.

మ.2.30.

మహాత్మాగాంధీ ఎన్.ఆర్.ఇ.జి.యస్ పథకం కింద వంద రోజులు ఉపాధి ఇస్తున్నామని చెప్తున్నారు. దీనిని మేము స్వాగతిస్తున్నాము. అయితే రైతులకు అవసరమైన ఈ కార్యక్రమాలను ఎక్కడో కొండలలోనో, గుట్టలలోనో చేసే బదులు రైతులకు అనుసంధానం చేస్తే, రైతుల వాటాగా ఒక ముప్పై శాతం పెట్టుబడిని పెట్టమని, ఎన్.ఆర్.ఇ.జి.యస్ ద్వారా డైబ్బై శాతం పెట్టుబడిని ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉండడమే గాకుండా ఖర్చు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. గత సమావేశంలో కూడా ఈ విషయాలను మీ దృష్టికి తీసుకువచ్చినా ఎటువంటి ప్రయోజనం లేదు. నిత్యం కరువుతో అల్లాడుతున్నటువంటి రాయలసీమ ప్రాంతాలలో వీటన్నింటినీ కూడా చాలా చిత్తశుద్ధితో చేయాలి. గత నెలలో హై లెవల్ కాలువ నీటి విడుదల కోసం అనంతపురం ప్రాంతానికి మేము వెళ్ళినపుడు అక్కడ చాలా పెద్ద ఘర్షణ వాతావరణమే జరిగింది. ఈ హై లెవల్ కాలువ నీటి కోసం మన రాష్ట్రానికి దాదాపు 28 టి.ఎం.సీల నీళ్ళు రావలసి ఉండగా, అంతకన్నా తక్కువ నీళ్ళు వస్తున్నాయి. దీని గురించి మన మంత్రిగారి ఆధ్వర్యంలో జూబ్లీహాల్‌లో ఒక సమావేశం కూడా నిర్వహించారు. ఇది త్వరగా పరిష్కారం కావాలనీ, సమాంతర కాలువను హై లెవల్‌లోకి తీసుకువచ్చినపుడే ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందని అందులో చర్చించారు. ఈ సమావేశం నిర్వహించి ఏడు నెలలు గడిచినా ఇప్పటివరకూ ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు.

ముఖ్యంగా కరువు, విద్యుత్ కొరత లాంటి సమస్యలు రాష్ట్రాన్ని చుట్టుముడుతుంటే ఈ రోజు డి.డి.ఆర్.సి సమావేశాలు ఎన్ని నిర్వహిస్తున్నాము? డి.డి.ఆర్.సి సమావేశాలనేవి చాలా ముఖ్యమైన వేదికలు. జిల్లాలో కూర్చుని సమస్యలన్నీ చర్చించుకునే మంచి వేదికలు. ఆ సమావేశంలో అధికారులందరూ ఉంటారు. ప్రతి ఒక్క సూక్ష్మ విషయాన్ని కూడా అక్కడ పరిష్కరించే అవకాశం ఉంటుంది. మరి అటువంటి డి.ఆర్.సి సమావేశాలను గత ఎనిమిది, తొమ్మిది నెలల నుంచి రాష్ట్రంలో ఎక్కడా నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. మరి తీవ్ర పరిస్థితులలో కూడా డి.డి.ఆర్.సి సమావేశాలు నిర్వహించకపోతే ఈ ప్రభుత్వం ప్రజల దృష్టిలో ప్రజాద్రోహిగా నిలిచే అవకాశం ఉంటుంది. డి.డి.ఆర్.సి వేదికలో చర్చించిన అంశాలకు పరిష్కారం లభిస్తే వాటివల్ల వచ్చే ఉపయోగం అంతా రూలింగ్ పార్టీకే ఉంటుంది. కనుక ఏదైనా మండలంలో సమస్యలు వచ్చినపుడు, మరీ ప్రత్యేకంగా కరువు కాటకాలు వచ్చినపుడు తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని దయచేసి మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అలా నిర్వహించినందువల్ల ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీలలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే వెంటనే వాటిని నిరోధించడానికి వీలవుతుంది. అంతేగాకుండా అధికారులందరూ కూడా సక్రమంగా పనిచేయడానికి అవకాశముంటుంది.

వర్షాభావ పరిస్థితులు చాలదన్నట్లు, గోరుచుట్టుపై రోకలిపోటులాగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలవల్ల రైతులందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు ఒక చిన్న ఉదాహరణను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. పావలావడ్డీ అని ప్రభుత్వం చెబుతున్నా, పావలా రాయితీ మా ప్రాంతాలలోని బ్యాంకులకు ఇంతవరకూ జమ కాలేదంటే మీ చిత్తశుద్ధి ఏ రకంగా ఉందో ఆలోచన చేసుకోండి.

2010-11 సంవత్సరానికి సంబంధించి రబీ సీజన్‌లో కట్టినటువంటి ఇన్స్యూరెన్స్ క్లెయిమ్స్ కూడా రైతులకు రాలేదు. మేము గ్రామాలకు వెళితే ప్రీమియం కట్టినా మా క్లెయిమ్స్ పరిష్కారం కాలేదని రైతులు అడుగుతున్నారు. ముఖ్యంగా మంత్రిగారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. రైతులు ఎప్పుడైనా నష్టపోయినపుడు సకాలంలో చెల్లింపులు చేస్తే అంతో, ఇంతో ఉపయోగకరంగా ఉంటుంది కానీ, ఆ రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయాక మీరు ఎంత డబ్బులు ఇచ్చినా, ఎంత సహాయం చేసినా అది నిరుపయోగంగా ఉంటుంది. కాబట్టి మనం తీసుకున్నటువంటి పైలట్ ప్రోగ్రామ్‌లో వాతావరణానికి సంబంధించి తీసుకున్న ఇన్స్యూరెన్స్‌ను కంప్యూటరైజ్డ్ చేయడంవల్ల, సీజన్ అయిపోయిన నాలుగైదు రోజులలోపల ఏ ప్రాంతంలో ఎంత ఇన్స్యూరెన్స్ రావాలని తెలియడానికి అవకాశముంటుంది. మరి గడిచిన సీజన్‌కు సంబంధించిన క్లెయిమ్స్ ఈ రోజు వరకూ అంటే ఒక సంవత్సరం గడిచినా జరగలేదంటే ఇంతకంటే నిర్లక్ష్యం ఏమి ఉంటుందని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఇటువంటి పద్ధతులవల్ల రైతులకు ఉపయోగకరంగా ఉండదు. రైతులకు నష్టం జరిగినపుడు వాటి అంచనా చాలా వేగవంతంగా

జరగాలి. వారికి ఇవ్వాల్సిన ఇన్స్యూరెన్స్ గానీ, నష్టపరిహారాలు గానీ వెంటనే అందజేస్తేనే ఆ రైతుకు ఉపయోగకరంగా ఉంటుంది. లేకపోతే ఒక సంవత్సరమో, రెండు సంవత్సరాల తరువాతనో చేయడం వల్ల ఆ డబ్బులన్నీ బ్రాందీ షాపులకు పోయే పరిస్థితి ఉంటుంది కానీ రైతులకు అవి నిజంగా మేలు చేసే కార్యక్రమాలు కావు. కాబట్టి ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే నష్ట పరిహారాలు చెల్లించేటపుడు వెంటనే వాటిని అందజేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా మంత్రిగారికి తెలియజేస్తూ, ముఖ్యంగా వాతావరణ ఆధార ఇన్స్యూరెన్స్‌ను కూడా మళ్ళీ ఒకసారి పరిశీలించాలనీ, ఎంత తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు, కరువు ఉన్నా ఇప్పుడున్న ఎకరాకు రెండు వేల రూపాయలు మించి పాలసీలో రాదు. ఈ విషయాన్ని గత సమావేశంలో కూడా నేను ప్రస్తావించాను. ఫలితం చూస్తే అప్పుడు నేను చెప్పిందే వచ్చింది. ఇప్పుడు ఉన్న క్లెయిమ్స్ చూస్తే ఎకరాకు ఎక్కడా కూడా రెండు వేలకి మించి రాలేదు. కనుక దయచేసి దీనిమీద మరొకసారి పునః పరిశీలించి వాతావరణ ఆధార ఇన్స్యూరెన్స్‌లోని లోటుపాట్లన్నీ కూడా సరిచేసి రైతుకు ఎక్కడైనా నష్టం జరిగినా ఎకరాకు కనీసం పదివేల రూపాయలైనా వచ్చే విధంగా ఇన్స్యూరెన్స్ పాలసీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారికి విన్నవించుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గుండుమల తిప్పేస్వామి ః అధ్యక్షా, గత రెండు సంవత్సరాల నుండి జరిగినటువంటి పంట నష్టానికి అనంతపురం జిల్లాకు దాదాపు రు.600 కోట్ల రూపాయలు, హెక్టారుకు రు.4500 ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిగార్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ హెక్టారుకు రు.4500 ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ చాలా తక్కువ అని, దానినే ఎకరాకు రు.10000 వరకు పెంచాలి. అదే విధంగా అనంతపురం జిల్లాలోని కరువుకు సంబంధించి మాట్లాడుతున్నపుడు అదృష్టవశాత్తూ ఆర్థిక శాఖ మంత్రిగారు సభలోనే ఉన్నారు కనుక మా కోరికలన్నీ నెరవేరుతున్నాయన్న ఆశతో, ఎకరాకు రు.10000 పెంచాలని మీ ద్వారా ఆర్థికమంత్రి గారిని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో త్రాగునీరు సమస్య చాలా పెద్దదిగా ఉంది. దాదాపు ఈనాటికి కూడా 850 గ్రామాలలో త్రాగునీరుకు చాలా ఇబ్బందిగా ఉంది. వెయ్యి అడుగులలోతులో బోరు బావులు తవ్వినా నీళ్ళు పడడం లేదు. ఇటీవలనే అనంతపురం జిల్లాలోని ఒక పది గ్రామాలలో సుమారు 950 అడుగుల వరకు తవ్వినా ఒక్క చుక్క కూడా నీరు రాని పరిస్థితి ఉంది. వెంటనే ఒక రు.10 కోట్లను కేటాయించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మీ ద్వారా ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా అనంతపురం జిల్లాలో వంద గ్రామాల వరకు ట్యాంకర్ల ద్వారానే నీటి సరఫరా చేస్తున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రు.10 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఇక పశువుల మేతకు సంబంధించి చూస్తే, పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రంలో గడ్డి కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేసి ఉచితంగా గడ్డి సరఫరా చేస్తున్నారు. మన రైతులు మాకు కూడా గడ్డిని ఇప్పించండి అన్ని కోరుతున్నారు.

మ. 2.40

దాదాపు రూ.8 కోట్లు విలు చేసే గడ్డిని మా అనంతపురం జిల్లాకు సప్లై చేయడం జరిగింది. మరొక రూ.10 కోట్లు విలువ చేసే గడ్డిని పశువులకు అందించవలసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అనంతపురం జిల్లాలో దాదాపు 10 లక్షల హెక్టార్లలో వేరుశనగ పంటను ప్రతి సంవత్సరం పండిస్తున్నారు. కానీ, ఈ సంవత్సరం సరైన వర్షాలు పడకపోవడం వలన సుమారు 6,90,000 హెక్టార్లలో మాత్రమే వేరుశనగ పంటను వేయడం జరిగింది. అయినా, ఇది చేతికి వచ్చేదాకా నమ్మకం లేదు. ఎందుకంటే, ప్రభుత్వం చూపించిన విధంగా 51 మండలాలలో వర్షాభావ పరిస్థితులు ఉంటే, ఆ 51 మండలాలో కూడా రకరకాల రోగాలతో, వర్షాలు లేక వేరుశనగ చెట్లు అన్నీ కూడా ఎండిపోతున్నాయి. ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరాకు సుమారు 40, 50 మంది కూలీలకు ఉపయోగపడేవిధంగా ఈ రైతాంగానికి సుమారు రూ.5,000ల చొప్పున ఇవ్వవలసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనంతపురం జిల్లాకోసం మన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ డైరెక్టర్ అయ్యప్పన్ గారి నేతృత్వంలో ఒక కమిటీని వేశారు. మన రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ ఎన్. రఘువీరారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ అనంత వెంకట్రామిరెడ్డి, మరొక మంత్రి శ్రీ ఎస్. శైలజానాథ్ వీరందరి చొరవతో ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లాకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ డైరెక్టరు శ్రీ అయ్యప్పన్ సుమారు 40, 50 మంది సైంటిస్టుల టీములతో జిల్లా అంతా విస్తృతంగా, నలుమూలలా పర్యటించి వర్షాభావ మరియు వాతావరణ పరిస్థితులను స్టడీ చేసి, ఒక రిపోర్టును సబ్మిట్ చేశారు. దానిని ఐదు సంవత్సరముల పాటు ఇంప్లిమెంట్ చేయడానికి దాదాపు రూ.6,600 కోట్లు కావాలని చెప్పి ఐ.సి.ఆర్. డైరెక్టర్ ఒక రిపోర్టును కూడా ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. దానిపైన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు మన ఆర్థిక మంత్రిగారు కూడా ప్రత్యేకంగా చొరవ చూపి అందుకు సంబంధించిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, 'ప్రాజెక్టు అనంత' స్కీముకు సంబంధించి – వాతావరణ, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా ఏ ప్రాంతంలో ఏ పంటలు పండించాలనే విషయాలను పరిశీలించడం జరుగుతుంది. అదేవిధంగా, పాడి మరియు గొర్రెల పెంపకం మొదలైన వాటిని ఏ విధంగా ప్రోత్సహించాలి అనే విషయాలపై సూచనలు చేయడం జరిగింది. దీనికి సుమారుగా రూ.6,600 కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతున్నాను.

అనంతపురం జిల్లా కరవుకు నిలయం. ఈ దేశంలో కరవుకు పుట్టినిల్లు ఏదైనా ఉందంటే, అది అనంతపురం జిల్లానే. దీనిని దృష్టిలో పెట్టుకుని మన సభ్యులు అందరూ కూడా సహకరిస్తారని భావిస్తున్నాను. ఈ సందర్భంలో అనంతపురం జిల్లాలో కరవు లేదని ఎవరూ చెప్పే ధైర్యం, సాహసం చెయ్యరు. మన సభ కూడా ఏకగ్రీవంగా అనంతపురం జిల్లాకు ఎక్కువ మోతాదులో సపోర్టు చెయ్యమని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై అనంతపురం జిల్లాకు త్రాగునీరు, సాగునీరు కోసం కనీసం రూ.10కోట్లు రిలీజ్ చేయాలి. ఇప్పటికీ ఆ జిల్లాలో చాలా గ్రామాల వారు త్రాగునీరు లేక అల్లాడుతున్నారు. అదేవిధంగా, పాడి పశువులకు సంబంధించిన గడ్డి కోసం కూడా తగినన్ని నిధులను మంజూరు చేయాలని కోరుతూ, సాధ్యమైనంత త్వరగా "ప్రాజెక్టు అనంత" పథకాన్ని ఈ జిల్లాకు ప్రకటించి జిల్లాను ఆదుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, కరవుకు సంబంధించి కరవు లేకుండా ఈ సభలో చర్చ జరిగింది. శ్రీ స్వామి నాథన్ రిపోర్టు ప్రకారం ఈ రోజు వ్యవసాయం చేస్తున్న రైతుకు తనకయ్యే వ్యయానికి అదనంగా మరొక 50 శాతాన్ని జోడించి ధరను ప్రకటించవలసివుంది. అది వరి, గోధుమ ఏదైనా సరే. ఆ రకంగా గిట్టుబాటు ధరను అందుకోవాలంటే, అది అధిక ధరలకు దారి తీసే విషయం కావున ఇతర దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలతో మనం ఇప్పుడే పోల్చుకోలేము కానీ, పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు అక్కడి రైతులకు ఇచ్చినంత సబ్సిడీ కూడా మనం మన రైతులకు ఇవ్వలేకపోతున్నాము. మనకు కరవు అంటేనే గుర్తుకు వచ్చేది ముఖ్యంగా రైతు. ఆ రైతుకు సంబంధించిన కమీషన్లు గతంలో 64 వెలువడ్డాయి. అందులో స్వామినాథన్ కమీషన్ మరియు జయంత్ ఘోష్ కమీషన్ పేర్కొన్న విధంగా మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా వ్యవసాయానికి సంబంధించిన సంస్కరణలను తేవలసి ఉంది. అదేవిధంగా, మన వ్యవసాయం సంక్షోభంలో పడిపోయిన తరువాత అనేకమంది చిన్నా, చితక రైతులు వ్యవసాయ కార్మికులుగానూ, పాడి కార్మికులుగాను మిగిలిపోయారు. ప్రత్యేకంగా చిత్తూరు జిల్లాలో ఎక్కువ భాగం భూములున్నా సరే వ్యవసాయాన్ని వదిలేసి పాడి పరిశ్రమలమీదే ఆధారపడ్డారు. కానీ, పాడి పరిశ్రమలో పాలు ఉత్పత్తి చేసే రైతుకు లీటరుకు రూ. 10లు కూడా అందడం లేదు. కానీ, మార్కెట్‌లో లీటరు పాలు రూ.42లు ధర పలుకుతోంది. మన ఆసియాలోనే రెండవ స్థానంలో ఉన్న విజయ పాల డయరీని మేము అధికారంలోకి వస్తే తెరిపిస్తాము అన్నారు. కానీ, ఆ డయరీ పూర్తి యంత్రాంగంతో సిద్ధంగానే ఉంది. ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉన్న దానిని మన కాంగ్రెస్ పార్టీ నేటికయినా తెరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు అనేకమంది గౌరవ సభ్యులు సంక్షోభంలో ఉన్న వ్యవసాయంపై అనేక సూచనలు ఇవ్వడం జరిగింది. కరవు మీద సభలో నిర్మాణాత్మకమైన చర్చ జరగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ, ఒక రైతు బిడ్డగా అనేక విషయాలు మాట్లాడాలని ఉన్నా, నాకు వ్యవధిలేని కారణంగా మాట్లాడలేకపోతున్నందుకు చింతిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHIARMAN: Revenue Minister Garu, reply to the debate.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, వర్షాభావ పరిస్థితులు, అన్ని ప్రాంతాలలో కరవు సమస్యమీద సర్వశ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, బి. చెంగల్రాయుడు, జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు తదితర గౌరవ సభ్యులు మంచి సూచనలు చేశారు. వారందరూ క్షేత్రస్థాయిలో చూసినటువంటి పరిస్థితులు, ఎలాంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటే ఆ కరవుబారిన పడిన ప్రజల, రైతాంగం యొక్క ఈతిబాధలు తీరడానికి అవకాశం ఉందో, ఇచ్చిన సలహాలను ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోనికి తీసుకుంటుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. గత సంవత్సరం ఇదేవిధమైన కరవు వచ్చి పంటలన్నీ ఎండిపోయినప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1816కోట్లు మంజూరు చేయడం జరిగింది. భారతదేశంలోనే అత్యంత ఎక్కువగా ఎకరానికి నష్టపరిహారం మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పించడమే కాకుండా, తొలుత ఆన్‌లైన్ ద్వారా ఇప్పించడం జరిగింది. వారికి గతంలో క్యాష్ రూపంలో, తరువాత చెక్కు రూపంలో ఇవ్వడం జరిగింది. వీటికి సంబంధించి మనకు క్షేత్రస్థాయిలో అనేకమైన ఫిర్యాదులు అందాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని ఈసారి ఎటువంటి మిస్‌యూజ్ జరగకుండా ప్రతి పైసా కూడా రైతు అకౌంట్‌లోకే వెళ్లాలని ఆన్‌లైన్ ద్వారా డబ్బు ఇచ్చే కార్యక్రమాన్ని మనం ప్రారంభించాము. చాలామంది రైతులకు అకౌంట్లు లేకుండా పోతే, వారందరికీ కూడా no frill అకౌంట్స్ అంటే వారికి ఏ మాత్రం డిపాజిట్ లేకుండా అకౌంట్ ఓపెన్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము. దాదాపు రూ.1,816కోట్ల రూపాయలను దాదాపు 52,56,000 మంది రైతులకు ఇవ్వవలసి ఉంటే, ఇప్పటికే దాదాపు 42 లక్షలమంది రైతులకు అకౌంట్లను ఓపెన్ చేయించి వారి ఖాతాలో వేయడం జరిగింది. ఇంకా దాదాపు పది లక్షల అకౌంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో కొన్ని పేర్లు మ్యాచ్ కాకుండా ఇబ్బందులెదురయ్యే సమస్యలున్నాయి. బహుశః ఈ నెలాఖరుకు వారి అకౌంట్లో జమ చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నాము. మొట్టమొదటిసారిగా ఆన్‌లైన్ ద్వారా ఇవ్వడం వల్ల కొంత సమయం ఎక్కువ పడుతోంది. ఇప్పటికే దాదాపు 40 లక్షల మందికి చేరగా మిగిలిన పది లక్షలమందికి కూడా వెంటనే ఇవ్వడం జరుగుతుంది. ఇటీవలే దీనికి సంబంధించిన ఒక సమీక్ష కూడా చేశాము. దీనిపై మనం ఒక పారదర్శకమైన విధానాన్ని తీసుకున్నాము. రైతులనుండి మంచి స్పందన కూడా ఉన్నది. కాకపోతే కొద్దిగా ఆలస్యమవుతున్నది. ఇప్పటికే మన రాష్ట్రంలో ఎంత వర్షపాతం ఉందనే వివరాలను వివిధ ఏజెన్సీల ద్వారా మనం ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతోంది. రాష్ట్రంలో వర్షపాతం ఎంత వచ్చింది, రిజర్వాయర్లలో నీటిమట్టం ఏ మేరకు ఉన్నది, అనే అంశాలకు సంబంధించి ఇప్పటికే క్రాప్ ఏ విధంగా ఉంది నివేదికలు పంపించడం జరిగింది. అంతేగాకుండా రూ.500 కోట్లు కరువుకు సంబంధించి డబ్బులు ఇవ్వమని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి ఒక లెటర్ ద్వారా కోరడం జరిగింది. పశుగ్రాసం కొరత ఉంటే, దానికి సంబంధించి సుమారు రూ.8,65,000/-లతో పశుగ్రాసం విత్తనాలను చాలా పెద్ద ఎత్తున సప్లై చేయడం కూడా జరిగింది. అంతేగాకుండా, ఉపాధి హామీ పథకమును చాలా పెద్ద

ఎత్తున ప్రోత్సహిస్తూ, పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయడానికి కూడా చర్యలు తీసుకోవడం జరిగింది. బహుశా భారతదేశంలో ఎవరూ కూడా ఈ విధంగా చేయలేదు. మనమే దానిని ఆరు కోట్ల అరవై లక్షల రూపాయలతో అనుసంధానం కూడా చేయడం జరిగింది.

*మ.2.50*

పశుగ్రాసం కొరత తీవ్రతను ఎదుర్కొనడానికి రూ. 8 కోట్ల 65 లక్షల రూపాయలతో పెద్ద ఎత్తున పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయడం జరిగింది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కార్యక్రమం ద్వారా పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అంతే కాకుండా మరో రూ.27 కోట్లతో, 10 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసాన్ని పెంచడం కోసం 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను రైతులకు అందించడం, కొన్ని చోట్ల పశుగ్రాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి, వీలైనంతవరకు పశువులు కబేళాలకు పోకుండా రక్షించుకోవడం జరుగుతోంది.

పంట విస్తీర్ణానికి వచ్చినట్లయితే, ఇప్పటికీ 75లక్షల హెక్టార్లలో భూమి సాగు కావలసి ఉండగా, 73 లక్షల హెక్టార్లు సాగు అయింది. సెప్టెంబరు నెలాఖరునాటికి 80 లక్షల హెక్టార్లు సాగు అవ్వాల్సి ఉంది. లేట్ ఖరీఫ్‌లో 28,000 క్వింటాళ్ళ విత్తనాలను ప్రత్యామ్నాయంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అదేవిధంగా 1,14,000 క్వింటాళ్ళ విత్తనాలను ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము. రాబోయే రబీకి 9,35,000 క్వింటాళ్ళ విత్తనాలను రైతులకు సబ్సిడీపై ఇవ్వడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. వరికి సంబంధించి 26 లక్షల హెక్టార్లలో సాగు చేయాల్సి ఉంటే, 20 లక్షల హెక్టార్లలో సాగుచేయడం జరిగింది. మరో ఆరు లక్షల ఎకరాలలో చేయాల్సి ఉంది. కృష్ణా నదిలో నీరు వస్తే ఆ ఆరు లక్షల ఎకరాలు సాగుకు వస్తాయి, లేకపోతే రైతులు మరో ప్రత్యామ్నాయ పంటకు వెళ్ళవలసి వస్తుంది. త్రాగునీటికి సంబంధించి – కరువుతో బోర్లు ఎండిపోయినపుడు సుమారు రూ.78 కోట్లు, ట్రాన్స్‌పోర్టేషన్ కోసం ఇవ్వడం జరిగింది. మునిసిపాలిటీలలో/పంచాయితీరాజ్/ జిల్లాపరిషత్/ఆర్.డబ్ల్యు.ఎస్ వారి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఉన్నాయి.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి, కరువు, వరదలు, తుఫానులు, విపత్తులు వచ్చి నష్టం జరిగినపుడు, రూ.46,000 కోట్లు కావాలని కేంద్రప్రభుత్వాన్ని అడిగితే , వారు రూ.5,800 కోట్లను ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో, చివరి ఐదు సంవత్సరాలలో వారు కేంద్ర ప్రభుత్వాన్ని రూ.1100 కోట్లు అడిగితే, విడుదల చేసింది రూ.288 కోట్లు. ఏ ప్రభుత్వం వారు అధికారంలో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వారు ఇవ్వాల్సిన నిధులను ఇస్తూనే ఉంటారు. కానీ వారు ఇచ్చిన నిధులకు రాష్ట్ర ప్రభుత్వం, ఎంతవరకు న్యాయం చేసింది అనేది అవసరం. ఆనాడు తెలుగుదేశం హయాంలో రాష్ట్ర ప్రభుత్వం కరువుకు ఖర్చు పెట్టిన మొత్తం రూ.68 కోట్లు మాత్రమే. మా ప్రభుత్వం

వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులకు అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నుంచి రూ.2,558 కోట్లు కేవలం కరువుకు ఖర్చు పెట్టడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం నాలుగు రాష్ట్రాలకు రూ.400 కోట్లను విడుదల చేసింది. అందులోంచి కొంతైనా నిధులు మన రాష్ట్రానికి రాకపోవడానికి మీ అలసత్వమే కారణం అని పత్రికలలో వచ్చిందని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు అన్నారు. అది నిజం కాదు. పత్రికలలో వచ్చింది వాస్తవం కాదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు పోతూనే ఉంటాయి. ముఖ్యమంత్రిగారు కూడా లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్తాన్, హర్యానా, ఈ నాలుగు రాష్ట్రాలకు త్రాగునీటి కోసం నిధులను విడుదల చేసింది. కొన్ని ప్రామాణికల ఆధారంగా కేంద్రప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. స్కాంటీ రైన్ ఫాల్, అంటే వర్షపాతం మైనస్ 60 నుండి మైనస్ 99% ఉండటం. అలాంటి ప్రాంతాలు ఆ రాష్ట్రాలలో 50%గా నమోదయింది. వారు దానిని ప్రామాణికంగా తీసుకుని నిధులను విడుదల చేశామని కేంద్రప్రభుత్వం వారు వివరణ ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో వర్షపాతం ప్లస్ 3% గా ఉంది. కానీ ఇది మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా లేదు. మన రాష్ట్రంలోకూడా అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన మండలాలు తొమ్మిది ఉన్నాయి. కానీ ఆ రాష్ట్రాలలో అలాంటి ప్రాంతాలు సగానికి సగం ఉన్నాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టితో ఆ రాష్ట్రాలకు నిధులను ఇవ్వడం జరిగింది. ఒక ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలంటే కొన్ని ప్రామాణికాలు ఉన్నాయి. వర్షపాతం లోటు, విత్తనం వేసే పంట విస్తీర్ణం, ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన Normalized Differential Vegetation Index, తేమ పరిపూర్ణ సూచిక ఎంత ఉంది, 50% కంటే తక్కువగా పంట దిగుబడి వచ్చిన విస్తీర్ణం, డ్రై స్పెల్స్ – 20 రోజులు వరసగా వర్షాలు పడనప్పుడు, లాంటి ప్రామాణికాలను తీసుకోవలసిన అవసరం ఉంది. నైరుతి ఋతుపవనాలు సెప్టెంబరు నెలతో పూర్తవుతాయి కాబట్టి ఆ తరువాత జిల్లాకలెక్టర్ల నుంచి మనకు నివేదిక వచ్చిన తరువాత మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది. మేము నిర్లక్ష్యం చేశామని, నివేదికలు పంపలేదు అనేది కరెక్టు కాదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమాచారాన్ని కేంద్రప్రభుత్వానికి పంపుతుంది. అక్టోబరు మాసంలో జిల్లా కలెక్టర్ల నుంచి నివేదిక వచ్చిన తరువాత ఏ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలో తెలియజేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇన్సూరెన్సు విషయంలో వేరుశనగ పంటకు సంబంధించి కొన్ని ఇబ్బందులున్నాయి. మిగిలిన పంటలు ఏమైతే ఉన్నాయో వాటి విషయంలో రాష్ట్రంలో గత ఐదారు సంవత్సరాలుగా గ్రామం యూనిట్‌గా తీసుకున్న ఇన్సూరెన్స్ పాలసీ బాగా పనిచేస్తుంది. వేరుశెనగ పండిస్తున్న రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలలో మొదటి మూడు, నాలుగు సంవత్సరాలు ఫలితాలు బాగానే వచ్చాయి, అంటే రైతులకు నష్ట పరిహారం బాగానే వచ్చింది.

3.00pm

Threshold yield and indemnity అనే రెండు ప్రామాణికాల వల్ల చివరకి రైతుకు ఉపయోగం లేకుండా పోయింది. Village as a unit అనేది గ్రౌండ్‌లో కంటిన్యూ అయి వుంటే 2011లో దమ్మిడీ కూడా రైతుకు వచ్చే అవకాశం ఉండేది కాదు. రావడానికి అవకాశం లేదు. అది ఎప్పుడు వస్తుందంటే – కేంద్ర ప్రభుత్వం వాళ్లు తమ గైడ్‌లైన్స్‌ను మార్చుకోవలసిన అవసరం వుంది, సడలించవలసిన అవసరం వుంది. ఈ విషయం కంటిన్యుయస్‌గా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూనే వున్నాం. మిగిలిన పొలిటికల్ పార్టీలను కూడా అభ్యర్థిస్తున్నాం, కేంద్ర ప్రభుత్వంతో మీరు కూడా మాట్లాడండి, మేము కూడా మాట్లాడుతాం. ఆ గైడ్‌లైన్స్ మారేంత వరకు ప్రత్యామ్నాయంగా ఈరోజు మేము "వాతావరణ బీమా" తీసుకొచ్చాం. వాతావరణ బీమాలో పోయిన సంవత్సరం, ఉదాహరణకు అనంతపూర్ జిల్లాకు ఒక వంద కోట్ల రూపాయలు వచ్చాయి. అది తీసుకరాకపోతే ఒక్క రూపాయి కూడా వచ్చేది కాదు. ఆ వాతావరణ బీమాలో కూడా రైతుకు మరింత అనువుగా మీరు గైడ్‌లైన్స్ మార్చాలంటే కొన్ని మార్చారు. గతం కంటే ఇంకా కొంచెం ఎక్కువ వస్తుందని we are expecting. Ultimately, I too agree with the Hon'ble Members. గ్రామం యూనిట్‌గా ఉన్న దానికి బదులుగా ఈరోజు indemnity, threshold yield అన్నది ఏవైతే వున్నాయో ఆ గైడ్‌లైన్స్ సడలించవలసిన అవసరం వుంది. సడలించే వరకు ప్రయత్నం చేద్దాం. అంత వరకు వేరుశనగకు సంబంధించి ప్రత్యామ్నాయంగా పంటల వాతావరణ బీమా మాత్రమే ఈరోజు కాస్తోకూస్తో, do not to the fullest extent, but to the extent possible మన రెస్క్యూకు వస్తోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కరవు అన్నది మా అనంతపూర్ జిల్లాకు కొత్తేమీ కాదు. Nothing new for us. పోయిన వంద సంవత్సరాలలో 67సంవత్సరాలు మాకు కరవే. Nothing new. నేను నా చిన్నతనం నుంచీ చూస్తున్నాను, పెద్దలందరూ కూడా చూస్తున్నారు. ఆనాటి కరవుకు, ఈనాటి కరవుకు తేడా లేకపోయినా ఆ కరవు వల్ల ప్రజల మీద పడే భారం, ఒత్తిడి ఏదైతే వుందో దాని విషయంలో గతానికి ఇప్పటికీ మార్పు వచ్చిందనే విషయాన్ని మనం ఒప్పుకోక తప్పదు. దానికి కారణం ఒక్కటే. దీర్ఘకాలికంగా, పర్మనెంటుగా రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు పోయిన 8,9సంవత్సరాలుగా తీసుకున్నటువంటి చర్యలు . గతంలో కరవు వస్తే, ఒక్కరు కూడా మాట్లాడలేక పోయారు. గతంలో కరవు వస్తే లక్షల మంది వలసలు పోయే పరిస్థితి వుండేది. మా ఒక్క జిల్లా నుంచే మూడు నుంచి నాలుగు లక్షల మంది వలసలు వెళ్లిన పరిస్థితి . ఈరోజు ఒక్కరు కూడా దాని గురించి మాట్లాడలేకపోతున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వంద రోజులా, నూట యాభై రోజులా, లేక

రెండు వందల రోజుల పాటు ఉపాధి కల్పిస్తామా, దాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామా, ప్రొడక్టివిటీ ఉందా అన్నది it is a debatable issue. కానీ కరవుకు ఒక శాశ్వతమైన పరిష్కారంగా శ్రీమతి సోనియా గాంధీగారి నేతృత్వంలో యుపిఏ ప్రభుత్వం చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల ఈరోజు కరవు వచ్చినా కూడా ఏ ఒక్కరూ వలస వెళ్లనటువంటి పరిస్థితిని రాష్ట్రంలో మనం చూస్తున్నాం. గొప్పలు చెప్పుకోవడానికి కాదు, ఇలాంటి సలహాలు, చర్యలు భవిష్యత్తులో ఉపయోగపడతాయని చెబుతున్నాం .

గతంలో కరవు వస్తే కరవు పెన్షన్లు ఇవ్వండని అడిగే వాళ్లం . కానీ ఈరోజు ఒక్కరూ కూడా అడగలేక పోతున్నారు, the reason is.. ఒకప్పుడు కేవలం 19లక్షల మందికి పెన్షన్లు ఇస్తే, ఈరోజు 72 లక్షల మందికి ప్రతి నెలా ఐదో తేదీ లోపల పెన్షన్ ఇచ్చే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది కాబట్టే . ఈరోజు ఇంకా నాలుగు లక్షల మందికి అవసరం ఉండొచ్చు. దాన్ని మనం అడ్రస్ చేసుకోవచ్చు. దీన్ని ఏవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్రస్ చేస్తోందనే విషయం గౌరవ సభ్యులకు చెబుతూ, ప్రజలకు ధైర్యం నింపే మాట చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాం . గతంలో రేషన్ కార్డులు లిమిటెడ్‌గా వుండేవి.

మిస్టర్ చైర్మన్ః మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని దినాలను వంద రోజుల నుంచి ఇంకా పొడిగించమని, ఆ పథకం క్రింద రైతులకు సంబంధించిన పనులు చేపడితే బాటుంటుందని అంటున్నారు. ఆ రెండు సూచనలు పరిశీలించి చర్యలు తీసుకోండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డిః తప్పకుండా సార్ . రాష్ట్రమంతటా 200 రోజులు అవసరం లేదు. కరవు పీడిత ప్రాంతాలు ఏవైతే వున్నాయో వాటికి 200 రోజులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం . వారు ఇవ్వకపోయినా పోయిన సంవత్సరం మేము 200 రోజులు ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నుంచే భరించాం . వంద రోజులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నా కూడా మరొక యాభై రోజులు వాళ్లు ఇస్తారో లేదో తెలియదు కానీ వాళ్లను అడుగుతూనే ఇప్పటికే ముఖ్యమంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు, రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ గారు మాట్లాడుకుని 150 రోజులకు పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. బహుశా ఈరోజో రేపో ఉత్తర్వులు రాబోతున్నాయి. సతీష్‌రెడ్డి గారు చెప్పినట్లుగా దీన్ని రైతులకు అనుసంధానం చేయాలనే ఆలోచన వుంది. రైతులు, కూలీలు తరతరాలుగా కలిసే వున్నారు. భవిష్యత్తులో ఏవిధంగా కూడా ఎక్కడా డివిజను రావడానికి వీలు లేకుండా అనుసంధానం చేయాలని, ప్రొడక్టివిటీ పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. We are expecting this in future. ఇప్పటికే హార్టికల్చర్‌కు సంబంధించి అటువంటి అనుసంధానం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంది. హార్టికల్చర్‌లో లక్షల ఎకరాలు చేశాం . ఈరోజు పశుగ్రాసం

పెంచుకోవడానికి అనుసంధానానికి ఒప్పుకోవడం జరిగింది. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి సంబంధించి కూడా ఒప్పించే ప్రయత్నం మనమందరమూ కలిసి చేద్దాం .

రేషన్ కార్డులకు సంబంధించి చూస్తే – గతంలో కరవు వస్తే బియ్యం కూపన్లు ఇవ్వమని అడిగే వాళ్లం . ఈరోజు అడగడం లేదు. కారణం – 1.24కోట్ల కుటుంబాలకు ఈరోజు తెల్లకార్డులు ఇవ్వడమే గాకుండా కేజీ రూ.5.50లున్న బియ్యాన్ని ఈరోజు కేవలం ఒక్క రూపాయికే రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నాం కాబట్టి . ఈరోజు ఆ మాట మాట్లాడలేక పోతున్నాం . ఒకప్పుడు కరవు వస్తే ఫీజలు రద్దు చేయండని అడిగే వాళ్లం . ఈరోజు ఆ డిమాండే లేదు. ఒకప్పుడు కేవలం ప్రాథమిక విద్య లేదా సెకండరీ ఎడ్యుకేషన్ వరకు ఫ్రీగా ఇచ్చే పరిస్థితి వుండేది. కానీ నేడు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత చదువులైన డాక్టర్ మరియు ఇంజినీరింగ్ కోర్సులు ఉచితంగా చేసేలా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలు చేస్తున్నాం . కరవు వచ్చినపుడు, అప్పుల బారిన పడినప్పుడు, పెద్ద పెద్ద జబ్బులు వస్తే ప్రజలు ఇబ్బంది పడేవాళ్లు. చనిపోయే వాళ్లు . లక్షల రూపాయలు అప్పు చేసే పరిస్థితి వుండేది. ఈరోజు అలా లేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద అందరికీ ఉచితంగా వైద్యం అందజేస్తున్నాం కాబట్టి ఎలాంటి అదనపు భారం వాళ్ల మీద పడకుండా చూస్తున్నాం . కరవు వస్తే రుణాలు మాఫీ చేయమని కాదు, వడ్డీ మాఫీ చేయమని గతంలో అడిగే వాళ్లు . I think the Leader of the Opposition will appreciate. ఎందుకంటే వారు కరవు మీద మాట్లాడిన సందర్భాలు నాకు ఇప్పుడు కూడా గుర్తుకున్నాయి. నేను మాట్లాడినపుడు కూడా వారు విన్నారు. ఆరోజు అపోజిషన్ వాళ్ల డిమాండ్ ఏమంటే వడ్డీ మాఫీ చేయమనే వాళ్లు గానీ రుణాలను మాఫీ చేయమని అడిగే వాళ్లు కాదు. 30, 40 సంవత్సరాల నుంచీ చూస్తున్నాం . వడ్డీ మాఫీ చేయమని అపోజిషన్ వాళ్లు అడిగితే అదే ఒక పెద్ద డిమాండ్. ఈరోజు ఆవిధంగా అడిగే పరిస్థితి వుండదు, ఎందుకంటే ఈరోజు రైతాంగానికి, మా అక్కాచెల్లెళ్లకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నాం కాబట్టి అలాంటి డిమాండ్ లేకుండా పోయింది.

3.10PM

అప్పులు మాఫీ చేయాలని ఈ రోజు డిమాండ్ వచ్చింది. సుమారు పదమూడువేల కోట్ల రూపాయల అప్పులు మాఫీ చేసిన చరిత్ర కేవలం ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నేను మనవి చేస్తున్నాను. అదనంగా మరో 18వందల కోట్ల రూపాయలు కేటాయించి అప్పులు మాఫీ కాని ఒక్కొక్క రైతుకు అయిదువేల రూపాయల చొప్పున అప్పులు మాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానిదే. త్రాగునీటి విషయానికి సంబంధించి – సమస్య లేదని చెప్పడం లేదు కానీ, గ్రామీణ ప్రాంతాలలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి త్రాగునీటి వసతులు కల్పించామనడంలో ఎటువంటి సందేహం లేదు. అనేక స్కీముల ద్వారా శాశ్వత ప్రాతిపదికన అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. ఈ సభలో గౌరవ

సభ్యులు అనేక సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా నేను ఒకటే హామీ ఇవ్వదల్చుకున్నాను. సెప్టెంబరు చివరి వరకూ వర్షాలు వస్తాయేమో చూద్దాము. North-East Monsoons వస్తాయి. బాగా రావాలని కోరుతున్నాను. ప్రస్తుతం నాకు ఒకవైపు దేవాదాయ శాఖామంత్రి, మరోపక్క ఆర్థిక శాఖా మంత్రి కూర్చున్నారు. దేవుడు కరుణిస్తాడని నాకు ధైర్యముంది. రాష్ట్రమంతా కరవు ఉందని చెప్పలేము. కరవు తీవ్రంగా ఉన్న ప్రాంతాల భారాన్ని ప్రభుత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఆ భారం సామాన్యులపై పడకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. త్రాగునీరు, పశుగ్రాసం, ఉపాధి తదితర విషయాలలో అటు రైతులను, ఇటు ప్రజలను ఆదుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మంత్రిగారు చెప్పిన ఉపన్యాసం నేతి బీరకాయలో నేతి మాదిరిగా ఉన్నది. రెవెన్యూ మరియు రిలీఫ్ మంత్రిగారూ! కరవు వాత పడిన ప్రజలకు మాత్రం రిలీఫ్ లేదండీ. మాటల గారడీనే అనిపిస్తోంది. కరవుతో అల్లాడుతున్నవారికి ఏమి సహాయం చేస్తున్నారని అడిగితే – ఏమి చేయడం లేదు అంతా సుభిక్షంగా ఉన్నారని మంత్రిగారు అంటున్నారు. మేము ఇచ్చిన పథకాలు ఉన్నాయి అంతా సుభిక్షంగా ఉన్నారు ఎవరూ మాట్లాడక్కరలేదు అన్నారు. కానీ, తక్షణం రిలీఫ్ కల్పించవలసిన అంశాలు కొన్ని ఉన్నాయి. త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నది. కరవు వచ్చినప్పుడు అప్పటికప్పుడు వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఎక్కువ ఖర్చు పెడుతున్నాము. అలా కాకుండా, శాశ్వత ప్రాతిపదిక మీద త్రాగునీటి సమస్య ఎక్కడ ఉన్నదో ఆ ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన మొత్తంలో ఖర్చు పెట్టడానికి తగిన మెకానిజాన్ని ఉపయోగించడం లేదు. ఎప్పుడూ ఎమర్జెన్సీ మెకానిజాన్ని వాడుతున్నారు తప్ప, పర్మనెంట్ మెకానిజాన్ని వాడితే అత్యవసర సమయంలో ఈ విధంగా ఆదరాబాదరాగా చేయవలసిన అవసరం ఉండదు. ట్రాన్స్‌పోర్టేషన్ కొరకు ఉపయోగించే నిధులు దుర్వినియోగమవుతున్నాయి. మంచినీటి కోసం తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది. ఉపాధి హామీ పథకం లాగా మంచినీటి హామీ పథకాన్ని కూడా తీసుకుంటే బాగుంటుంది.

రైతులకు ఇచ్చేటటువంటి యూరియాను బ్లాక్‌లో అమ్ముతున్న పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తోంది. చాలా దూరంవరకు క్యూలో నిలబడి రైతులు యూరియాను తీసుకుంటున్నారు. యూరియాని సరఫరా చేయడానికి తగిన మెకానిజాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అవుతున్నది? విదేశాలనుండి రావలసిన వాటా మనకు రావడం లేదు. డైవర్ట్ అయిపోతోంది. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధంగా చేయడానికి మేము డిమాండ్ చేస్తున్నాము. గతంలో కూడా చెప్పాము. అది ఎంతవరకూ వచ్చిందో తెలియదు. దానిపై గైడ్‌లైన్స్ ఇవ్వండి. అలా అయితేనే రైతులకు అన్యాయం జరగకుండా ఉంటుంది. ఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తున్నామని అంటున్నారు తప్ప ఎస్సెట్స్ క్రియేషన్ జరగడం లేదు. ఎస్సెట్ క్రియేషన్‌కు ఉపయోగపడక పోవడం వల్ల వేల కోట్ల

రూపాయల నిధులు గాల్లో ఖర్చు పెట్టే పరిస్థితి ఉన్నది. ఎంతసేపూ చెరువులు త్రవ్వడం, వాటిని పూడ్చేయడం, మళ్లీ చెరువులు త్రవ్వడం ఇదే పని గ్రామాలలో జరుగుతోంది. మనం కాసేపు సిన్సియర్‌గా మాట్లాడుకుందాము. ఈ రకంగా జరగడం వల్లనే ప్రభుత్వం చేసే పనికి ఫలితాలు కనిపించడం లేదు. కేంద్రప్రభుత్వంతో మాట్లాడి గైడ్‌లైన్స్ మార్పించి ఎస్సెట్ క్రియేషన్‌కు వీలుగా తయారుచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కరవు ప్రాంతాలను నిర్ణయించేందుకు గైడ్‌లైన్స్ కాస్త కఠినంగానే ఉన్నాయి. నిజంగా కరవు ఎక్కడ ఉన్నదనే విషయాన్ని నిర్ణయించలేని పరిస్థితిలో ఉన్నాము. Rain-gauge గతంలో యూనిఫామ్‌గా ఉండేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మన దగ్గర వర్షం పడుతుంది, కాస్త దూరం వెడితే అక్కడ పడదు. ఆ రకమైన వాతావరణం ప్రస్తుతం ఉన్నది. దానివల్ల న్యాయం జరగదు. Rain-gauge ప్రాంతంలో వర్షం పడితే ఆ ప్రాంతమంతా వర్షం పడినట్లుగా రికార్డ్ అవుతుంది. ఆ మండలంలో వేరే చోట వర్షం పడినా పడకపోయినా రికార్డులో మాత్రం వర్షపాతం నమోదు అవుతుంది. గతంలో కూడా మేము చాలాసార్లు చెప్పాము. Rain-gauge ను పెంచాలి. Number of rain-gauges ని scatter చేయాలి. అలా చేస్తే తప్ప యూనిఫామ్‌గా వర్షపాతం నమోదు కాదనే విషయం తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. రైతుకు పంటచేతికి అందకపోయినప్పుడు తగిన బీమా సౌకర్యం అందే విధంగా గైడ్‌లైన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. సుమారు 52లక్షలమందికి పరిహారం మంజూరు చేశారని అందులో 40 లక్షల మందికి పేమెంట్ జరిగిందని మంత్రిగారు అన్నారు. కానీ మా దగ్గర ఉన్న సమాచారమేమంటే కేవలం 28లక్షల 27వేలమందికి మాత్రమే పరిహారం అందింది. పద్నాలుగు లక్షలమందికి ఇంతవరకూ బ్యాంకు ఖాతాలు తెరవలేదు. కారణాలు ఏమిటనేవి మాకు తెలియదు. 10లక్షల 27వేలమందికి ఇంకా పరిహారం అందవలసి ఉన్నది. మేము కొన్ని శాఖలవారితో మాట్లాడితే, ట్రెజరీలో కొంత సమస్య ఉన్నందువల్ల బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసినప్పటికీ పేమెంట్స్ ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయలేకపోయామని చెబుతున్నారు. ట్రెజరీలో అమౌంట్ ఉండి, ఆన్‌లైన్‌లో బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ కాని వాటిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయించవలసిన అవసరమున్నది. బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయని వాటిమీద కూడా ఎంక్వైరీ చేయించవలసిన అవసరమున్నది. అసలు అకౌంట్ ఉన్నదా, లేదా? అసలు ఆ రైతులు ఉన్నారా, లేక బినామీ పేర్ల మీద ఉన్నాయా అనే అంశాలపై పరిశీలన చేయవలసిన అవసరమున్నదని నేను మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

మ. 3.20

బ్యాంకుల వద్ద నుంచే గాక ప్రయివేటు మనీ లెండర్స్ వద్ద నుంచి కూడా రుణాలను తీసుకునే చాలామంది రైతులు నేటికీ ఉన్నారు. కనీసం, బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేయవలసిన అవసరం నేటికీ ఉంది. అందుకోసం తగినటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి.

రైతులకు ఫలానా సహాయ కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వం యింకా ముందుకు రాలేదు. ఈ సెప్టెంబర్ నెలాఖరు వరకూ వేచిచూడాలని కొంత మంది చెబుతున్నారు. ఏది ఏమైనా, సెప్టెంబర్ నెలాఖరు లోపుగా కరవు పీడిత మండలాలుగా ప్రకటించవలసిన పరిస్థితి ఉంటుంది. అందుచేత, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రైతులకు ఇతోధికంగా సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సంగారెడ్డి ః అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: (మైకు లేకుండా సభ్యులు శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిని ఉద్దేశించి)
మీ లీడర్ మాట్లాడిన తర్వాత మళ్లీ మీరు మాట్లాడుతామంటున్నారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (గౌరవ రెవెన్యూశాఖా మంత్రిని ఉద్దేశించి) సర్, మీరు మాట్లాడిన విషయాలలో కొన్ని క్లారిఫికేషన్ల కోసం అడుగుతున్నాను. రైతులకు యిచ్చే బీమా ఆలస్యం అవడం గురించి మేము మాట్లాడడం జరిగింది. ఆ విషయం మీ చేతిలో ఉంటుంది. ప్రజలు మమ్మల్ని ఏమీ అడగవలసిన అవసరం లేదు, మేము దానకర్ణులమని చెబుతున్నారు. కానీ, సంవత్సరం కాలం గడచినా ఇంకనూ బీమా మొత్తం రాని పరిస్థితి ఉందంటే మీ పని విధానంలో సమర్థత ఉందా లేదనేది మీరు కూడా ఆలోచన చేసుకోవాలి. 2008 వ సంవత్సరం నుంచి పావలా వడ్డీ అని చెబుతున్నారు. చాలా బ్యాంకులలో 2008 వ సంవత్సరం నుంచి పావలా వడ్డీకి సంబంధించిన మొత్తాన్ని ఇప్పటివరకూ రీఇంబర్స్‌మెంట్ చేయలేదు. ఆ విషయం గురించి ఒక్కసారి కూడా మీరు చర్చించలేదు. జూబ్లీహాలులో అనంతపురం మరియు కడప జిల్లాలకు చెందిన నాయకులతో కరవు అంశంపై సమావేశం నిర్వహించి శాశ్వతంగా కరవు బారిన పడుతున్నామని చెప్పుకోవడం జరిగింది. ఆ సమావేశం జరిగి 9 నెలల కాలం పూర్తయింది. ఆ జూబ్లీహాల్ సమావేశం తర్వాత ఒక్కసారైనా మనం కూర్చుని కరవు గురించి మాట్లాడామా సర్? మీరు చెప్పిన విధంగా మీ పాలన ఉండి, ప్రజలందరూ ఆనందంగా ఉండి ఉంటే మీరు ఊరిలోకి పోయే పరిస్థితి అయినా ఉందా? నేడు డి.ఆర్.సి. సమావేశాలను మీరు ఎందుకు నిర్వహించ లేకుండా ఉన్నారు? నేడు త్రాగడానికి మంచి నీళ్లు లేని పరిస్థితిలో ఉంటే మీరు ఎంత కావాలంటే అంత నిధులంటున్నారు. మా ఊరిలోకి వెళ్లి నీళ్లు ట్రాన్స్‌పోర్టేషన్ చూడండయ్యా అంటే వాళ్లు డబ్బులిచ్చేది ఎవరన్నా అని చెప్పి నీళ్లు తోడడానికి కూడా ముందుకి రావడం లేదు. ఎక్కడన్నా 200 అడుగులున్న బోర్ వెల్‌ను మరో 20 అడుగులు పెంచాలన్నా, పైపును ఎక్స్‌టెండ్ చేయాలన్నా ఒక్క రూపాయి నిధులు కూడా లేవు. అక్కడ అంత సీరియస్ ప్రాబ్లమ్స్ ఉంటే మీరు యిక్కడ కూర్చుని అసలు సమస్యలే లేవు, మేము ప్రజలు అడగక ముందే అన్ని సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెబుతున్నారు. ఇది చాలా

దౌర్భాగ్యమైన పరిస్థితి. మీరు చెప్పినటువంటి సమాధానం నిజంగా సార్ చెప్పినట్లు, నేతి బీరకాయలో నెయ్యి ఉన్నట్లుంది. ఇది ఎవరూ హర్షించరు. ఈ రకమైన సమాధానం మీరు చెప్పుకుంటే మీ ఆత్మ సంతృప్తి చెందుతుందేమో కానీ ప్రజలైతే సంతృప్తిగా లేరు. ఏ రైతు గానీ, సామాన్య ప్రజలు కానీ సంతృప్తిగా లేరు. ఆ విషయం మీరు తెలుసుకుని నిజమైన, నాణ్యమైన పరిపాలన యివ్వగలిగినపుడే మీకు మంచి జరుగుతుంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడిన తర్వాత పెద్దలు శ్రీ దాడి వీరభద్రరావుగారు, సోదరులు శ్రీ సతీష్ కుమార్ రెడ్డిగారు మాట్లాడిన విషయాలపై చెబుతాను. నేను అంతకు ముందే చెప్పాను. ఇది గొప్పలు చెప్పుకోడానికి కాదు. గతంలో కరవు పరిస్థితులు వస్తే ఏ డిమాండ్లు వచ్చేవో ఆ డిమాండ్లు ఈ రోజు లేకుండా పోయాయని చెప్పేటటువంటి ప్రయత్నం చేశాను. కరవు లేదని, అంతా సస్యశ్యామలంగా ఉందని నేను చెప్పలేదు. నేను చెప్పని మీ పదాలను నా నోట్లో పెట్టడానికి ప్రయత్నం చేయొద్దండి. మూడు, నాలుగు దశాబ్దాలుగా మనం రాజకీయాలలో చూస్తూ ఉన్నాము. కరువంటే గతంలో ఏ డిమాండ్లు ఉన్నాయో అవి నేడు ప్రక్కకి తొలగిపోయాయి. గతంలో ఉన్న ఆ డిమాండ్లు నేడు లేవు అని చెప్పడానికి చేసినటువంటి ప్రయత్నమది.

మిస్టర్ ఛైర్మన్ : ఉదాహరణకు, మైగ్రేషన్ లేదన్నారు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అవును సర్, థాంక్యూ సర్. ఇంతకు ముందు త్రాగునీటి గురించి సభ్యులు మాట్లాడారు. నేను సమాధానం చెప్పడం జరిగింది. పంచాయితీరాజ్, మునిసిపల్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ నిధులకు అదనంగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్టుమెంటు వద్ద రూ.60 కోట్ల నిధులున్నాయి. కరవు అనేది వచ్చినపుడు, బోర్లు ఎండిపోయినప్పుడు తక్షణమే ఈ నిధులను ఉపయోగించాలి. ఈ నిధులు శాశ్వత పరిష్కారం కోసం పెట్టినవి కావు. ఇప్పటికే దాదాపు 100 మున్సిపాలిటీలలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయగలిగాము.

నేడు అనంతపురం జిల్లాలో రెండు వేల గ్రామాలకు శాశ్వతంగా త్రాగునీరు అందించే కార్యక్రమం, నల్గొండ జిల్లాలో దాదాపు రెండు వేల నుంచి మూడు వేల గ్రామాలకు శాశ్వతంగా త్రాగునీరు అందించే కార్యక్రమం చేస్తున్నామని చెప్పడం జరిగింది. బోర్లు డీపెనింగ్ చేయాలంటే మా దృష్టికి తీసుకురండి. Deepening of bores is a part of it. బోర్లు డీపెనింగ్ చేసుకోవడానికి అస్కారం ఉంటే మేము తప్పకుండా చేయడం జరుగుతుందనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు ఇన్సూరెన్సు గురించి, ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ మేము మనసులో ఉంచుకుంటాము. అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేసి కరవు తీవ్రత ఏ ప్రాంతంలో అయితే ఉందో అది సామాన్యులమీద పడకుండా తప్పకుండా మేము బాధ్యత తీసుకుంటామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. కరవు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. ఏ మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలో, ఎటువంటి సహాయ కార్యక్రమాలు అవసరమో సంబంధిత జిల్లా కలెక్టర్ల వద్ద నుంచి నివేదికలను అక్టోబరు నెలలో తీసుకుంటాము. కరవు ప్రాంతాల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం కావాలో తప్పకుండా అడిగి వారి సహాయాన్ని కూడా తీసుకోవడం జరుగుతుంది. తక్కువైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమకూర్చడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: (రెవెన్యూశాఖ మంత్రిని ఉద్దేశించి) డి.డి.ఆర్.సి. సమావేశాల గురించి చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఆయా జిల్లాల్లో సంబంధిత జిల్లా మంత్రులున్నారు. శాసన మండలి సభ్యులున్నారు. They are free to have it. ప్రభుత్వమైతే రెస్ట్రిక్షన్ పెట్టలేదు. జనరల్ గైడ్‌లైన్స్ ఏమిచ్చామంటే 3 నెలలకు ఒకసారి ఆ సమావేశాలను నిర్వహించుకోమని చెప్పాము. కొంతమంది మూడు నెలలకు ఒకసారి, కొంతమంది 6 నెలలకు ఒకసారి, కొంతమంది సంవత్సరానికి ఒకసారి ఆ సమావేశాలను నిర్వహించుకుంటున్నారు. డి.డి.ఆర్.సి. సమావేశాలు ఎక్కడైతే జరగలేదో అక్కడ జరిపించే ప్రయత్నం చేస్తాము.

కరవు సమస్య గురించి క్యాబినెట్‌లో ఇంతవరకూ చర్చించినారా అని గౌరవ సభ్యులు అడిగారు. మిమ్మల్ని తీసుకెళ్లి చూపించే అవకాశం లేదు గానీ క్యాబినెట్ లో తప్పకుండా కరవుపై చర్చించడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకు వెళ్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మొన్న మేము న్యూఢిల్లీ వెళ్లాము. ఆ విషయం రెవెన్యూశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకు రావాలి. శ్రీ చంద్రబాబు నాయుడుగారు, కొంతమంది లెజిస్లేటర్స్ కలిసి న్యూఢిల్లీలో శ్రీ శరద్ పవార్ గారిని వేరొక ఇస్యూ మీద కలవడం జరిగింది. ఆ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కరవు నిధులను మంజూరు చేయాలని మేము ఆయనను కోరడం జరిగింది. వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి నివేదిక రాలేదని ఆయన స్పష్టంగా, కేటగారికల్‌గా మాకు చెప్పడం జరిగింది. మీరు నివేదిక తెప్పించుకోవాలని అంటే, ఆయన చాలా స్ట్రాంగ్ పదాలు కూడా వాడారు. Is there Governance in Andhra Pradesh? అని ఆయన అడగడం జరిగింది. నాకు రాష్ట్రం నుంచి

నివేదిక రావాలి కదా! నాకు వచ్చిన నివేదికలన్నీ పరిశీలించి వారికి నిధులను జారీ చేయడం జరిగింది. మీ వద్ద నుంచి ఎటువంటి నివేదికలు రాలేదని చాలా నిర్లిప్తంగా ఆయన మాకు చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలి. ప్రతి విషయాన్ని ఊరికే ఖండించడం వల్ల ప్రయోజనం లేదు. మంత్రి ఈ విషయాన్ని పర్సనల్‌గా తీసుకుంటే మేం ఏమీ చెప్పలేము. మీ యంత్రాంగం ఏమి చేస్తుందని నేను అడుగుతున్నాను. నివేదిక తయారుచేసేది మంత్రికాదు, ముఖ్యమంత్రి కాదు. కానీ, మీ యంత్రాంగం ఏం చేస్తుందండి? Why should we defend your machinery? ఆ యంత్రాంగం ఎందుకు పనిచేయడం లేదనే విషయం మీరు వివరణ యివ్వవలసిన పరిస్థితిలో ఉండాలి తప్ప, మా యంత్రాంగం తప్పు చేయలేదు, వారు కరవుపై నివేదికను కేంద్రానికి పంపించడం జరిగిందని చెబుతున్నారు. ఆ నివేదికను కేంద్రానికి మీరు పంపించినట్లయితే, ఏ తేదీన ఆ నివేదికను పంపించారో ఒక కాపీని సభలో పెట్టండి. శ్రీ శరద్ పవార్ గారి వద్దకు వెళ్లినపుడు, మీ వాళ్లు మీకు ఆ నివేదికను చూపించలేదా అని మేము కూడా అడుగుతాము. ఆ నివేదిక యొక్క కాపీని రేపు సభలో పెట్టవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.3:30,

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఎంత విస్తీర్ణంలో పంట పెట్టామని, రిజర్వాయర్‌లలో నీటి పరిస్థితి ఏమిటనే విషయాల మీద జూన్ చివరి వారంలో ఒక నివేదిక, రెండవ నివేదిక ఆగష్టు మధ్యలో, మూడవ నివేదిక సెప్టెంబర్ 2వ వారంలో పంపించడం జరిగింది. ఆ నివేదికల కాపీలు గౌరవ సభ్యులందరికి ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. As every legitimate right to have such information అదేవిధంగా 7-8-2012న గౌరవ ముఖ్యమంత్రి గారు 353 మండలాల్లో తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఉందని పేర్కొంటూ, రూ.500కోట్లు సహాయం ఇవ్వండని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారి ప్రైవేటు టాక్‌లో జరిగినటువంటివన్నీ, ఇక్కడ చట్ట సభలలో ఉచ్చరించడమనేది, I cannot help it. ప్రభుత్వంలో ఉన్నటువంటి ఒక మంత్రిగా కేంద్రానికి పంపించినటువంటి ఆధారాలను ధ్రువీకరిస్తున్నాను.

MR. CHAIRMAN: Now, discussion is completed. I am to inform to the House that curd rice is arranged for all the Hon'ble Ministers, Hon'ble Members. The Press and Electronic Media personnel are also invited.

The House is adjourned to meet again at 10.00 a.m. on Thursday, the 20th September, 2012.

(Then the House adjourned at 3.31 p.m.)